
మే '70
ాపాయి

మద్రాసు అడ్రసు

క్రితం నెల ప్రకటించినట్లుగా 'జ్యోతి' ఆఫీసు మద్రాసుకు మార్చాం. మే 1 వ తేదీనుంచి.

అందరూ అన్ని విషయాలు ఈ అడ్రసుకే రాయండి


'జ్యోతి' JYOTI


సచిత్ర మాసపత్రిక — Illustrated Telugu Monthly

41-బి. బర్కెట్ రోడ్డు — 41. B. Burket Road

టి'నగర్, మద్రాసు-17 — T'Nagar, **MADRAS-17**

సాధ్యమైనంత వరకూ అడ్రసు ఇంగ్లీషులోనే రాయండి.


ఎక్కడ
లైఫ్‌బాయ్
వున్నదో అక్కడ
ఆరోగ్యం
వున్నది
LIFEBUOY
లైఫ్‌బాయ్
మురికిలో గల సూక్ష్మ
క్రిములను కడిగివేస్తుంది
హిందుస్థాన్ లీవర్ వారి వస్తు ఉత్పత్తి



తొలిమాట

మీతో అన్నట్టుగా మా ఆఫీసు ఈనెల 1వ తారీకు నుంచి మద్రాసుకు మార్చాము. అన్ని హంగులు సమకూర్చు కోవటానికి కాస్త కాలం పట్టొచ్చు. అదీ పత్రికను క్రమం తప్పకుండా వెలువరించాలను కోడంవల్ల. పత్రికను మద్రాసుకు మారుస్తున్నామని ప్రకటించిన దగ్గరనుంచి ఎంతో మంది జ్యోతి అభిమానులు చాలా ప్రోత్సాహ కరమయిన ఉత్తరాలు రాశారు. కొంతమంది కోప్పడకా పోలేదు. వారందరికీ మా కృతజ్ఞతలు.

క్రిందటి సంవత్సరం మహాకవి గాలిబ్ శతవర్ధంత్యుత్సవాలు జరుపు కున్నారు దేశమంతటా. గాలిబ్ తన గజల్స్ ద్వారానే మనలో చాలామందికి పరిచయం. ఆయనే చరమ దశలో ఆర్థికంగా అత్యంత హీనపరిస్థితులలో ఉన్ననాడు తనబాధలగాధలు, వివరిస్తూ అత్యంత సన్నిహితులకు రాసిన ఉత్తరాలు కొన్నిటికి శ్రీమతి లతగారి అనువాదాలు వచ్చేనెల నుంచి జ్యోతిలో ధారావాహికంగా వెలువడు తున్నాయి.

ఈ ఉత్తరాల ద్వారా ఆయన మనకు మరింత సన్నిహితు డవుతాడు.

“జూన్'' సంచిక మద్రాసునుండి మామూలుగానే

వెలువడుతుంది.

వారికి నేర్పండి పొదుపు
అదే వారి భావినిర్మాణానికి మదుపు!

ఈ రోజు వారికి ఏ చీకూ చింతా లేదు. గాని, రేపటి మాట యేమిటి? రాబోవుకాలాన్ని ధైర్యంగా ఎదుర్కొనేటట్లు సిద్ధం చేయండి. భవిష్యత్తుకై పొదుపుచేయ నేర్పండి స్టేట్ బ్యాంకుతో ఆదాచేయడం నేర్పించండి.

స్టేట్ బ్యాంక్
సేవ నిమిత్తం



(S. 271 Tl.)

విచిత్ర మాసపత్రిక

మాచవరం

విజయవాడ-4

విడిప్రతి వెల

1 రూపాయి

ఏడాది చందా

పన్నెండు రూపాయలు

సంపుటి 8

మే 1970

సంచిక 5

మేనేజింగ్ ఎడిటర్ :

వి. వి. రాఘవయ్య

Edited and Published by
V. V. Raghavaiah and
Printed by him at Jyoti
Printers, Machavaram
Vijayawada-4

ఉత్తరాలు 9

పనికిరాని పరిజ్ఞానం 11
—యస్. గోవిందరాజ్

ఆశల శిఖరాలు (సీరియల్) 13
— యద్దనపూడి సులోచనారాణి

విషం 22
—అందె గోపాలకృష్ణమూర్తి

మనసు విప్పితే తెలిసింది 28
—డా॥ సి. నారాయణరెడ్డి

హరిప్రియ 33
—మాదిరెడ్డి సులోచన

నీతిచంద్రిక 54
—అత్తివిల్లి బాలసుబ్రమణ్యం

కానుక 65
—శ్రీమతి విజయలక్ష్మి

బుజ్జిమేక 78
—జయంతి పాపారావు

రాక్షసీ, నీ పేరు రాజకీయమా! 83
వర్ధిల్లు! (సీరియల్) ఆదివిష్ణు

నేటి సినిమా 98
—యలమంచి శాయారు

చైత్రయాత్ర 102

ముఖచిత్రం :

రవీంద్ర ఆర్ట్సు

"ధర్మదాత" లో

నాగేశ్వరరావు, కాంచన



మెత్తని మృదువైన లేప్రాయపు
ముఖవర్చస్సును ఇస్తుంది
పాండ్స్ వానిషింగ్ క్రీమ్
PONDS
పాండ్స్ వానిషింగ్ క్రీమ్-విశిష్టమైన పౌడర్ పునాది

ఉత్తరాలు

గౌరవనీయులైన సంపాదకులకు,

ఏప్రిల్ "జ్యోతి"లో ప్రచురించిన కథలలో మమ్మల్ని విశేషంగా ఆకర్షించినవి "జాలి, అసూయ" "పులి జూదం" కథలు. రచయితలకు నా ధన్యవాదాలు. తరువాత చెప్పుకోదగ్గది "వెన్నెల కాల్చిన అడవి" కథ.

"గులాం అలీ" ని గూర్చి తెలియచేసిన "అముదకురలిశై అరవన్" బిరుదాంకితునికి నా అభివందనలు. అలాగే మీరు ప్రతినెలా ఒకకళాకారుని గూర్చి తెలియజేస్తే బాగుంటుంది.

—శ్రీ గంభీర్ అండ్ వీణ
వెలువర్తి

ఖర్చు ఎక్కువైనా అనుకున్న టయిముకు పత్రికను ('తొలిమాట'లో పేర్కొన్నట్లు) అందించాలనే మీ పట్టుదల ప్రశంసనీయం, సందేహం లేదు. అందుకోసం మీరు చేస్తున్న కృషి శ్లాఘనీయం, అనుమానంలేదు. అందాలు మీవి; చందాలు మావి; వెరసి పీడని బంధాలు మనవి। ఏమంటారు? బై ది బై 'జోక్స్ ఫ్రం అమెరికా'' నన్నాకర్షించాయి. "అవివేకినని కృంగిపోకు; నీ తెలివిలో నీకు నమ్మకం కలగాలంటే ఏ ఆడపిల్లతోనైనా ఆరు నిముషాలు మాట్లాడు!" అహ్! జోకు కాదిది; పదునైన బాకు! విజయలక్ష్మిగార్కి (సేకరించినవారు) అభినందనలు.

—ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి
బరంపురం

శ్రీయుత గౌరవనీయులైన జ్యోతి' సంపాదకుల గారికి నమస్సులు.

ఆర్యా!

ఏప్రిల్ మాసపు 'జ్యోతి' చదివాను. ఒకటి, రెండు కథలు తప్ప 'అల్లుడి అభీష్టం', 'పులి జూదం' లాంటి కథలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. 'అశల శిఖరాలు' సీరియల్ మాత్రం మంచి ఇంటరెస్టింగ్‌లో మలుపులు తిప్పుకుంటూ ఉత్సాహంగా సాగిపోతోంది. రచయిత్రికి అభినందనలు. జూన్ మాసం నుండి పత్రిక మద్రాసునుండి వెలువడుతూ, సరైన సమయానికి అందగలదని మీరు తెలిపినందుకు మేమెంతో సంతోషిస్తున్నాం.

ముస్తాబు చేసుకున్న ముఖచిత్రాలతో ముందుముందు మరింత ఆకర్షణీయంగా వెలువడగలదని కోరుచున్నాను

—కన్నోజు లక్ష్మీకాంతము
హుస్నాబాద్

చదువరికి కావలసింది మనస్సుకు పని కలిపించే కథలే కాదు. మానసికోల్లాసాన్నిచ్చే "జోక్సు" కూడా ఎంతో అవసరమని. అదికూడా కొత్త పీసాలో పాత సరుకు చందాన గాక సరికొత్తవిగా ఉండి వాటిలో సరుకు ఉండాలని గుర్తించి తదనుగుణంగా వాటికి స్థానాన్నిచ్చి "జ్యోతి" ప్రత్యేకతను నిల్పుకొంది. ఇందుకు నిదర్శనాలు ఎన్నో ఉన్నా వాటిని వేసుకొన పనిలేదన్నట్లు ఈ నెల జ్యోతిలోని (జోక్సుకాని) జోక్సు ఫ్రం అమెరికా ఈ నిజాన్ని రుజువు చేస్తుంది. న్యూయార్క్‌లోని ఎంపైర్ స్టేట్ బిల్డింగు" గూర్చి డా॥ జూలూరి పాండురంగవిఠల్‌గారు సేకరించి తెలియజేసిన సమాచారం ఆసక్తిదాయకంగా ఉంది రామవరపు వేణుగోపాలరావు గారి "వెన్నెల కాల్చిన అడవి" కథ బాగుంది కాని ముగింపు సహజంగా లేదు

"చైత్రయాత్ర" శీర్షికలో కనిపించే సినిమా న్యూస్ చదివి, విసినవిగా ఉన్నాయి ఈ శీర్షికలో ఇకపై కాస్త "లేటెస్ట్ న్యూస్" కనీసం మద్రాసుకు కార్యాలయం మార్చిన తర్వాతనైనా కనిపిస్తాయని భావిస్తాము.

—చిల్లాలక్ష్మీహనుమంతరావు
నెల్లూరు-1

ఏప్రిల్ జ్యోతి చూశాము కథలన్నీ బాగున్నాయి ముఖ్యంగా "వెన్నెల కాల్చిన అడవి" బాగుంది ఇక అల్లుడి అభీష్టం నవ్వెన్నుతో నడచింది. "జోక్సు ఫ్రం అమెరికా" మంచి ఎన్నిక ఇక పోతే "జాతి అమాయ" కథలో చాలావరకు ఇంగ్లీషు పదాలు ఉపయోగించబడ్డాయి రచయితలు. సంపాదకులు ఇది తెలుగు పత్రికగా గుర్తిస్తే బాగుంటుంది దీనివల్ల కథ నడక కుంటుపడి, చదువరులకు బోరుగా వుంటుంది

"బొమ్మలాంటి పిల్ల కంటికెదురుగా వుంటే ప్రతీ అణాకాని వెధవకీ ఆశగానే వుంటుంది ఆశ ఆశగానే మిగిలిపోవడంతో నోటి కొచ్చిన మాటలనే స్తారు అంతేరా! అంతే!" నిజంగా అంతే (నేమో) రచయితగారు, ఇది ముమ్మాటికి నిజం

"పరాయి మగాళ్ళతో గౌరవగా వుండాలి అవసరం అయితే ఆ నాగరికులతో పాటుగా "తాగాలి-తదవాలి" ఈ రెండు పదాలు ప్రాసకోసం చెప్పించబడ్డాయేమో ననిపిస్తోంది' మొత్తనికి పులి జూదం బాగానే వుంది (అక్కడక్కడ తప్ప) ప్రభుత్వం ప్రొహిబిషన్ ఎత్తేసిందికదా అని ప్రజలు ఎంత బహిరంగంగా త్రాగి తందనాలాడుతున్నారో పత్రికలవారు కూడా అంతే మోతాదులో ఈ 'త్రాగుడు' కథలు ప్రచురిస్తున్నారు దోసు ఎక్కువైతే వెగటు పుడుతుంది కాబట్టి "త్రాగుడు' గురించిన కథలను మరి ప్రచురించవద్దని ప్రార్థన.

—వాణి, హైదరాబాద్

పనికిరాని పరిజ్ఞానం

- ప్రపంచంలోకెల్లా పెద్దప్రాణి నీలితిమింగలం [బ్లూవేల్] ఇది పుట్టినప్పుడే 20అడుగుల పొడవు 7టన్నుల బరువుకలిగి యుంటుంది.

◆ ◆ ◆

- ఇండియాలో 216రకాల పాములున్నాయి. పాములలో "రక్తపింజెర" అనేపాము గుడ్లుపెట్టదు పిల్లలు పెడుతుంది

◆ ◆ ◆

- 1742లో వాడియాలు బొంబాయిలో నౌకానిర్మాణం ప్రారంభించారు.

◆ ◆ ◆

- ఆసియా ఖండం మొత్తంమీద "నోబుల్ బహుమతి" ప్రప్రథమంగా 1913 సంవత్సరంలో రవీంద్రనాథ్ టాగూర్‌కు లభించింది

◆ ◆ ◆

- కళ్ళతోమనం ముందుకు, ప్రక్కలకు 180డిగ్రీలు మాత్రమే చూడగలం [స్టెరోస్కోపిక్ వ్యూ]


◆ ◆ ◆

- జంతువులలో అల్పాయుర్ధానికే నోచుకున్నది కుందేలు ఐదేళ్ళకంటే ఎక్కువకాలం జీవించలేదు

◆ ◆ ◆

- చార్మినార్‌ను 591 లో ఖులీఖుతుబ్షా కట్టించాడు

సేకరణ : యస్. గోవిందరాజ్


రెమీ ®
శాండల్ టాల్క్
నవోత్సాహం చేకూర్చి
రోజంతా ఉల్లాసంగా వుంచగలదు
Remy ®
SANDAL
family
talc
Remy
SANDAL
talc
REMY PERFUMES
INDIA
Sarath RST 3 TEL

శాంతి శిఖరాలు

(గత సంచిక తరువాయి)

6

మర్నాంటి రోజు చూసుకుని నేను జ్వాలాముఖి ఆఫీసులో సబ్ ఎడిటర్‌గా జాయినయ్యాను.

పర్వతంలా స్థిరంగావున్న స్టీలు ఫ్యాక్టరీలో మేనేజర్ పోస్టు కాలతన్నుకుని, లాభనష్టాల మధ్య వూగిసలాడుతున్న ఈ పాత పత్రికాఫీసులో జాయినవటం గోపాలానికి ఏమాత్రం నచ్చలేదు.

నాతో చాలాసేపు తర్కించాడు.

మరోసారి ఆలోచించుకోమన్నాడు

భవిష్యత్‌మీద దూరదృష్టి లేకుండా బాధ్యతలేనితనంగా ప్రవర్తించవద్దన్నాడు.

నాతో ఘర్షణపడ్డాడు.

చివరికి సీతతో కూడా చెప్పించాడు.

యింత చేసినా నేను నా అభిప్రాయం మార్చుకోకపోవటం చూసి ఆగ్రహపడ్డాడు.

నన్ను మూర్ఖుడని అంటూ నిందించాడు.

మరీ యింత అహంకారం వుండటం మనిషికి ఎప్పుడూ మంచిది కాదన్నాడు.

అతను చెప్పినవన్నీ శాంతంగా విన్నాను నేను.

కానీ నా అభిప్రాయం మాత్రం మార్చుకోలేదు.

నన్ను ఒప్పించలేకపోయిన గోపాలం ఆ రోజంతా నాతో మాట్లాడటం మానేసాడు.

అతనిమీద నాకు కోపం రాలేదు.

పైపెచ్చు అతని హెచ్చరికల వెనక దాగివున్న ఆత్మీయతకి నా మనసు ద్రవించింది.

సీరియల్

అతను నామీద కినుక వహించ డంలో నా భవిష్యత్ గురించి నేను జాగ్రత్తపడటంలేదనే బాధ వుండడం నేను గమనించకపోలేదు.

ఆరోజు శాంతికి గోపాలం నా గురించి సమాధానం చెప్పాలి. వెళ్లే ముందు మరొసారి హెచ్చరించి నా చేత కాదనిపించుకుని కోపంగా వెళ్ళాడు.

ఆ సాయంత్రం గోపాలం యింటికి వచ్చేసరికి నేను యింట్లోనే వున్నాను.

వస్తూనే నాదగ్గరికివచ్చి కూర్చుంటూ "అదా కథ! చెప్పవేం?" అన్నాడు.

'ఏ కథ?' అన్నాను.

వద్దని, క్రోపిపారేసావు. అంతేనా?" నేను నిరుత్తరుడయినట్టు చూడ సాగాను.

ఈ ప్రపంచంలో ఆపదలోనుంచి బైటపడటానికో, అవసరంబట్టిస్వార్థం కోసమో మనుష్యులందరూ అబద్ధం ఆడతారని నాకు తెలుసు! కానీ మరీ యింత దారుణంగానా!

శాంతిని నేను ప్రేమించానా?

పెళ్ళి చేసుకోవాలనుకున్నానా!

యింతగా లేని కథని కల్పించి చెప్పడంలో శాంతి వుద్దేశ్యం ఏమిటి?

యద్దనపూడి సులోచనారాణి

పాపని కూర్చోపెట్టి జడవేస్తున్న సీత కూడా తలెత్తి మావైపు చూసింది.

'నాకు నువ్వు చెప్పకపోయినా తెలిసింది."

'ఏం తెలిసింది నీకు?" విస్మయంగా అడిగాను.

'యింకా ఎందుకు నటన? ఏం జరగనట్టు మాట్లాడతావేం? శాంతిని నువ్వు ప్రేమించావు. పెళ్ళి చేసుకోవాలనుకున్నావు. వాళ్ళ నాన్న పడనివ్వలేదు. ఆ కోపం శాంతిమీద నీకు బాగా వుంది. అవునా? అందుకే ఆవుద్యోగం గొప్పకోసమా! లేక గోపాలం ఏమీ అనుకోకుండా వుండాలనా!

గోపాలం సానుభూతిగా అన్నాడు.

"పాపం! ఆడపిల్ల! జరిగిందానికి ఆ అమ్మాయి ఏం చేస్తుంది. అయినా యిన్నాళ్ళనుంచి యింత ఆత్మీయులుగా వుంటున్నాంకదా! ఒక్కనాడన్నా శాంతి అనే అమ్మాయి నీ జీవితంలో వుందని మాటవరసకైనా చెప్పలేదేంరవీ?" నిష్ఠూరంగా అడిగాడు.

నేను నిస్సహాయంగా అతనివైపు చూసాను.

జరిగిన కథ

అనాధశరణాలయంలో వచ్చిన ఉద్యోగంలో ఎంతో కాలం నిలువలేకపోయాను. ఇంటర్వ్యూకి వెళ్ళిన నాకు గోపాలంతో పరిచయమైంది. ఉన్నట్టుండి గోపాలానికి సుస్తీ చేయడంవల్ల అతని డ్యూటీ నేను చేపట్టి ఆ నిధి నిర్వహణలో సహాయించే దొంగగా ఊహింప బడ్డాను.

వాళ్ళాయి ఏదో సంబంధం ఉన్నదని, అసుపేట కళ్ళం ఇస్తారని దాంతో తన బాకీ తీర్చవచ్చని ఉత్తరం రాశాడు. నేను ఆ సంబంధం చేసుకోను, నీ బాకీ తీర్చలేని అసమర్థుడనే అని ఉత్తరం రాశాను. గోపాలం ఆరోగ్యం కొంత కుదుట పడింది. గోపాలం బలవంతంమీద సినిమాహాలు గేటు కీపరుగా చేరటానికి ఒప్పుకున్నాను.

అక్కడ తలపని తలంపుగా పాత పరిచయస్థురాలు శాంతి తటస్థపడింది. సిగ్గుతో కుంచించుకపోయాను. గత మంతా స్మృతి పథంలో తిరగడం మొదలైంది.

తరువాత 'జ్వాలాముఖి' పత్రిక నుండి ఇంటర్వ్యూ వచ్చింది. ఎడిటర్ ఆదరంతో ఆ ఉద్యోగం నాకే ఇచ్చారు.

వారి ఇంటికి తీసుకువెళ్ళి ఆయన భార్యను పరిచయం చేశారు. వారి అబ్బాయి చనిపోయిన తరువాత వారి పరిస్థితులు ఎలా మారింది వివరించారు.

ఒక రోజున శాంతి నా కోసం గోపాలం ఇంటికి వచ్చి వాళ్ళ ఫ్యాక్టరీలో మేనేజరుగా చేరమని కోరింది. నాకు వేరే ఉద్యోగం దొరికింది మీ దగ్గర చేరలేను అని చెప్పాను. అలా అన్నందుకు గోపాలానికి నామీద కోపం వచ్చింది.

—ఇక చదవండి.

గోపాలం వేదాంతంగా శూన్యం లోకి చూస్తూ చెప్పాడు.

"ఏమిటో రవీ! ఎన్నెన్నో అను కుంటాం ఏవీ జరగవు. అనుకున్నవి జరిగిపోతే లభించిన ఆనందంకంటే, జరగనప్పటి బాధే ఎక్కువేమో!"

పాప రిబ్బను తీసుకుని, దాన్ని సరి చేస్తూ కూర్చున్నా! నేను సమాధానం చెప్పలేదు.

అసలేం చెప్పాలో తోచలేదు.

ఆ తర్వాత గోపాలం నన్ను మళ్ళీ ఆ సంగతి గురించి ఎప్పుడూ అడగ లేదు.

నేను జ్వాలాముఖి ఆఫీసుకివెళ్ళి అసిస్టెంట్ ఎడిటర్‌గా జాయినయి వచ్చాను. వస్తూ సంతోషంకొద్దీ పిల్ల లకి చాక్‌లెట్లు తెచ్చాను.

నేను వచ్చేసరికి గోపాలం యింట్లోనే వున్నాడు.

బాబుని గాలిలోకి ఎగరేసి పట్టు కుంటే వాడికి చాలా సరదా.

పాపని భుజాలమీదికి ఎక్కించు కుంటే ఎక్కడలేని సంతోషం వస్తుంది.

నేను సంతోషంగావున్నా, వాళ్ళని సంతోషపెట్టాలన్నా నేను ఆ రెండు పనులూ చేస్తాను.

పాపకి చాక్‌లెట్ యిచ్చి భుజం మీదకి ఎక్కించుకున్నాను.

బాబు, పాప కిల కిలా నవ్వు తున్నారు.

గోపాలం నన్ను పిల్చాడు.

'రవీ! యిలారా!"

పాపని అలాగే వీపుమీద వుంచు కుని దగ్గరికి వెళ్ళాను.

గోపాలం నావైపు సీరియస్‌గా చూసి, 'పాపని దింపి అలా కూర్చో, నీకోమాట చెబుతాను.' అన్నాడు.

'చెప్పు.' అన్నాను అతను చెప్పి నట్టు చేస్తూ.

ఏదో విశేషం వుంది. లేకపోతే గోపాలం అంత గంభీరంగా వుండడు.

"శాంతి నీకు యిప్పిస్తానన్న ఆ పోస్టులో నేను జాయినయాను. శాంతి పట్టుదలగా కోరటంతో నేను కాదన లేకపోయాను."

తప్పుచేసిన వాళ్ళు చెప్పలేక చెబు తున్నట్టుగా అన్నాడు గోపాలం.

"గుడ్ కంగ్రాచ్యులేషన్స్!" చేయిచాస్తూ అన్నాను.

గోపాలం చాచిన నా చేతినిగట్టిగా పట్టుకున్నాడు.

నా కళ్ళలోకి పరిశీలనగా చూస్తూ అడిగాడు.

"రవీ! యిలా చేయటంవల్ల నీకు బాధ కలిగించినవాడిని అవటం లేదు కదా? నిర్మొహమాటంగా చెప్పేయి."

"బాధా? నాకా! ఎందుకు?" విస్మ యంగా అడిగాను.

"ఏమో! నీకుయిష్టం వుండదేమో అనుకున్నాను".

"భలేవాడివి! యిదేనా నువ్వు నన్ను అర్థం చేసుకున్నది? స్నేహితుడు బాగు పడుతుంటే చూడలేని దౌర్భాగ్యుణ్ణి అనుకున్నావా?"

"అబ్బెబ్బె అది కాదు. నిజం చెప్పనా? శాంతికి నేను యింకా గట్టిగా నిర్ణయం యివ్వలేదు. ఈరోజు ఆలోచించి రేపు చెబుతానన్నాను. ఆ వుద్యోగం పొందటం వల్ల నిన్ను పోగొట్టుకునే పరిస్థితి వస్తే నాకు ఆ వుద్యోగం అవసరంలేదు. ఆ సంగతి ధృడంగా తెలుసుకున్న తర్వాత శాంతికి నా నిర్ణయం చెప్పాలనుకున్నాను."

"థాంక్యూ!" అతని చేయి నొక్కి వదిలేసాను.

నిరాడంబరంగా, ఎంతో సౌజన్యంగా అతను చెబుతున్న మాటలకి నా మనసు ఆర్ద్రమైంది.

ఆ సంభాషణ యిక పొడిగించటం యిష్టంలేనివాడిలా వెనక్కి తిరిగి బాబుని ఎత్తుకుని 'గాలిలోకి ఎగరేసి పట్టుకున్నాను.

మరుక్షణం యిల్లంతా పిల్లల నవ్వుల కిలకిలలతో ప్రతిధ్వనించింది.

నా బదులు గోపాలాన్ని ఆ వుద్యోగంలో జాయినవమని శాంతి పట్టుబట్టడంలో గల అర్థం నాకు అంతబట్టలేదు.

నిజంగా శాంతి వాళ్ళకి మనిషి అవసరమా?

లేక నాకేదయినా పాఠం లాటిది నేర్పాలనే ప్రయత్నమా!

జ్వాలాముఖి ఆఫీసులో జాయినయిన కొద్దిరోజులకే ఆ పత్రిక నడపటంలో వున్న లొటుపాట్లన్నీ నాకు అర్థమైనాయి.

ఏజంట్లు సరిగ్గా డబ్బు పంపరు.

వచ్చిన కాస్త డబ్బుని భాస్కరం మింగేస్తున్నాడు.

భాస్కరం సుదర్శనంగారి తమ్ముడు కొడుకు,

చిన్నప్పుడే తల్లీ తండ్రీ పోవటంతో వీళ్ళదగ్గరే పెరిగిపెద్దయ్యాడు. చదువు వంట బట్టలేదు.

నాలుగుసార్లు అక్కడా యిక్కడా వుద్యోగాలు యిప్పిస్తే నాలుగూ పోగొట్టుకువచ్చాడు.

విసిగి పోయిన సుదర్శనంగారు చివరికి తన దగ్గరే రిపోర్టర్‌గా వేసుకున్నారు,

బద్ధకస్తుడైన మనిషికి ఏ పనైనా కష్టంగానే అనిపిస్తుంది.

భాస్కరం తెచ్చే రిపోర్టులన్నీ అవకతవకగా వుంటాయి.

అలాగని ప్రూఫ్‌రీడర్ పనియిస్తే పత్రిక నిండా భయంకరమైన అచ్చుతప్పులు రావటం ప్రారంభించినాయిట

సుదర్శనంగారికి భాస్కరం అంటే పైకి ఎంత చిరాకు వున్నా, లోలోపల పెంచిన మమకారం చాలా వుంది.

సుభద్రమ్మగారుకూడా ఏమీఅనదు.

ఏం చేసినా. ఎలా తిరిగినా మంద లించేవాళ్ళుగాని. వద్దని శాసించేవాళ్ళు గాని లేకపోవటంతో భాస్కరం మరీ నిర్లక్ష్యంగా- బాధ్యతా రహితంగా తయారయాడు.

అతను పత్రిక ఆఫీసులోవున్నంత వరకూ పత్రిక బాగుపడదు.

భాస్కరం ధోరణి నాకే మాత్రం నచ్చలేదు.

వచ్చిన వెంటనే అతనిమీద ఆరోప ణలు వినిపిస్తే పితూరీలు చెప్పినట్టు వుంటుందనే సంశయంతో వూరు కున్నాను.

మిగతా స్టాఫ్‌లో ఏ ఒక్కరూ కూడా సరిగ్గా పని చేయరు. వేళకిరారు ఎవరికి వారే పెద్దలు.

సుదర్శనంగారున్నప్పుడు ఒక రకంగా, ఆయన లేనప్పుడు మరో రకంగా ప్రవర్తించగల ధీశాలులు.

నేను జాయినయిన రెండువారాలకే సుదర్శనంగారు వంకక్రింద వూతం చేసుకుని.నడుస్తున్న కర్ర జారి పడ డంతో వెన్నెముక పట్టేసింది.

డాక్టర్లు నాలుగు వారాలపాటు మంచంమీదనుంచి లేవటానికి వీల్లేదన్నారు:

పత్రికని గురించి పనంతా నా మీద పడింది.

ఇరవైనాలుగు గంటలూ నాకదే ధ్యాస అయిపోయింది.

అచ్చుతప్పులు రాకుండా ఎలా జాగ్రత్తపడాలి?

అందరినీ ఆకర్షించే కొత్త కొత్త శీర్షికలు ఏవి పెట్టాలి?

పత్రిక సర్క్యులేషన్ పెరగటానికి, పోటివైన యితర పత్రికలతోపోటీలో నిలబడటానికి ఏవేం చేయాలి? అను క్షణం యివే ఆలోచన్లు.

దాంతో పని పని, పని! వూపిరి ఆడనట్టు అయిపోయింది.

ఆఫీసులో మిగతావాళ్ళు నాతో సహకరించేది పోయి, అంతా ఒక గ్రూప్‌గా అయి- కొత్త పిచ్చాడి సామెతగా నన్ను చూడటం ప్రారం భించారు.

వాళ్ళ అసంతృప్తికి, కినుకకి కార ణం నాకు తెలుసు.

ఎన్నో సంవత్సరాలనుంచి ఆయ నతో వున్న తమని గుర్తించకుండా, ముక్కూ మొహం తెలియని నాలాటి వ్యక్తిని తీసుకవచ్చి సుదర్శనంగారు సబ్‌ఎడిటర్‌గా చేయటం వాళ్ళకి నచ్చ లేదు. నాకేదో ఆయన ఆస్తి పాస్తులన్నీ వ్రాసి యిచ్చేసినట్టు ఎర్రగా, చూడటం ప్రారంభించారు.

నారాక భాస్కరానికి మరీ కష్టంగా వుంది.

సుదర్శనంగారికి కొడుకుతో సమా నం అయిన తను, ఎలాటి ప్రత్యేకతా లేకుండామామూలుగా వుండటం అతని అహంకారానికి పెద్ద గొడ్డలి పెట్టుగా వుంది.

నేను యీ ఆఫీసులో యిలా చేర టం యింత మందికి యిష్టంలేదని ముందుగా తెలిసి వుంటే బహుశా నేనింత ధైర్యంగా జాయినయేవాడిని కాదేమో:

సుదర్శనంగారు పడకబెట్టటంతో సుభద్రమ్మగారు అప్పుడప్పుడూ ఆఫీసుకి వచ్చి నా పని ఎలా సాగు తోందో చూసి వెడుతూ వుండేది.

నేనుకూడా రోజూ ఏదో ఒక సమ యంలో వాళ్ళ యింటికి వెళ్ళి ఒకగంట సేపు ఆయన దగ్గర కూర్చుని పత్రిక విషయాలన్నీ వినిపిస్తూ, అవసరమైన సలహాలు పొందుతూవుండేవాడిని.

• • •

7

జ్వాలాముఖి ఎడిటర్‌గా జాయినయిన నేను అలాగే వున్నాను, నా కళ్ళ ముందు గోపాలం స్థితిగతుల్లో నేను కల్లోకూడా వూహించలేనంతగా చక చకా మార్పులు వచ్చేసినాయి.

అతనికి మంచి జీతం వస్తోంది.

దాన్నిబట్టి హోదా పెరిగింది.

ఖర్చులు పెరిగినాయి.

ఎక్కువ అద్దెపెట్టి వేరే యిల్లు తీసుకున్నాడు.

ఇంట్లో పోపాలులాటివి నెమ్మదిగా పీలువెంట కొత్తవి కొనుక్కునేవరకూ నెలకింత అద్దెయిచ్చి తాత్కాలికంగా తెచ్చుకున్నాడు.

సీత ముఖంలో దిగులు అంత రించింది.

కష్టాలు పడిపడి మంచి రోజులు వచ్చిన మనుష్యుల్లా వున్నారు వాళ్లు.

పిల్లల్ని కాన్వెంట్ స్కూల్లో చేర్పించారు.

నా కళ్ళముందు యింత త్వరగా, యింత బాగా ఆర్థికంగా సుస్థిరపడిన గోపాలాన్ని చూసి అబ్బురపడినా, నాకెంతో ఆనందంగా అనిపించేది.

సీత - గోపాలం యిద్దరూ చాలా మంచివాళ్లు,

భగవంతుడు సహజంగా ఎవరికి తగ్గవాళ్ళని వాళ్ళకి కూర్చుదనే అప నింద సీతా - గోపాలాన్ని చూస్తే పోతుంది.

ఒకసారి నేను ఆఫీసునుంచి పొద్దు పోయి యింటికివస్తూ బస్టాండులో నిలబడ్డాను.

నాముందే గోపాలం నల్లగా నిగ నిగలాడుతున్న కారులో వెళ్లాడు.

అతని వెంట యింకో యిద్ద రున్నారు.

గోపాలాన్ని చూడగానే అలవాటు కొద్దీ చేయిఎత్తి గాలిలో వూపాను. గోపాలం నా చేయి వూపు గమనించే లోపలే కారు రెప్పపాటులో మాయ మైంది.

ఆ సాయంత్రం గోపాలం నా రూమ్‌కి వచ్చాడు. వస్తూనే సారీ రవీ. అన్నాడు.

అతని ముఖం చూస్తే దేనికో ఎంతగానో నొచ్చుకుంటున్నట్టుగా వుంది.

"సారీనా? ఎందుకు? అన్నాను అర్థంగావివాడిలా చూస్తూ.

"సాయంత్రం నిన్ను చూసికూడా, నువ్వు చేయెత్తి ఆగమని పిలుస్తున్నా వెళ్ళిపోవడం నాకు బాధగా వుంది.

నావెంట వాళ్ళున్నారు. కారు ఆపి నిన్ను ఎక్కించుకుంటానని అడగలేక పోయాను."

నాకు నవ్వు వచ్చింది.

గోపాలం మరీ విపరీతంగా ఆలోచిస్తున్నందుకు కోపంకూడా వచ్చింది.

"నేను పిలవలేదు. నిన్ను చూడగానే అలవాటు చొప్పున చేయెత్తి విష్ చేసాను. అంతే, నువ్వు మరీ యిలా ప్రతికాస్త దానికి బాధపడితే నాకు కోపం వస్తుంది." సీరియస్‌గా చెప్పాను.

"ఏమోరవీ! నాకు యీజాబ్ తలచుకొన్నప్పుడల్లా- నీఅదృష్టం అంతా నేను అనుభవిస్తున్నట్టుంది."

"అదుగో ఆ మాటే అనవద్దంటున్నాను."

తర్వాత ఇద్దరం నేను పని చేస్తున్న చోట విషయాల గురించిన కబుర్లలో పడ్డాం. మర్నాడు ఆదివారం అయింది.

"నాకు పనుంది మొర్రో" అన్నా వినకుండా, గోపాలం పొద్దుటే వచ్చి వాళ్ళింటికి లాక్కుపోయాడు.

అతనికి యీమధ్య కోమలీవిలాస్‌కి వెళ్ళే అలవాటు తగ్గించుకున్నాడు. బలవంతంగా మానేసినా, పేకాటమీదకి మాత్రం పోలేదు.

ఒక్కొక్కసారి రాత్రిపూట భోజనాలయి పడుకోబోయే టప్పుడు పేకతీసి పరిచి సీతని తనతో కూర్చోని ఆడమని ప్రాణం తీస్తాడట.

భోజనం చేసుండగా సీతగోపాలం మీద ఫిర్యాదు చేస్తున్నట్టుగా నాకు చెప్పింది.

ఈరోజు నన్నుపట్టుకున్నారు.

"ఇంట్లో సరదాగా ఆడితే తప్పేముంది?" అంటూ పేక ముక్కలు తీసాడు.

"తప్పువుందని ఎవరన్నారు? కానీ ఆసరదా ఏదో నాకుండొద్దూ?"

"నువ్వు చిత్రమైనవాడివిరవీ. నీచేయి సాధారణంగా ఎప్పుడూ గెలుస్తూనే వుంటుంది. అయినా ఇదినీకు వ్యసనం కాలేదు."

"పేకాటవల్ల దారుణంగా చితికిపోయిన కుటుంబాలని కళ్ళారా చూడటమే కారణం అయివుంటుంది బహుశా." అన్నాను.

పదినిముషాలు ఆడుకుందాం అని నన్ను బలవంతంగా కూర్చోపెట్టిన గోపాలం సాయంత్రం నాలుగ్గంటలు అయ్యేవరకూ లేవనీయలేదు. కాఫీ టిఫిన్ అందిచ్చిన సీతచిరుకోపంగా చూస్తూ అంది.

"సాయంత్రం అయింది. ఇహనైనా లేస్తారా? ఆదివారం.

పిల్లలు బైటకు ఎక్కడికైనా తీసికెళ్ళమని గొడవ చేస్తున్నారు." అంది.

"కావాలంటే నువ్వు వెళ్ళుదూ. మమ్మల్ని చంపకు."

గోపాలం విసుక్కున్నాడు.

బైంచూస్తే బాలాఅయింది.

ఇన్నిగంటలు గడిచినట్టు ధ్యాసేలేదు.

అటమంచి పట్టులో వుండటంవల్ల మానద్దని గోపాలం ఎంతో బ్రతిమలాడాడు. "సీతా నువ్వు ఆడుకోండి. నేను పిల్లలని తీసుకొని అలావెళ్లి వస్తాను అన్నాను నవ్వుతూ.

అన్ని గంటలు ఏకబిగిని కదలకుండా కూర్చోవటంవల్ల కాళ్ళు గుదులు కట్టినట్టయినాయి.

మంచి సమయంలో వచ్చినామూడ్ చెడగొట్టి నందుకు గోపాలం సీతమీద చిరాకుపడ్డాడు.

చివరికి గత్యంతరం లేనట్టు సణుక్కుంటూ, తప్పనిసరిగా లేచిమాతో బైలుదేరాడు.

పిల్లలు నౌబత్‌పహాడ్ వెడదాంఅని గొడవచేయ సాగారు.

గోపాలం యింటికి నౌబత్‌పహాడ్‌కి చాలాదూరం వుండటంవల్ల మేంఅక్కడికి వెళ్ళేసరికే చీకటిపడ లైట్లువెలిగినాయి. అసలే ఆదివారం.

అందులో వేసవి కాలం.

ఎక్కడాకాలు పెట్టేటంత సందుకే నట్టుగా జనంరద్దీగా వున్నారు.

పిల్లలచేతులు పట్టుకుని కొండమీదికిఎక్కు తున్నారు

భాస్కరం కనిపించాడు.

అతనునన్ను చూసాడు. కానీవెంటనేమాట్లాడలేదు.

నేనుపలక రిస్తానోలేదో అన్నట్టు చూస్తూవూరు కున్నాడు.

నాఅంతట నేనేపలక రిచ్చాను.

భాస్కరం ఫలానాఅని తెలియచెప్పి గోపాలానికి, సీతకి పరిచయంచేసాను.

గోపాలం పనిచేస్తున్న కంపెనీ పేరు వినగానే అదితనకి తెలుసునని, దానియజమానులు తనకు దూరపుబంధువులని చెప్పాడు ఇద్దరూ కంపెని గురించిన కబుర్లోకి దిగారు.

వచ్చిపోయే జనానికి అడ్డంగా నిలబడివున్నామని గమనించలేము.

"పైకెళ్ళి కూర్చుందామా?" అన్నాను.

అందరం కలిసిపైకి ఎక్కసాగాం.

సీతపిల్ల లిద్దరినీ చెరోచేత్తో పట్టుకొని, వాళ్ళకేదో చెబుతూ నడుస్తోంది.

గోపాలం- భాస్కరం కంపెనీల గురించి ఆసక్తి గా కబుర్లు చెప్పుకుంటున్నారు.

(సశేషం)

విషం

అందే గోపాలకృష్ణమూర్తి

'నాన్న మళ్ళీ కన్నీళ్ళు పెట్టుకుంటున్నాడు, ఛ !' అనుకొంది జాహ్నవి. 'ముసిలాయనకి మతేం పన్లేదు, ఆడదాని కంటె అధ్వాన్నంగా ఏడవడ మొకటొచ్చు' - మూలుక్కుంటూ మూలనున్న చాపనొకటి లాక్కుని, లోపలి వరండాలో చతికిలబడింది తాయారమ్మగారు, భర్త చేతకానితనాన్ని ఈసడించుకుంటూ.

"నాన్నకి కన్నీళ్ళు నామూలంగా నే!" కిటికీ ఊచల వెనకనుంచి, అవతల కుక్క కుర్చీలో కూర్చుని మధనపడుతున్న తండ్రినిచూస్తూ మళ్ళీ అనుకొన్నది జాహ్నవి.

"నాగురించి కన్నీళ్ళు పెట్టుకోకు నాన్నా! దానికిబదులు ఏదైనా ఇంత తెచ్చి, "అమ్మా జాహ్నవీ! దీన్నివిష మంటారు. దీన్నతింటే చక్కగాచచ్చి పోతారు. ఏదీ, గబగబాదీన్ని కళ్ళు మూసుకొని మింగేయ్!" అనంటే ఎంతో సంతోషంగా దాన్ని ఒక్క గుటకలో మింగేసి, నాన్నా, విషం ఎంతో తియ్యగావుంది. ఇంకొంచము ఇవ్వవూ!" అని అడిగేస్తా. ఎంత చేదుగాఉన్నా హాయిగా మింగేస్తా. అంతేగాని మీకన్నీళ్ళు మాత్రంచూడ లేనునాన్నా? అందులోనూ నామూలంగా నువ్వు ఏడవడమా? వద్దునాన్నా వద్దు. నాపెళ్ళి గురించేగా నీబాధ! అవుద్దిలే. ఎలా రాసుంటే అలానే అవుద్ది. నీకేం ఫర్వాలేదు. ఊరుకో నాన్నా! ఊరుకో!" అని నాన్నపాదాల మీదపడి ఊరడించాలనిపించింది జాహ్నవికి. కాని ధైర్యంలేదు. మనసులోని ఈభావాల్ని మాటల రూపంలో నాన్నకి విప్పించే సాహసం తనకు



లేదు. అందరిలాగా తనూబియ్యే ప్యాసయినా నాన్నకి ఎదురుబడి మాటకుమాట జవాబుచెప్పే ధైర్యాన్ని తనకు చదువుఇంకా ప్రసాదించలేదు. అందుకే నాన్నంటే ఇంకాతనకు విపరీతమైనభయం. అంతకు మించిన విధేయం—ఈరెంటికీ మించిన గౌరవమూను.

తనుబియ్యే చదవడమే ఒకలలా జరిగి పోయింది. అనుకోకుండా భగవంతుడు మెరిట్ స్కాలర్‌షిప్ ప్రసాదించడంతో ఏఅడ్డంకులూ లేకుండా బ్రహ్మాండంగా పాసయి పోయింది. రిజల్ట్స్ వచ్చినరోజున సుందరీ. సుజాతా, భారతీ వాళ్ళవాళ్ళ ఇళ్ళల్లో ఘనంగా/పార్టీలిచ్చారు. ఆపార్టీలో వాళ్ళదేడీలూ, మమ్మీలూ గర్వంగా వాళ్ళమ్మాయిల ప్రయోజకత్వాల గురించి వచ్చినవాళ్ళందరికీ వేయి కంఠాలతో చెప్పుకున్నారు. "యూవి

వర్సిటీకి పంపించి ఎమ్మే చదివిస్తాం" అంటూ ఉప్పొంగి పోయారు. ఆదృశ్యాలనూ, ఆమాటలను అలానేగుర్తు పెట్టుకున్నతను "నాకంత అదృష్టం కలిగితే నిజంగా ఎంతబావుణ్ణు?" అను కునికలలు కంటుండేవి. తను ప్యాసయిన సంగతివిని "అలాగా! మంచిదే" అనిఆలోచిస్తూ కుక్కికుర్చీలో కూలబడి పోయాడునాన్న. ఆరోజున. ఆరోజు నుండి ఈరోజువరకూ ఆకుక్కి కుర్చీలోరోజూ కూలబడుతూనే వుంటాడు నాన్న విశ్రాంతి కోసం. కానిఆక్షణాన్నుండే విశ్రాంతిని పూర్తిగా కోల్పోతుంటాడు. దానికి కారణం భూమికి ఇరవైయేళ్ళ ఎదిగినతను! అంతకు ముందే దేవుడునాన్నకి ప్రసాదించిన పేదరికమూను! ఈపేదరికపు బాధా తనపెళ్ళి బరువూ. ఈరెండే నాన్న నడ్డిని నేలబారుకి వంచి పారేసినయ్. తనపెళ్ళి బరువొక్కటే ఏలాగో ఓలాగవదిల్తే నాన్నఎంతటి పేదరికాన్నైనా, ఎంత ఘోరమైన దరిద్రాన్నైనా అతిసులభంగా భరించేయగలడు. ఔను, ఎలాగైనా ఈబరువును నాన్న నడ్డిమీదనుండీ అమ్మగుండెల మీదనుండీ దింపెయ్యాలి. పాపం అమ్మ! ఎంతటి కష్టాన్నైనా మింగేసి గుండెల్లోనే దాచుకుంటుంది. ఆగుండెలు బరువెక్కి పోయినప్పుడు చింకి చాప సాయంతో కాస్సేపు విశ్రాంతి తీసుకుంటుంది. పట్టుమని నాలుగు మెతుకులైనా ముట్టుకోదు. రోజూ వెయ్యి దేవుళ్ళకు మొక్కుకుంటుంది. కనబడిన రాయీ. రప్పా అన్నింటికీ పసుపురాసి కుంకుమ పెడ్తుంది. ఎందుకు? తనమెళ్ళో ఓపసుపు కొమ్ము ంగిలించేలా ఆ వేయి దేవుళ్ళలోనూ ఒక్క దేవుడైనా కనికరిస్తాడేమోనని!

ఎలా? ఏంచేయాలి? నాన్నకెలా సాయపడాలి? తను బియ్యే పాసయింది గదాఅని ఏదోఉద్యోగం చేస్తానంటే "ససేమిరా వల్లకాదన్నాడు" కూటికిలేకపోయినా. కులానికి గొప్పవాడైన నాన్న! అయినా స్నేహితురాలు సుందరి తననెంతో ప్రోత్సహించింది. ఫర్వాలేదన్నది. వాళ్ళనాన్న గారితో చెప్పి ఎక్కడైనా చూస్తానన్నది. పాపం, అలాగే చూసిపెట్టింది. ఏదో ప్రైవేటు ఆఫీసు. డెబ్బైఅయిదు రూపాయలుజీతం. "తప్పకుండా చేరు. మంచి దొరికాక మారిపోవచ్చు" నన్చెప్పి, ఎమ్మే చదువుకొందుకు వైజాగ్ వెళ్ళిపోయింది. ఉద్యోగం అనబడే అరాంపిలో అడుగుపెట్టిన రెండోరోజునే అక్కడి వెకిలిమనుషుల రంగుల్ని చూడలేక పోయింది. "ఛీ! మానం, అభిమానం ఉన్నదెవరూ ఆచాయలకే పోదు" అనే నిశ్చయంతో స్వస్తి చెప్పింది. "మంచి పనిచేశావ్!" అన్నాడు నాన్న. తనుచూపిన ఉద్యోగం నచ్చలేదంటే సుందరి ఏమైనాబాధ పడుతుందేమోనని ఇంకాప్రసక్తే తేలేక పోయింది. తర్వాత సుందరి వైజాగ్ నుండి ఉత్తరం రాసింది. ఉద్యోగం బావుందాఅని! ఏమనివ్రాయగలదుతను? మౌనం వహించింది. ఈమౌనాన్ని వేరేవిధంగా అర్థంచేసు

కుని, రెండుకవర్లూ రెండు ఇన్‌లాండ్‌లెటర్లూ తర్వాతి ఉత్తరంతో కలిపి, వారానికి రెండు ఉత్తరాలు రాయాలి జాహ్నవీ, లేకపోతే నీజట్టు పచ్చి! అంటూ మురిపించేసింది అబ్బా తనకుకాస్త రిలీఫ్ దొరికేది ఒక్కసుందరిసాంగత్యంలోనే. అంతగొప్పింటిదైనా తనంటే విపరీతమైన అభిమానం, సినిమాలంటే ఏమిటో, కారులో కూర్చుంటే ఎలాగుంటుందో ఇవన్నీ సుందరే రుచిచూపించింది. అందుకే సుందరితోమనసువిప్పి అన్ని విషయాలూ చెప్పేస్తుం దేదితను. తన పెళ్ళి విషయమై నాన్నకీ, అమ్మకీ బాధగా వున్నదని కూడా ఆమధ్య చెప్పేస్తే "మంచి ఐడియా చెప్పనా?" అన్నది. తప్పకుండా చెప్పమంటే "ఎవరైనా ప్రేమించేయ్, పెళ్ళిచేసుకోమంటే చేసేస్కో" అంటూనవ్వేసింది. ఏమిటో అందరూ తనంతటి అదృష్టవంతులు కారని సుందరికి తెలీదు. అబ్బ,సుందరి ఒక్కసారి హఠాత్తుగా కనపడితే ఎంతబావుణ్ణు, ఇప్పుడేం చేస్తుంటుందో! ఏంచేస్తే- తనకుకొత్తగా ఓబాయ్-ఫ్రెండ్ దొరికాడని, అతన్ని గురించి వ్రాసిందిగా! బహుశా అతన్తో ఏ బీచ్ లో నో కూర్చుని హాయిగా హస్కుకొడ్తూ ఉంటుంది అను కాలేజీలో బాగాఏక్టివ్-ఫిగరట. అసలుతనని కొత్తలోఅదే పనిగా 'టీజ్' చేసేవాడట. తర్వాత్తర్వాత తమాషాగా స్నేహితుడైపోయి, ఇప్పుడ ఒక్క రోజైనాతనతో మాట్లాడకుండా ఉండలేడట. ఎంతో అల్లరి చేసేఅతను. ఔను,అతని పేరే విటని వ్రాసింది- ఆ(ఆ(-గోపాల్- తనెంతచెబితే అంతేనట! అతన్తో మాట్లాడుతుంటే గంటలన్నీ నిముషాల్లా దొర్లి పోతయ్యంట! బహుశ సుందరి అతన్ని ప్రేమిస్తోందేమో! లేకపోతే అతన్ని గురించి అంతలాఎందుకు రాస్తుంది! సుందరిగక్క ఒక్క గోపాలేకాదు. వందమంది గోపాల్లు ప్రేమిస్తారు. సుందరి అందంగా వుంటుంది దాటించి ఇంగ్లీషులో ఎంతటి వాడ్నైనా చిత్తుచేసేస్తుంది. గొప్పింటి పిల్ల చదువుకున్నది. సుందరికింకేం కావాలి! ఏటొచ్చీతనే! కాకిపిల్ల కాకికి ముద్దు అన్నట్టు తనుఅమ్మకీ, నాన్నకీ-ఇద్దరికేముద్దు. అంతసాధారణ రూపం తనది గొప్పింటి అమ్మాయిల సొగసూ, ఆడంబరం, హడావుడీ పేదరికపునీడలో పుట్టి పెరుగుతున్న తనకు లేవు. తనకు పేదింటి "నాన్న" ఉన్నాడు. గొప్పింటి "డేడీ" లేడు! గుండెల్లోకి చేరదీసుకొని, నిట్టూర్పుల వేడితో జోకొట్టే "అమ్మ" వుంది- పట్టుపరుపు ఏర్పాటుచేసి, ఎయిర్-కూలర్ వేసివెళ్ళే "మమ్మీ" లేదు! ఇవన్నీలేవని తెల్సిననాడు ఓగోపాలే కాదు, ఏసుబ్బారావూ తనని ప్రేమించడు అందుచేత సుందరి చెప్పినట్టు ప్రేమించి పెళ్ళిచేసుకునే ప్రసక్తే లేదు వేలకువేలు కట్నాలు కోరుకునే పెళ్ళికొడుకుని నాన్న కాని తేలేడు. అందుకే తనపెళ్ళి ఓకొరుకు పడనిసమ

వ్యగా పరిణమించింది. ఎంతఆలోచించినా పరిష్కార మార్గం కనిపించడం లేదు. ఆదేనాన్నబెంగ! అమ్మబాధాను! అందుకనే ఈడొచ్చిన కూతురుగుండెల మీది కుంపటితో సమాన మంటారు. నాలాంటి పేదింటికూతురు గుండెలమీది గాడిపొయ్యి లాంటిది. గుండెల్నికాల్చి దహించి వేస్తుంది. అమ్మ గుండెలు అవిసిపోతయ్. మాడిమసై పోతయ్. నాన్నగుండెలు ఎండి పోతయ్. కాలి కాలిబూడిదై పోతయ్. ఇదంతాతన మూలాన్నే! తనుబతికున్నమూలాన్నే. అనుకోకుండా చమర్చిన కళ్ళను చీర చెంగుతో ఒత్తుకున్నది జాహ్నవి.

అదేపనిగా ఆలోచిస్తున్న జాహ్నవికి మెదడులో ఏదో "తళుక్కు" మని మెరిసి నట్లయింది. "ఔను,తను చచ్చిపోతే!నాన్నకి ప్రోబ్లెంవుండదు. రోజూ కన్నీళ్ళుండవు. ఒక్క రోజే ఆకన్నీళ్ళన్నీ అవగొట్టేసుకుని ఆనక హాయిగా వుంటాడు. నాన్న గుండెలు మెల్లగా చల్లదనాన్ని నింపుకొంటాయ్. సద్దితిన్న బడ్తుంది. కుక్కి కుర్చీ లో నిజంగా విశ్రాంతి గడుపుతాడు. నాన్న హాయిగాఉంటే అమ్మ మూలుక్కోదు. చికాప జోలకి పోదు. గుండెల్ని బరువుగా నింపు కొనేందుకు అమ్మకి అసలు కష్టాలంటూ ఉండనే ఉండవు. గుండెలమీది గాడి పొయ్యి దిగి పోతుంది. ఆమంటల్లో తనుదహించుకు పోతుంది. నాన్న,అమ్మల సమస్యకు ఇదేపరిష్కారం. ఇదేమంచి సొల్యూషన్. కానీ, చచ్చి పోవడం ఎలా? ఔను. ఎలా?ఎలాగైనాసరే, చచ్చి పోయి తీరాలి!" కళ్ళొత్తుకొని, నాన్న వైపుచూసింది జాహ్నవి. 'నాన్న'కూడ కళ్ళొత్తుకుని, కండవా భుజాన్ని సర్దుకొని, బయటకు బయల్దేర్తుంటే "పోనీ ఆ బైట స్నేహితులతోనైనా కాస్సేపుంటే నాన్నకి కన్నీరుకొంత తగ్గుతుంది." అనుకొంది జాహ్నవి.

* * *

అడుగులో అడుగువేసు కొంటూ జాగ్రత్తగా నడుస్తున్నాడు రామనాధం. నడకకంటె హెచ్చుగా ఆలోచిస్తున్నాడాయన. "ఔను, అదొక్కటే తనకు గత్యంతరం. అంతకుమించి వేరేఏమీ తను చెయ్యాడు. పదిహేను రోజులక్రితం ఏదో సంబంధం వచ్చింది. అబ్బాయి బియ్యేబియ్యీడి హైస్కూల్లో మాస్టరు. అన్నీచూసుకునిజవాబు వ్రాస్తామని వెళ్ళిపోయారు. రెండు వారాలైంది. రోజూజవాబు కోసం వెయ్యికళ్ళతో ఎదురుచూసేవాడుతను. ఎదురుచూసి, చూసికళ్ళు కాయలు కాసినై! ఆకాయలు పళ్ళయి, దాగులుపడి కుళ్ళిపోయి, కన్నీళ్ళలా రాలిపోయినై! అసలుతనకి కన్నీళ్ళు ఇలాగనే వస్తుంటాయ్ గాబోలు. అందుకే కన్నీళ్ళుకారే ఈకళ్ళు మూసుకుపోతేఇక ఏబాధా ఉండదు. జాహ్నవికి ఓవిధాన తను పెద్ద అడ్డు. లేకపోతే దానికేం? బియ్యే ప్యాసయింది. ఏగుమస్తాగాడో దాన్ని చేసుకోకపోడు దానిబతుకు అదిబతికేయ గలదు.

ఎదొచ్చిపెద్ద దిక్కైంటూ తనుండబట్టి అదిదేనికీ తెగించలేక పోతోంది. ఇక ముసలావిడకా, తనున్నా లేకపోయినా ఒక టే! ఉండిఉద్ధరించగలేది ఏమీ మైనాలేదు. తనుకన్ను మూసినరోజున నాలుగు కన్నీళ్ళుకార్చి మర్చిపోతారు. అప్పుడు జాహ్నవి తప్పనిసరిగా ఏదో ఓఉద్యోగంలో చేరి తీరుతుంది. దేవుడిచ్చిన తెలివితేటలున్నాయి గనుక జాగ్రత్తగా మసలుకొని ఎవణ్నో ఒహాణ్ని చేసుకుంటుంది. దాన్నెవడూ మోసం మాత్రం చేయలేడు. తనుబతికుంటే ఆసాహసం కూడాఅది చెయ్యలేదు, అందుచేత చచ్చిపోవాలి, ధైర్యంగా చచ్చిపోవాలి. నిజంగాచచ్చిపోవాలి. కాళ్ళు "పంతులుగారి మందులకొట్టు" కేసినడిచినయ్.

• • •

"రండిరండి మాష్టారూ!" అంటూ లేచి ఆహ్వానించి, కుర్చీ చూపెట్టాడు 'పంతులుగారు.' రామనాధాన్ని అల్లంతదూరాన చూడగానే.

"ఏంనాయనా, వ్యాపారం బావుందా?" అన్నాడు రామనాధం కుర్చీలో కూలబడుతూ.

"మీదయవల్ల అంతా సవ్యంగానే ఉంది. తమకిఒంట్లో ఆరోగ్యంగా వుందికదా!" అప్యాయంగా అడిగాడు పంతులుగారు.

"ఏమారోగ్యం. అంతా భగవంతుడిదయ. ఎప్పుడు ఆర్డరిస్తే అప్పుడు వెళ్ళిపోడానికి సిద్ధంగా ఉన్నానాయనా! సరేగాని, నిద్రపట్టక ఛస్తున్నాననుకో, ఏదైనా ఇంత మందిప్పించు."

"దానికేం భాగ్యం మాస్టారూ! చిన్నమాత్ర ఇస్తాను, దాన్ని రెండు ముక్కలు చేసి, ఓముక్క ఈవేళ, మరోసారి మరొకటి వేసుకోండి. అసలీమాత్రల్ని డాక్టరు చీటీలేందేఇవ్వకూడదనుకోండి. ఒకటీ అరా ఫర్వాలేదు. అందులోనూ మీరడిగితే ఎలా లేదంటానూ?" అంటూ రామనాధం కుర్చీకి కుడివైపునున్న అద్దాలబీరువాను తెరచి, ఓ సీసా తీసి, "ఒక్కమాత్ర"మాత్రం బైటకుతీసి, సీసాను యధాస్థానంలో పదిలపర్చాడు

"జాగ్రత్త మాష్టారూ. ఒక్కొక్కముక్క వేసుకోండి కానీ ఎందుకైనా మంచిది, పెద్దవారుగదా!" అంటూతనే మాత్రను రెండు ముక్కలు చేసి, కాగితంలో పొట్లం కడుతూ రామనాధం చేతికిచ్చేడు.

"అలాంటివి సీసాడు మ్రింగినా నాప్రాణం పోదునాయనా! నీకా భయమక్కర్లేదు. 'పాపీ చిరాయు' వన్నారు, నాలాటివాడికా దేవుడు అంతటి అదృష్టాన్ని ప్రసాదిస్తాడా?"

కంటతడి పెట్టుకొన్న రామనాధాన్ని చూస్తూ, "ఛఛ,అవేం మాటలు మాస్టారూ! మేమంతా మీకులేమూ? పెద్దవారు, మీరే అలా డీలాపడిపోతె అన్నెంపున్నెం ఎరుగని మేమేమైపోవాలి? కాస్త కాఫీ తీసుకుంటారా? ఒక్కనిముషం కూర్చోండి, ఎదురుగా

మనసు విప్పితే తెలిసింది

జీవితం ఇంత చేదుగా ఉంటుందని
శీధువు చెప్పితే తెలిసింది.
మమత ఇంత మధురంగా ఉంటుందని
మనసు విప్పితే తెలిసింది.

దిండుమీద తలవాల్చి పడుకుంటే
గుండె మెత్తదనం తెలియదు.
మల్లెలతో కబుర్లు చెబుతూ కూచుంటే
ముళ్ళ చురుకుదనం తెలియదు.

గులాబి పువ్వంటే నాకు
అలవి మాలిన మోజు.
వెతలనూ సురభిళ కథలనూ
విప్పి చెబుతుంది ప్రతిరోజు

నెమలి పింఛంలా విప్పుకున్నదే
నిజమైన జీవితం.
కాకి తోకలా ముడుచుకున్నది
కళేబర సమ్మితం.

డా॥ సి. నారాయణరెడ్డి

ఉన్నహోటల్లో చెప్పేసొస్తా. కుర్రాడు పార్శిలు విడిపించడానికి మధ్యాన్నం అనగా వెళ్ళి. తిరిగిరాలేదు! అని,బైట కునడిచాడు.

ఒక్కసారి చుట్టూకలయ జూశాడు రామనాథం. ఎవరూలేరు. రోడ్డుమీద జనం ఎవరిధ్యానలో వాళ్ళున్నారు, ఎదురుగావున్న వేంకటేశ్వరుడి పఠం చూసి "జీవితంలో ఎప్పుడూ దొంగ తనం చేయలేదు, ఈ ఒక్క అపచారాన్నీ మన్నించు భగవాన్!" అని కళ్ళుమూసుకొని, కుడిచేతి వైపున్న అద్దాలబీరువా తలుపు తెరిచాడు. కంపించిపోతున్న చేతులను స్వాధీనంలోకి తెచ్చుకుంటూ ఇందాకటి మాత్రల "సీసా"ను ఒక్కఉదటున అందుకొని పాతకోటు లోపలి జేబులో జాగ్రత్త చేసేసు, అద్దాలబీరువా తలుపులను జాగ్రత్తగా మూసివేసి, గొడుగు కర్ర మీదతలఆన్చి, ఏదో ఆలోచిస్తున్న వాడిలా కూర్చుండి పోయాడు.

రెండు నిముషాల్లో కాఫీపట్టించుకొచ్చాడు పంతులుగారు. ఎందుకు నాయనా ఈశ్రమ అంటూనే "పంతులు"చేతి కందించిన కప్పు అందుకున్నాడు రామనాథం.

"శ్రమేవుంది మాస్టారూ! మీలాటి పెద్దల చలవేగదా ఇదంతాను! మా అబ్బాయి డాక్టరుచదువుతున్నాడంటే చిన్నప్పుడు మీరువేసిన పునాదేకదా! వాడెప్పు డొచ్చినా మీగురించి అడుగుతూనేవుంటాడు. మీ కొక్కవల్సిన మందులన్నీ ఊరికే ఇమ్మంటుంటాడు. అలాగని మీకు మందుల అవసరం రావాలనినేను కోరుకోననుకోండీ! ఏం? బాగావేడిగా వుందా? చల్లారబెట్టి ఇమ్మంటారా?.." ప్రక్కనున్న కూజా తాలూకు గాజుగ్లాసుని అందుకొని రామనాథం కాఫీని తిరగబోసి, మళ్ళీ చేతికందించాడు పంతులుగారు. ఆప్యాయంగా కాఫీని పూర్తిచేశాడు రామనాథం. రెండుమూడు నిముషాలు గడిచాక "వస్తాన్నాయనా" అంటూలేచాడు రామనాథం. "మంచిది మాస్టారూ, దయుంచండి!" అంటూ నమస్కారం పెట్టాడు పంతులుగారు.

* * *

కన్నీళ్ళొత్తుకుంటూ షస్తారను కొన్ననాన్న అదోలాంటి కొత్తధోరణిలో ఉషారుగా తిరిగొచ్చేసరికి "ఏదైనా సంబంధం ఖాయమైంది"గా మోసునని అనుమానపడింది జాహ్నవి. కానీ, వచ్చిన పావుగంట వరకూ కూడాఏమీ మాట్లాడక పోయేసరికి "అటువంటి దేమీ ఉండి ఉండదులే. బైటెవరైనా స్నేహితుడేదైనా ఆశ చూపేడేమో" ననుకొని, తాత్కాలికమైన ఆమార్పు "తండ్రిలో" ఎప్పుడూ వుండిపోతే బావుణ్ణను కొని సంబరపడి. "వడ్డించేయమంటావానాన్నా?" అన్నది ఆప్యాయంగా.

"అమ్మేం చేస్తుందమ్మా?" అన్నాడు రామనాథం.

"ఆయాసంగా ఉందిట. గుండెల్లో ఏదో బరువట గుండెదడఅట".

తోంచెయ్యాలని పడుకుంది..."

"దా ని కీనాకూ గుండెదిరువు లేని దెప్పుడూ?.." అంటూ వరండాలోకి దారితీశాడు రామనాథం, లుంగీ సర్దు కుంటూ.

"అదంతా నాదిరువేగా!"- మన సులోనే మూలుక్కున్నది జాహ్నవి.

కాళ్ళు చే తు లూ కడుక్కొచ్చి, తుడుచుకొంటూ, తుండుగుడ్డ భుజాన్నే సుకొని. కోటుజేబు లోంచి మాత్రల సీసాతీసి దే వు డి పటం వెనుకపెట్టే ప్రయత్నం చేయబోయిన రామనాథం

"వడ్డించేసేన్నాన్నా!" అంటూ వచ్చిన జాహ్నవిని చూ స్తూ నే త డ బ డి పోయాడు.

"నాన్న"లో ఎప్పుడూలేని కొ త్త రకం కలవర పాటుని చూసి విస్తుపో యింది. జాహ్నవి. " వ స్తు న్నా ను వెళ్ళు!" అన్నాడు రామనాథం ఏదో తప్పుచేస్తున్న వాడిలా ముఖంపెట్టి.

అడుగులో అడుగు వేసుకుంటూ వెనక్కి వచ్చి గు మ్మం చాటునసల్చి పో యిం ది జా హ్న వి. "నాన్న" దేన్నో "దేవుడి అల్మారా"లో పదిల పర్చడం, దానితాళంతీసి కోటుజేబులో వేసుకోవడం అన్నీ గమనించి, ఏఁవీ తెలియనట్టు వె న క్కు తగ్గిపోయింది జాహ్నవి.

"వడ్డించేసే వామ్మా!" అ మృ త వర్షాన్ని కురిపిస్తున్నట్టుగా వచ్చిభోజ నంముందు కూర్చున్నాడు రామనాథం.

నాన్నకి మంచినీళ్ళవీ పెట్టి, ఏదో పనున్నట్టు మెల్లగా బైటి గదిలోకి వచ్చింది. కోటుజేబులో తాళం తీసి అల్మారావిప్పింది. జాహ్నవి. దేవుడి-పటం వెనుక నుంచి చిన్న సీసా బైటకు తీసి పరీక్షగా చూసింది. "అమ్మో, నిద్రమాత్రలు! పాతికదాకా వున్నయ్! నాన్న వీటిని ఎందుకు తెచ్చినట్టు? ఎక్కణ్ణుంచి తెచ్చినట్టు? ఒకవేళ తనను సులభంగా చచ్చి పొమ్మని దేవుడే నాన్నచేత వీటిని పంపించేడేమో! లేకపోతే అసలివి నాన్న కెందుకు? నిద్రపట్టక రోజు కొకటి వేసుకొందామని తెచ్చుకున్నా డేమో! లేకపోతే తన కొచ్చిన ఐడి యాయే నాన్నకూడా వ చ్చిం దా కొంపదీసి! బాబోయ్, నాన్న చచ్చి పోవడమే! అమ్మేమై పోతుంది! తను లేకపోయినా ఉండగలదు కాని, నాన్న లేకపోతే అమ్మ బతగ్గలదా? నాన్నే గనక లేకపోతే ఇంటికి మగదిక్కె వరూ? ఇంకేమైనా ఉందా! దీన్ని తన కోసమే దేవుడు పంపించేడు. చా వ డా న్కి ఇంతకంటె హాయి అన్పించే మార్గం మరొకటి లేదు. ఇదంతా దేవుడి మాయ! లేకపోతే ఇ ం దా క చచ్చిపోదా మనుకోవడ మేమిటి, దాని కనుకూలంగా అప్పుడే ఈ మ ం దు నాన్న తేవడమేమిటి! దేవుడా. నిజంగా నేనెంత అదృష్ట వంతురాల్ని! ఇన్నాళ్ళకు నా మీద దయ కల్గిందా నీకు!"

"అమ్మాయ్!" ఫోంచేస్తున్న 'నాన్న' కంఠంవిని కంగారుగా పేపాను బొడ్లో దోపుకుని, తాళం వేసేసి, దాన్ని కోటుజేబులో పడేసి, పరుగెత్తుకుంటూ వచ్చి "ఏం కావాలి నాన్నా?" అంటూ వడ్డనలో మునిగిపోయింది జాహ్నవి.

"అమ్మనులేచి ఫోంచెయ్యమను."

"గుండెల్లో దడగా వుందట...."

"రేపొద్దున కన్నీ తగ్గుతయ్. నాలుగు మెతుకులు ఎంగిలిపడి లెమ్మను!" అంటూ చెయ్యికడుక్కొని వీధిగదిలో కెళ్ళిపోయాడు రామనాథం.

"ఔను, నిజమే నాన్నా! రేపొద్దున కన్ని బాధలూ, అన్నిబరువులూ తగ్గిపోతయ్!" మనసులోనే రేపటి దృశ్యాన్ని ఊహించుకుంటూ కళ్ళు పిండు కొన్నది జాహ్నవి.

* * *

గడియారం రాత్రి పది కొట్టింది. వీధి వరండాలో నడుం వాల్చాడు రామనాథం. "అమ్మాయ్!" అని పిల్చేడు. జవాబు రాలేదు. మళ్ళీ పిల్చాడు. జవాబులేదు. 'పిచ్చిపిల్ల, సుఖంగా నిద్దరోతుంది! ఈ పిలుపు మళ్ళీ మళ్ళీ విన్పించదని దానికి తెలీదు!' అనుకొని కళ్ళు తుడుచు కొన్నాడు.

నాన్న పిలుపు విన్పించింది, కన్నీరు కారుస్తూ కూర్చుని ఆలోచిస్తున్న జాహ్నవికి. కాని కావాలనే బదులు చెప్పలేదు. నిద్రపోయేననుకొని తన పని తాను చూసుకుంటాడు. రేపటి నుంచి నాన్న పిలుపుకి తనవద్దనుంచి జవాబుండనేఉండదని పాపం నాన్నకేం తెల్సు! ఒక్క రోజు తన కోసం ఏడ్చినా, తర్వాత్తర్వాత నాన్నకెంతో తేలిగ్గా ఉంటుంది తన చావు. మెల్లగా లేచి చెవులకున్న దుద్దులుతీసి 'అమ్మ' పెట్లో పెట్టింది. కుడిచేతికున్న బంగారు గాజుని తీసి కళ్ళకద్దుకుని దుద్దులకు జతచేసి, పెట్టిమూత జాగ్రత్తగా వేసింది. 'నాన్న పడుకున్నాక నాన్న పాదాలకు నమస్కారం పెట్టి, తర్వాత అమ్మ పాదాల్ని కళ్ళ కద్దుకుని, తర్వాత....సామాను గదిలో తలుపులు బిగించుకొని, నిద్ర మాత్రలన్నీ ఒక్క గుటకలో మ్రింగేసి....హాయిగా చచ్చి పోవాలి!!' అనుకొని ఓపిగ్గా పది నిముషాలు గడిపింది.

మెల్లగా పక్కమీద నుంచి లేవ బోయిన రామనాథం కూతురి అడుగుల చప్పుడు విని అలాగే పడుకుండి పోయాడు. 'ఎందుకిటు వస్తుంది!' ఆశ్చర్యంతో ఆ చీకటిని చించుకొంటూ చూడసాగేడు.

"నాన్నా!" అన్నది మెల్లగా జాహ్నవి.

కావాలనే నోరు మెదపలేదు 'నాన్న'. "నిద్రపోతున్నావా నాన్నా!" కొంచెం గట్టిగానే అన్నది బొంగురుపోయిన కంఠంతో. మారు మాట్లాడలేదు రామనాథం, 'జాహ్నవి వెళ్ళి పడుకుంటేనే గాని తన ప్రయత్నం నెరవేరదు. ఇప్పుడు పలికితే ఇది ఒక పట్టాన వెళ్ళదు. ఎందుకో ఏడుస్తూ కూర్చుం

ఉంది!' అనుకొని మౌనం వహించేడు రామనాథం.

నాన్న కాళ్ళకి దణ్ణం పెట్టి, కళ్ళకద్దుకుని లోపలి కెళ్ళిపోయింది జాహ్నవి. 'పిచ్చిపిల్ల ! నిద్రలో మెలుకువ వచ్చింది గామోసు. ఏ పీడకల వచ్చిందో, ఏవో !' అనుకుంటూ మరో అయిదు నిముషాలు గడిపాడు రామనాథం.

'అమ్మ' పాదాలకి నమస్కారం పెట్టి "అమ్మా, నన్ను క్షమించు. నీ కడుపున పుట్టి నీకు లెక్కలేనన్ని కష్టాలు తెచ్చిపెట్టేను. ఇంకెప్పుడూ నీ కడుపున పుట్టనమ్మా ! ఈ సారికి క్షమించు !" మనసులోనే అనుకొంటూ తల్లి పాదాల్లోని చల్లదనంతో కళ్ళొత్తుకున్నది జాహ్నవి. కొత్తగా అనిపించిన ఆ చల్లదనాన్కి ఒక్క క్షణం విస్తుపోయి 'అమ్మా !' అంటూ పాదాలు పట్టుకొని కుదిపింది. ఒక్క అంగలో ముందుకొచ్చి 'అమ్మా, అమ్మా !' అని గుండెలు పట్టుకుని కుదిపేసింది. మరుక్షణం_

"నాన్నా! అమ్మ చచ్చిపోయింది!" వెయ్యి కంఠాలతో చీకటిని చీలుస్తూ ఒకే అరుపు అరిచి కుప్పగా కూలిపోయింది జాహ్నవి.

"ఏమైంది, ఏమైంది .... తల్లీ .... ఏమైంది....నే తెచ్చిన నిద్రమందు ఏదీ ?....అది అమ్మ తినేసిందా.... తల్లీ_జాహ్నవీ ! .... ఏమైందమ్మా ! అది నా కోసం తెచ్చుకున్నా... అమ్మ మింగేసిందా ! జాహ్నవీ_" రామనాథం కంపించిపోతూ ఓ చేత్తో జాహ్నవినీ, మరో చేత్తో భార్యనూ కుదిపివేశాడు.

"నాన్నా నేను చచ్చిపోదామనుకుంటే అమ్మ చచ్చిపోయింది. నేను బతకను, నేనూ చచ్చిపోతాను. ఇదిగో నా దగ్గిర విషం ఉంది. నేను మింగేస్తా —" పిచ్చిగా అరుస్తూ 'నిద్ర మాత్రల సీసా' బైటకు తీసింది జాహ్నవి.

"ఇది నీ కెలా వచ్చింది తల్లీ, ఎందుకు తీసేవ్. అమ్మెలా చచ్చిపోయింది .... అయ్యో .... దేవుడా .... నన్నింకా ఎందుకుంచేవ్...." జాహ్నవి చేతిలో సీసాను బలంగా లాక్కుంటూ కుమిలిపోయాడు రామనాథం.

"దీన్ని నా కోసం తెచ్చుకున్నా. అమ్మెలా పోయిందీ...." చిన్న పిల్లాడిలా ఏడుపు ప్రారంభించాడు.

"నామూలంగానే నాన్నా_నామూలంగానే ! విషంకంటె ఘోరమైన కాలకూట విషాన్ని_నామూలంగానే నాన్నా అమ్మ చచ్చిపోయింది. నామూలంగానే అమ్మకి గుండెల్లో బరువూ, బాధా, నొప్పి అన్నీను_నాన్నా, నేనూ చచ్చిపోతాను, అమ్మా, నన్నూ తీసుకుపో!" తల్లిమీద పడి బావురుమన్నది జాహ్నవి.

తన ప్రమేయమేమీ లేదన్నట్టుగా, వణుకుతున్న రామనాథం చేతిలోంచి జారిపోయి, భోయమని ఏడుస్తున్న జాహ్నవి ప్రక్కనుండి దొర్లుకుంటూ ఎటో పోయింది విషం మాత్రల సీసా !

హరిప్రియ

మాదిరెడ్డి సులోచన

తెల్లని మల్లెపువ్వులాంటి దుస్తులతో పాలరాతి బొమ్మలా నిల్చున్న ప్రియంవదనుచూచి 'నేను కన్నకూతురేనా, ఈ అందాల బొమ్మ' అని క్షణం యోచించింది జానకమ్మ. అదేం గమనించని కూతురు ఉత్తరం చదవటంలో లీనమయింది.

"ప్రియా! యెక్కడినుండే ఉత్తరం?"

"అక్కయ్యదగ్గరనుండి వచ్చిందమ్మా."

"అలాగా, ఏం రాసింది?" కుతూహలంగా అడిగింది.

"ఇంకేం రాస్తుంది. వాళ్ళాయన బోగోతం. ఏదో ప్రమోషన్ వచ్చిందిట. దీపావళికి నన్ను రమ్మంది. నెల రోజులు సెలవుపెట్టి తన స్వీట్ హోమ్‌ను చూడాలిట." పెదవులు బిగబట్టి నవ్వింది.

"నవ్వెందుకే? వెళ్ళరాదూ!" దాన్లో అన్నయ్యను చూచిరావచ్చు.

"పండక్కి నీదగ్గరుండకుండా, వెళ్ళమంటున్నావ్?" చిలిపిగా నవ్వింది.

"అవునే నీవు నాదగ్గర లేకపోతే హాయిగా ఉండదూ! చిన్నదానివని గారాభంచేస్తే బాగా నె గడిపెడుతున్నావ్." చిన్నబుచ్చుకుందామె.

"అంతలోనే కోపమా!" నాకు యెక్కడికీ వెళ్ళాలని లేదమ్మా.

"సరే." నిట్టూర్చిందామె.

"ప్రియంవద రామనాధం, జానకమ్మల ఆఖరు సంతానము. పెద్ద కూతురు అనసూయ పెళ్ళయి హైదరాబాదులో ఉంటుంది. తరువాతవాడు మోహన్ ఆ మధ్యే పెళ్ళి అయి వరంగల్ కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. ఆఖరుది ప్రియంవద. ఆధునిక భావాలు జీర్ణించుకుని. అనాదిగా స్త్రీకి జరుగుతున్న అన్యాయం అరికట్టాలని తాపత్రయం.

"పనిమనిషి రాకపోతే పనంతా నువ్వే చెయ్యాలా! నాన్న చేస్తేనే? నాన్నలా కేకలేస్తే మొద్దులా ఊరుకుం

టావేం ?" యెప్పుడు తల్లిని అడిగితే, నవ్వి ఊరుకునేది జానకమ్మ.

"అక్కయ్య నీకాపిసేంకాదు. పెద్ద దర్జా! తలకు నూనె రాయాలి. బూట్లకు పాలిష్ చేయాలి. గుడ్డిగుర్రంలా సోమరితనం పెంచుకోకపోతేనేం ?" బావతో వాదం వేసుకుంటే, అతనికి కోపం వచ్చినా, నవ్వేవాడు.

ఈ దర్పం యన్నాళ్ళో చూడనూ ? పెళ్ళికానియ్యి."

"ఏం చూస్తారులెద్దూ! అది పెళ్ళి చేసుకోదట." అంది అనసూయ చెల్లెలి వంక చూస్తూ.

"అదంతా ఇప్పటిమాటలే అనూ. జడలు తిరిగిన ఆడారు జోడు దొరికితే పోలేరూ...."

"చూద్దువుగాని. ఆశు కవిత్వం అపండి." తీక్షణంగా చూచింది.

"చూద్దువుగాని ఒళ్లంతా స్వార్థం నింపుకున్న పురుషుల్ని పెళ్ళాడతానేమో...."

"అయితే ప్రనే పెళ్ళాడు, గుడ్ గాళ్! ఆడది అరుపుంటే పోనీలే రేడియో వింటున్నామనుకుందామని మొగాడు కాబట్టి ఊరుకుంటున్నాడు. ఆడది మొగుడుగావస్తే, పిగపట్ల భాగోతమే...."

"చాల్లెండి. మీ మొగవారి గొప్పలు ఏం నాకు చెప్పొద్దు." అలాంటి వాదనలు విన్నప్పుడు దీని పెళ్ళి యెలా చేస్తానురా బాబూ అనుకుని పుట్టెడు దిగులుపడ్డాడు రామనాథం.

కాలేజి కుర్రాళ్ళను చూస్తే మంట. వారితో యెప్పుడు చిరచిరలాడుతూనే ఉండేది. 'అందమైన బొమ్మకు రాతి హృదయం పెట్టావేం బ్రహ్మయ్యా!' అని కుర్రాళ్ళు వాపోయారు. కాని కవిత్వము ఆరాధన వెల్లడించిన యువ తెలుగు లెక్చరరు, ఏమయిందో గాని కన్యకాదిది కోడెత్రాచు అంటూ తన డైరీలో రాసుకున్నాడంటారు. స్నేహితురాళ్ళు పురుష ద్వేషిని అని పేరుపెట్టుకున్నారు. యెవరిని లెక్కచేయక ఎమ్ ఏ. డిగ్రీ పుచ్చుకుంది. ఆయేడు పెళ్ళి చేద్దామనుకున్న తల్లిదండ్రులకు ఖచ్చితంగా తన అభిప్రాయము చెప్పింది. తన వివాహ ప్రసక్తితెస్తే శాంతినికేతన్ వెళ్ళిపోతానని. మంచో, చెడో కళ్ళెదుట ఉంటుందని కిమ్మనలేదు. లెక్చరరుగా ఉద్యోగంలో చేరింది. కూతుర్ని ఏమనలేక కొడుక్కి పెళ్ళి చేశారు. నాల్గు రోజులు మామూలుగా గడిచిపోయాయి. ఒంటరితనము, ఒకే రకమైన కార్యక్రమాలతో విసిగిపోయింది. తల్లి దినమంతా పనిచేసి అలసటగా పడుకుంటుంది. పుస్తకాలు చదివి, చదివి విసుగెత్తిపోయింది.

"అమ్మా! అన్నయ్యదగ్గరకు వెళ్తానే." అన్నది.

"నీ యిష్టం. వెళ్ళమంటే వెళ్తావా? ఉండమంటే మానుతావా ?"

"పోమ్మా విఘూరము." ముద్దుగా నవ్వింది. ఈ ముద్దరాలి అందం వృధాగా పోతుందని ఆమె బాధ.

గారాల కూతురు కోరటం ఏమి, నిమిషాలమీద ప్రయాణానికి ఏర్పాట్లు జరిగాయి. మోహన్‌కు టెలిగ్రామ్ యిచ్చారు. బండి యెక్కించి జాలిగా చూచారు తల్లిదండ్రులు.

"అర్ధరాత్రి ప్రయాణం యెలా వెళ్తావో!"

"నేనేం చిన్నపిల్లనా? వీలుంటే అక్కయ్యదగ్గరకు వెళ్తాను."

"వీలెందుకులేదు. నీ మనసుండాలే కాని,"

"అలాగ వెళ్తాను సరా." నవ్వుతూ చెయ్యి ఊపింది. బండి బెజవాడ వదిలి వరంగల్ చేరుకునేసరికి రాత్రి ఒంటిగంటన్నర అయింది.

"ఇదిగో ప్రియా...." దూరంగా చెయ్యూపుతూ వస్తున్నాడు మోహన్.

"అన్నయ్యా." దిగింది. ఇద్దరూ స్టేషన్ బయటికి వచ్చారు. అకస్మాత్తుగా ఏదో గుర్తుకు వచ్చింది.

"వదినేది అన్నయ్యా?"

"ఇంటిదగ్గరే ఉందమ్మా."

"ఓహో! బురఖా కాబోలు" వెక్కిరించింది.

"బురఖాకాదు ఏంకాదు. తనకీ మధ్య ఒంట్లో బావుండటములేదు. చల్లగా ఉంది గాలి."

"నాకు తెలియదూ! భార్య అనేది బానిస కాబట్టి ఇంట్లో పడివుండాలి. యెందుకురా డిగ్రీలు కాల్చివేయటానికి." ఇదివరకులా ఊరుకోలేదు మోహన్.

"సరే. మీవదినను నా గురించి అడిగి, మరీ కాల్చేద్దూ." ఇద్దరు ఇల్లు చేరినారు.

"బావున్నారా వదినా!" ఆప్యాయంగా ఆదబడుచు చేయి పట్టుకుంది రాధిక. ప్రియంవద కన్నా చిన్నదే వయసులో.

"రాధీ! అర్జెంటుగా నాకో క్యారెక్టరు సర్టిఫికెట్.... అంటే మొగాడినై యుండి ఏమేమి బాధిస్తున్నానో, సుఖ పెడుతున్నానో రాసి మా చెల్లెలికివ్వు. లేకుంటే నా డిగ్రీలు పోతాయి." "యెగిరి పోతాయా?" అందరూ నవ్వారు.

"నిజంగా. నీవు యెలా పిలవుతున్నావ్ రాధికా! అమ్మా, నాన్నా జ్ఞాపకం వస్తారు కదూ. అలాంటప్పుడు ఆడవాళ్ళు యెప్పుడు పుట్టింటిని తలుచుకుంటారని అన్నయ్య కసురుకుంటారుకదూ.... సారి వదినా అనాలి కాబోలు."

"పరవాలేదు. మనము పేర్లతో పిలుచుకోవచ్చు. మీ అన్నయ్య చాలా మెత్తనివారు.... అమ్మో ఈ పూట పొగిడేస్తే రేపు నెత్తికెక్కుతారు. తరువాత చెప్తాను." కొంటెగా భర్త వంక చూచింది.



"మీసదిన తల నెత్తిని నౌబహార్ పహాడ్ అయికుందిలా ఉంది కాస్త హార్లిక్స్ కలిసి మాకిస్తే ధన్యులము."

"కాస్తేం కర్మ కప్పు నిండా యిస్తాను. ముగ్గురు హార్లిక్స్ తాగి పడుకున్నారు. రాధిక ప్రియ మంచంలో చోటుచేసుకుంది. మోహన్ వాలుకుర్చీలో పడుకున్నాడు. కబుర్లు కంటేలేదు ప్రియంపద అన్నకు బుద్ధిచెప్పాలి, వీలయితే స్త్రీ స్వాతం

క్రమము గురించి, అన్యాయము గురించి ఓలెక్చర్ యివ్వాలనుకుంది. అలాంటి అవకాశమే రా లే దు. ఒకరినొకరు మన్నిస్తూ, ఒకరు కో పం గా ఉన్న ప్పుడు రెండోవారు నవ్విస్తూ చాలా ఆనందంగా గడిచి పోతుంది. తనను మభ్యపెట్టటానికి నటిస్తున్నా రే మో అనుకుంది. ఆరాత్రి మంచి నీ ళ్ళు తెచ్చుకుందామని పోతుంటే రాధమ్మ గొంతువినిపిస్తుంది. "ఇంకా. పదిరూ పాయలు పనిమనిషికిచ్చాను." లెక్కలు చెబుతుంది. "నాకెందుకు రాదీ. ఫైనాన్స్. మినిష్టరీ యిచ్చాము చేతులు దులుపుకున్నాం." పరిహాసంగా నవ్వాడు.

"డెఫిషిట్ బడ్జెట్ ఫైనాన్స్ మిని ష్టరి పర్గలేదే సార్."

"బ్యాంక్ నుండి ఫారన్ ఏయిడ్ గ్రాంట్ చేస్తాం." ఇద్దరూ నవ్వు కున్నారు. ఆక్షణంలో తనకేదో వెల్తి అనిపించింది. ఆలోచిస్తూ అలస్యంగా నిదురబోయింది. యెనిమిది దాటాక పనిమనిషి తచ్చిలేపితే లేచింది.

"రాధమ్మగారు పదిపోయా రమ్మా." చంగున లేచి బయటికి వచ్చింది. తలుపు ఆసరాగా చేసుకుని లేస్తుంది రాధిక. ప్రియ చేయూత యిచ్చి లేపుకుని వచ్చింది.

"అన్నయ్య యెక్కడికి వెళ్ళారు వదినా!"

"అందరూ కలిసి ఏదో పిక్నిక్ ప్రోగ్రామ్ వేసుకుంటున్నారట. వాళ్ళ ప్రిన్సిపాల్ దగ్గరకు వెళ్ళారు."

"నిన్నీ స్థితిలో వదిలి యెలా వెళ్లాడు?" కోపంగా చూచింది.

"అతను వెళ్ళేటప్పుడు బావున్నాను వదినా."

"అలా నిన్ను నీవు మభ్య పెట్టుకో. బావుండ లేదని చెబితే అత నెలాగు ఆగిపోడని తెలుసుగా." కరు వుగా అనేసి, గబ, గబ అదే వీధిలో ఉన్న డాక్టరుగారిని పిలుచుకు వచ్చింది. మోహన్ దగ్గరకు పనిమనిషిని తరి మింది. అతను రాధని పరీక్ష చేశాడు. చిరునవ్వుతో ప్రియ వంక చూచాడు.

"ఆమె గర్భిణిగా ఉంది. జనరల్ వీక్నెస్ తప్ప మరేం లేదు. ఫ్రూట్ జ్యూస్ ఇస్తూ వుండండి. ఈ మందులు కూడా వాడండి." ఏదో చీటీ రాసి చ్చాడు.

"థాంక్స్" అతని సాగనంపి వచ్చే సరికి రాధ తలదిండులో ముఖం దాచు కుంది. "దొంగా చెప్పలేదేం?" కిత. కితలు పెట్టింది. ప్రక్కింటి కుర్రాడిని పంపి పళ్లు తెప్పించి. రసము తీసి యిచ్చింది. బాగున్నాను లేస్తానన్నా. కాదు విశ్రాంతి తీసుకోమని వంటింట్లో దూరింది.

"అమ్మా! అక్కడ నుండి అయ్య గారెటో వెళ్లారమ్మా." పనిమనిషి వార్త మోసు కొచ్చింది.

"నీవల్లే వాడిలా తయారయ్యాడు. ఇంత నిర్లక్ష్యమా!"

"వారికి నాఒంట్లో బావుందని సంగతేం తెలుసు? అపార్థం చేసుకుంటున్నారు వదినా."

"లేదు రాధా! అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాను. స్త్రీ యెందుకింత బేల అవుతుంది. మొగవాడికి అధికారం అంత గడుతుంది?"

"మీరు యెంతసేపు. స్త్రీ. స్త్రీకేదో అన్యాయము జరుగుతుందని అనుకోక పోతే, అన్నికోణాలనుండి. జీవితాన్ని పరిశీలించకూడదూ."


"అంతగా నువ్వు పరిశీలించిందేమిటో? అనాదినుండి జరుగుతున్న కఠిన సత్యము. సీతనంత కష్టపెట్టిన రాముడు ఎవతార పురుషుడా, అంతా పురుషుల ఆధిక్యతను చాటుకునే గ్రంథము పుణ్య గ్రంథం అయిందా? అలాంటి చెత్త అంతా చదివి పాడవుతున్నారు...."

"వదినా!" ఈసారి రాధిక గొంతు తీక్షణంగా ఉంది. "మిడి, మిడి జ్ఞానముతో గ్రంథాలను విమర్శించుట ప్రగతిలో ప్రయాణించటం అనుకుంటే అది మూర్ఖత్వమే అవుతుంది. మంచి చెడు రెండూ ఉన్నాయి. మంచిని మన జీవితాలకు ఆదర్శంగా తీసుకోమన్నారు. చెడుకు చివరకు చివరకు కలిగే నష్టమేమిటో వివరించావు, సీతపై జాలేనా? రాముడు అడవులకు పోవటానికి కారణము కైకకాదూ! ప్రశాంతంగా గడిపే వనవాసాన్ని దుఃఖమయము చేసింది సీతకాదూ! సీతే మాయలేడిని కోరకుంటే అంత ప్రమాదం సంభవించేదా! మాయలేడి అరుపులు విని భర్త శక్తి సామర్థ్యాలు మరిచి మరిదిని పంపి. గొడవ తెచ్చి పెట్టుకోలేదూ! అలా లోతుగా ఆలోచిస్తే చాలా ఉంది."

"అయితే.... అయితే మొగవారి. మోసాలను, పేకాట వ్యాపకాన్ని అన్నిటిని సమర్థిస్తావన్నమాట."

"సమర్థించటంలేదు. వాస్తవం చెబుతున్నాను. మాకు డిగ్రీలున్నాయని విప్లవాత్మక భావాలతో జీవితాలను పాడుచేసుకోవద్దు. పురుషుడు దినమంతా ఆఫీసులలో, బయట నానా గడ్డి తిని. తెచ్చే జీతం పెళ్ళాం చేతిలో పోస్తాడు. ప్రతిగా చల్లని చిరునవ్వు. సేద తీర్చుకోవటానికి అవకాశం కోరుకుంటాడు. అది కూడా వద్దు, మేము మీకు సమానం, అంటే ఆ జీవితం నరకమే అవుతుంది. పేకాటలో సంసారాలు నాశనం చేసే మొగవారు, చీరల సర్దాలలో స్టీలు పాత్రల, కొత్త సినిమాల మోజులలో సంసారాలు గుల్లచేసే ఆడవారు ఉన్నారు".

"అదొక్కటేనా? స్త్రీని పిల్లలు కనే యంత్రంలా వాడుకోవటంలేదూ! స్వేఛ్ఛా, స్వాతంత్రాలు అరికట్టటంలేదు. పై చదువులు చదివిస్తున్నారా? చదివితే తమకు చిన్నతనం అనుకోవటంలేదూ?" చిన్నగా నవ్వి. లేచి దిండు ఆధారంతో కూర్చుంది రాధ "వదినా ఒక విషయం చెప్పండి మీ



చదువు ఆపాలని అత్తయ్య ప్రయత్నించారా, మామగారా ?"

"యెందుకా సందేహం ! అమ్మే వద్దన్నది ?"

"మరి ? స్త్రీయే, స్త్రీ ఉన్నతిని అరికడుతుందన్నమాట. ప్రతి ఇంటా అదే జరుగుతుంది. స్వేచ్ఛ అంటే యెలాంటిది. నేటి ఆధునిక స్త్రీల గోల యెక్కడా అంటే. అన్నయ్య అర్ధరాత్రి వరకు తిరిగితే తప్పు లేదు ! మేం తిరిగితే ఆటంకమెందుకని అంతేనా ! 'పకృతి మనకో మహత్తరమైన వరం ప్రసాదించింది. స్వేచ్ఛగా తిరిగిన పురుషుడుకి యెలాంటి ముద్రా పడదు. అదే స్త్రీ కి స్వేచ్ఛా సంభోగానికి ఫలితము కనిపిస్తుంది. అందుకే కొంత స్వేచ్ఛను అరికట్టారు. వివాహానికి పూర్వమే మనకందరకు తెలుసు, కాపరం చేస్తే పిల్లలు పుడుతారని. అలాంటప్పుడు, పెళ్ళి కా లేదని బాధపడతాము, యంత్రాలమా. పెళ్ళి వద్దూ పిల్లలూ వద్దూ అని అనరేం స్త్రీలు. ఒకవేళ పిల్లలు పుట్టడం ఆలస్యమయితే పురుషుడికంటే స్త్రీయే యెక్కువ బాధపడుతుందేమిటి ? ...." యింకా వాదించబోయింది. కాని ప్రియముఖం కందగడ్డలా తయారవటంతో ఆపేసింది

"ఆపారేం ? కానివ్వండి. ఈ రోజు అన్నయ్య మీకు మొగవాళ్ళందరిని కూడగట్టుకుని సన్మానం ఏర్పాటు చేస్తాడు."

"అంత విశాల హృదయమున్నది వారికే. మరి మనము అలాంటివన్నీ చేయలేం. నా ఉద్దేశం కూడా వినండి. సంసారానికి స్త్రీ పురుషులు చక్రాల వంటి వారు, ఒకరి బలహీనతలను ఒకరు అర్థం చేసుకుని, ఒకరి సహృదయానికి ఒకరు అంజలులు అర్పిస్తూ గడిపిన నాడే, మనము సుఖిస్తాము, అంతేగాని మొగాడు ఏమే అన్నాడని ఏరా అనలేము. భర్త అనేవాడు వయసులో పెద్దవాడన్న గౌరవముంచినా నయమే." ప్రియంవద ఆలోచనలో పడింది. తనకంటే అన్నింటిలో చిన్నదనుకున్న రాధ తన నోరు మూసి వేసింది. తన వాదంలో యెక్కడో బలహీనత ఉంది.

"కోపము వచ్చిందా వదినా !"

"లేదు ..."

"ఏమిటి రాధా అంత అర్జెంటు ? మనిషిని పంపావట ?" హడావుడిగా వచ్చాడు మోహన్. "ఇద్దరు తగవు వేసుకోలేదు కదా, అలా కూర్చున్నారేం ?"

"ఏంలేదు అన్నయ్యా. వదిన మొగ మహారాజులను పొగుడుతుంటే వింటున్నాను. బైదిబై కంగ్రాచులేషన్స్" అన్నది.

"ఎందుకూ ?" అర్థంగాక, సిగ్గుగా తలవంచిన భార్యవంక, ఇటు చెల్లెలి వంక చూస్తూ.

"మీ ఆవిడ వంశోద్ధారకుడిని ఇవ్వబోతుంది. మోహన్ కళ్ళు కాంతిపంతమవుట చూచింది ప్రియ. తాను పానకంలో పుడకలా అక్కడ లేకుంటే పాపం, భార్య పాదాలు ఒత్తేవాడేనేమో అనుకుంది కసిగా.

"అంతేనా. ప్రియా ఒక కప్పు కాఫీ ఇవ్వవూ ?" ప్రాధేయపడినాడు. ప్రియంవద అటు వెళ్ళగానే, ఇటు రాధను తన బాహువుల్లో బంధించాడు. ఆప్యాయంగా ముఖమంతా స్పృశించాడు.

ఎందుకో అక్కడ ఉండాలనిపించలేదు. తనను తాను కంట్రోల్ చేసుకోవాలని చేసిన ప్రయత్నం వృథా అయింది.

"అన్నయ్యా ! నేనీ రాత్రిబండిలో అక్కయ్య దగ్గర కెళ్ళిపోతాను."

"అదేమిటి చెల్లాయ్ ! అప్పుడేనా, నెలరోజులు సెలవు పెట్టానన్నావుగా ? మరో వారం అయ్యాక వెళ్దువుగాని."

"వద్దన్నయ్యా. నేను వెళ్ళాల్సిందే" ఆమె ఒకరు చెబితే వినేరకం కాదని తెలుసుకున్నాడు, తలాడించి వెళ్ళిపోయాడు. తను అన్న మాటలకు కోపంగాని వచ్చిందేమోనని తనలాంటివి మనసులో పెట్టుకోకూడదు. ఓ నిశ్చయానికి వచ్చింది ఓ కాశ్మీరు

పిల్కు చీర, జాకెట్టు గుడ్డ తెప్పించి బహుమతి యిచ్చింది. బావకు టెలిగ్రామ్ యిచ్చారు.

ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో కూర్చుంది. తన చుట్టూవున్న ప్రయాణీకుల్ని గమనించింది. ఒకవైపు ఒక అయ్యంగార్ కుటుంబం కూర్చుంది. మరోవైపు ఒకతను ముసుగుబెట్టి హాయిగా నిదురబోతున్నాడు. నెమ్మదిగా, తను చేసింది నిజమా అని ఆలోచించింది. అన్న వదినలమీద అలక సాగించిందా! పాపం రాధ బాధపడిందేమో! ఆలోచించగా రాధ చెప్పిన విషయం నిజమేమో అనిపించింది. దానికి సాక్ష్యం అన్నట్టు అరవాయన పిల్లలను తనే నిదురపుచ్చుతూ, భార్యకు నిద్రాభంగం కలుగనివ్వటంలేదు. ఆలోచిస్తుండగానే యెదురు సీటులో పడుకున్నతను ఆవులిస్తూ లేవబోయాడు. అతని కాలు ప్రియంవదకి తగిలింది. ఆమె అతని వంక కొరకొర చూచింది.

"సారీ!" నిర్లక్ష్యంగా అనేసి బాత్‌రూమ్‌వైపు వెళ్ళిపోయాడు. కోపంతో హుంకరించింది. నిదుర రాకపోయినా బెర్త్‌మీద పడుకుంది. అతనువచ్చి చిదంబరంగా, సిగరెట్ కాలుస్తూ పడుకున్నాడు. అతనివంక పరీక్షగా చూచింది. అందగాడు కాకపోయినా, మొగసిరి ఉట్టిపడుతూ ఆకర్షణీయంగా ఉన్నాడు. ప్రియంవద కళ్ళకుమాత్రం రాక్షసుడులా కనిపించాడు.

"ఛీ! మేనర్స్ లేకపోతే సరి. నో స్మోకింగ్ అని బోర్డు యెందుకు పెట్టారు."

అతను ఇటు తిరిగి కళ్లెగరేస్తూ నవ్వేడు.

"మేడమ్! చూడబోతే వంతులమ్మలా ఉన్నారు. మేనర్స్ పిల్లలకి నేర్పండి" అనేశాడు. మింగేసేలా చూచి ముఖం ప్రక్కకు తిప్పుకుంది. బండి భువనగిరిలో ఆగింది. తలుపు తీసుకుని బిలబిలమంటూ ఓ పాతికమంది యెక్కేసేరు.

"ఇది ఫస్ట్‌క్లాసు రిజర్వ్ కంపార్ట్‌మెంటు" అంది. వారదేం గమనించలేదు.

"ఏమ్మో! ఇది నీ తాతగారిల్లా, మొగుడికో సీటు, పెళ్ళానికో సీటులే అవతల కూర్చో." ప్రియ తల చివ్వున యెత్తింది. అవతల సీటుమీదున్న యువకుడు తనకేం పట్టనట్టు పుస్తకం లోకి చూస్తున్నాడు.

"నేను లేవను. గార్డును పిలిచి రిపోర్టు యివ్వండి.

"యహా! గసింత జరుగు." ఆమె ప్రమేయం లేకుండానే నెడుతూ కూర్చున్నాడు. కూర్చున్న మనిషిని యాగి చేస్తున్నవారు అటు పడుకున్న మొగమనిషిని ఏం అనరేం! అతను లేచి కూర్చున్నాడు. ఒల్లు విరుచుకున్నాడు.

"మీకు అభ్యంతరం లేకపోతే ఇక్కడ కూర్చోవచ్చు"

"నో థాంక్స్." అతనేం మాట్లాడక మళ్ళీ పుస్తకం తీశాడు. ప్రక్కన కూర్చున్న అతను జోగ సాగేడు. ఉండి, ఉండి ప్రియ తలకు తలేసి కొడుతున్నాడు. లాభంలేదని యెదురు సీట్లోకి వెళ్ళి కూర్చుంది. అతను తలెత్తి చిన్నగా నవ్వాడు. పుండుకు కారం రాచినట్టు ఫీలయింది. మూతి ముడుచుకుని కూర్చుంది. కళ్ళు మూసుకుపోతున్నాయి.

"ఏమండీ! .... ప్లీజ్ లేవండి." కళ్ళు నులుపుకుని చూచింది. పాపం హాయిగా అతని బెడ్ పై నిదుర పోతుంది. స్టేషన్ సమీపిస్తున్నట్టుంది. అందరూ తలుపుదగ్గర గుమిగూడినారు.

"సారీ " లేచి వస్తువులు సర్దుకుంది. ట్రైన్ ఆగింది. అందరూ దిగాక తొంగి చూచింది. పెట్టెలన్నీ వెతుకుతూ బావ కనిపించాడు.

"బావగారూ! యిక్కడ" అతను త్వరగా వచ్చి సామాన్లు అందుకున్నాడు.

"నువ్విక్కడే ఉండమ్మా. ఈ బండికే నా స్నేహితుడు వస్తున్నాడు. అతన్ని చూచి వస్తాను." బావ రెండడుగులు వేశాడో లేదో. "హల్లో

మూర్తీ...." ఇంతవరకు ట్రైనులో ప్రయాణం చేసిన యువకుడు మూర్తి భుజాలు తట్టాడు.

"వచ్చావుట్రా హరీ!" ఆనందంతో కౌగిలించుకున్నంత పని చేశాడు.

"ఈవిడ నామరదలురా అనసూయ చెల్లెలు."

"ఐసీ! నమస్తే...." ప్రతి నమస్కారం చేసింది. అందరూ బయటికి వచ్చారు.

"ఏం బావా! ఇంకా నీ డొక్కు కారేనా?"

"కాలం యెప్పుడూ ఒకేలా ఉండదు మరదలా." అని దూరంగా నిలిపిన కొత్త కారు తెచ్చాడు.

"మొత్తంమీద ఆడబుద్ధి చూపారు" హరి చిన్నగా నవ్వాడు.

"అంటే?"

"అక్కగారి యోగక్షేమాలకంటే బావగారి కారు మీకు అభిమానమయిందన్నమాట ...." నిజంగానే తన మతిమరుపుకు తిట్టుకుంది. ముందటి సీట్లో యిద్దరు మొగాళ్ళు కూర్చున్నారు. వెనక సీట్లో తను కూర్చుంది.

"అనూ, పిల్లలు బావున్నారా? ముఖ్యంగా అనసూయ చేతివంటలు రుచి చూడాలని వచ్చానురా."

"థాంక్స్. ఆ మాట ఆవిడ దగ్గర నేవ్." ఇరువురూ గల గల నవ్వుకున్నారు. పరాయి మగాడు తన భారవనంత చనువుగా సంబోధిస్తుంటే బ్యాకేం కోపం, అసూయ లేవా? బావగారు అమ్మా నాన్నల క్షేమం అడిగాడు.

"విథ్ యువర్ పర్మిషన్ . " సిగరెట్ తీశాడు.

"ఏరా పెళ్ళి పెటాకులు లేకుండా యెన్నాళ్ళు యిలా తిరుగుతావ్?" ఈ సారి మూర్తి గంభీరంగా అడిగాడు.

"ఆ విషయం వదలివేయి. అన్నయ్యను చూస్తే ఈ జన్మలో కాదు కదా మరో జన్మలో కూడా ఆడదాని గాలి భరించాడనిపిస్తుందిరా" అతను గంభీరంగానే చెబుతూ వెలిగించిన సిగరెట్టు బయటికి పారవేశాడు. మూర్తి టాపిక్ మార్చాడు. కారు ఆగుతుండగానే అనసూయ యెదురు వచ్చి చెల్లెలిని వాటేసుకుంది. పిల్లలు పిన్నిని చుట్టారు.

"హరీ!" చెల్లెలని వదిలి బాధగా చూచింది అనసూయ. "ఎంత మారిపోయావు!" ఆమె కళ్ళు నీటితో నిండాయి.

"నీ అభిమానం అలాంటిది అనూ! వయసు పెరుగుతుందా తరుగుతుందా?" అతను నవ్వి లోపలికి వచ్చాడు. అందరూ ఇంట్లోకి వచ్చారు. మొగవారిద్దరూ మాటల్లో తేలిపోతున్నారు. అక్కా, చెల్లెలు బంధువులను గూర్చి మాట్లాడుకుంటున్నారు. అన

సూయ కాఫీ కలుపసాగింది.

"అక్కా! అతనెవరే! పాపం దుక్కలా ఉన్న మొగాయిన్ని చూసి కంట తడిపెట్టావేమిటి?"

"నీకు తెలియదు ప్రియా! అతను యెంత అందంగా చలాకీగా వుండే వాడని. అన్న పెళ్ళని తెలిసి యెంత సంబరపడిపోయాడో. రెండు నెలలు కాపరం చేసిన వదిన, ప్రత్యక్ష నరకం చూసి విడాకుల కోసం దావా వేసింది. ఆ అవమానం భరించలేక మతి చలించింది. అతన్ని పసి వాడిని సాకినట్టు సాకుతున్నాడు. ఏ దేవతలు కరుణించారో, ఇలా వచ్చాడు. ఆఫీసు తప్పితే మరో చోటికే వెళ్ళడు.

"అతని అన్నగారి తప్పే వుందా చ్చుగా"

"ఉందొచ్చు" అన్నది. చెల్లెలితో వాదిస్తే హరి యెక్కడ వింటాడో, అతను వాదంలోకి దిగితే కష్టమని కాఫీ తీసుకుని బయటకు వెళ్ళింది. వారం రోజులు ఉత్సాహంగా గడిచాయి. అక్కకు జరిగే అన్యాయం చూసి బావను చివాట్లేసే తరుణ మెప్పుడూ రాలేదు. హరి రెండు మూడు రోజులు అనంతగిరి శానిటోరియమ్‌కు వెళ్ళి డాక్టరు స్నేహితునితో గడిపి వచ్చాడు.

అర్థరాత్రి మెలుకువ వచ్చింది. బాత్‌రూమ్‌కెళ్తూ, హాల్లోకి తొంగి చూచింది కిటికీ దగ్గర కూర్చున్న ఆకారం చీకట్లో కనిపించింది. పవిత్రమైన సిగరెట్టు వాసన వేస్తుంది. దగ్గరకొచ్చే టప్పుడు పరీక్షగా చూసింది. అతను హరి అని తెలిసిపోయింది. "పిచ్చి మానవుడు. చీకట్లో ఏం చూస్తున్నాడో" అనుకుంది. ఇంతలో అన సూయ లేచి రావటంతో వెనక్కు తప్పుకుంది.

"హరి!" మృదువుగా పిలిచింది. రాత్రి అంతా ఇలా కూర్చుంటే ఆరోగ్యం పాడవదూ?"

"నువ్వు నిదురపోలేదా? ఏమిటో అను యెక్కడికయినా పారిపోదాం అనిపిస్తుంది."

"గొప్ప పనే. మూర్తిగారి ని లేపనా?" ఆమె మాటకు జవాబు ఇవ్వకనే లేచి తన కేర్పాటు చేసిన గదిలోకి వెళ్ళిపోయాడు. ఆ తరువాత ప్రియ చాలాసేపు ఆలోచిస్తూ వుండి పోయింది. పురుషుడు వల్ల స్త్రీ యే బాధలకు గురి అవుతుందని తెలుసు గాని, స్త్రీ వల్ల పురుషుడు బాధపడటం మొదటిసారి చూచింది. రాధ మాటలు గుర్తుకువచ్చి నవ్వింది.

అక్కకు సాయంచేస్తూ, పిల్లలకు మొగవారికి కావల్సినవి అందిస్తుంటే అతనితో కాస్త ముభావం వదిలి మాట్లాడకల్గుతుంది. కాఫీ అందించినా, నెయ్యి వడ్డించినా 'థాంక్స్' అంటాడే తప్ప కళ్ళెత్తి సూటిగా ప్రియవంక చూడడు, అది చాలా అవమానకరంగా భావించింది.

హరి స్త్రీలనుగూర్చి ఆలోచించ టం మానుకుని చాలా రోజులు అయింది. చక్కని శిల్పంలా కన్పించే ప్రియనుగూర్చి ఆలోచించ కుండా వుండలేకపోతున్నాడు. ఇప్పు డతనికో క్రొత్త సమస్య యెదు రయింది. మూర్తి దంపతులకు, పిల్ల లకు బట్టలుకొని పండుగనాడు బహు మతి యివ్వాలనుకున్నాడు ప్రియంవద కిస్తే ఏమనుకుంటుందో! ఇవ్వకపోతే అవమానంగా భావిస్తే! సిగరెట్ వెలి గించాడు.

కాఫీ తెచ్చి బల్లమీద పెట్టింది ప్రియ.

"థాంక్స్ ఇప్పుడే అనుకుంటు న్నాను ఓ కప్పు వేడి కాఫీ కావా లని...."

"మీకు మేనర్స్, ఇంగ్లీషువచ్చని తెలుసుగాని ఆ థాంక్స్ దాచుకోండి." చరచరా బయటికి వచ్చింది. చిన్నగా నవ్వుకున్నాడు. మరురోజు ఫల హారం అందిస్తూ, కొరకొర చూచింది.

"ఆడదంటే ఆట వస్తువా? అలా కళ్ళు పెద్దవిచేసి చూస్తారేం?"

"మరీ బావుంది! మీరు నావంక చూస్తున్నారనే, నేను యెటుగా ఊహించుకుని మాటలు మిగలటం అంత మంచిదికాదు." ఇంత సూటిగా తనను విమర్శించినవారెవరూ లేరు. ఆ రోజంతా అతను కళ్ళెత్తి చూడ లేదు. అదో బాధగా ఉంది. ఆ సాయం త్రం అందరూ కలిసి రవీంద్ర భార తిలో కుమారి శ్రీలత ప్రోగ్రామ్ వుంటే వెళ్లారు. హాలు కిటకిటలాడు తోంది. తలా ఒకచోట సీట్లు దొరి కాయి. హరి నాలుగు కుర్చీల కవతల ప్రియంవద కూర్చుంది. "పాపం నూతన దంపతుల్లా వున్నారు రా. లేవండి పాపం. రండి" వాళ్ళు యిటు మార్చుకుని, హరికి ప్రియప్రక్కన సీటు యిచ్చారు. ఆమె వచ్చని ముఖం టమోటో పండు రంగుకు రావటం హరి గమనించాడు. ఆమె ప్రక్కన కూర్చున్నాడు. అతను డాన్స్ చూస్తున్నాడు. ప్రియ అతన్ని చూస్తుంది. సంపూర్ణ పురుషత్వం నింపుకుని ప్రక్కన కూర్చున్న హరిని చూస్తుంటే, యెంత కష్టతరమైనా సరే వివాహం చేసుకోవాలనిపించింది. తీవిగా ఒక ప్రక్కకు ఒరిగిన అతని విశాల వక్షస్థలంలో విశ్రమించాలని పించింది. ఈ రోజులలో నాట్యతారలు చాలా పొదుపుగా బట్టలు వాడుతారు. అలా నాట్యం జరుగుతుండగా, యెవరో లైట్స్ ఆఫ్ చేశారు. అప్ప టికే నాట్యతార అంగాలను శల్య పరీక్ష చేస్తున్న యువకుడు మైమరచి చీకటేకదా అని ప్రియ భుజాలను చుట్టాడు. అరవబోయి లేచింది. అప్పటికే లేచినిల్చున్న హరిపైపు తూలిపోయింది. అతను పడిపోకుండా పట్టుకున్నాడు.

"భయపడ్డారా?" మృదువుగా అడిగాడు.

అతని స్పర్శలోని మధురిమను అనుభవిస్తూ, నిలువలేనట్టు అతని చేతుల్లో వాలిపోయింది.

"నే నిక్కడే ఉన్నాను భయం దేనికి కూర్చోండి." కుర్చీలో కూర్చో బెట్టాడు. మైకం వదలిపోయింది. తనేనా యింత అబల అయింది? హాల్లో కేకలు, ఈలలు వినిపించాయి. లైట్లు వెలిగాయి. ప్రక్క కుర్చీ లో కూలబడి ఆదుర్దాగా చూస్తున్న హరి కనిపించాడు.

"అది కాదండి ఈ ప్రక్కన ఉన్నాయిన పైన చెయ్యివేశాడు. చాలా భయం వేసింది."

అతని వంక చూచాడు హరి. అతనే క్షమాపణ చెప్పుకున్నాడు. మిగిలిన కాలమంతా ప్రియ మనసే నాట్యం చేసింది.

మరురోజే నరకచతుర్దశి. దినమంతా తిరిగి సాయంత్రం చేతి నిండా ప్యాకెట్లు తీసుకుని వచ్చాడు హరి. అప్పటివరకు తను తెచ్చిన బట్టలు నచ్చాయో, లేదో అని అందరికి చూపుతున్న మూర్తి తన కొట్టు కట్టిపెట్టాడు.

"ఏరా ఇంతాలస్యం?"

"మరి హైద్రాబాద్, సికింద్రబాద్ అన్నీ గాలించాను."

"నాతో చెప్పకూడదూ! యిరువురం కలిపి చేసేవాళ్ళం షాపింగ్"

"నాకు మరొకరితో కలిసి చేయటం సుతరాము గిట్టదురా." అందరికి కాఫీ కలిపింది అనసూయ పిల్లలకు చెరో ప్యాకెట్టు యిచ్చాడు. సంతోషంగా గంతులు వేశారు.

"అమ్మా! నాన్న తెచ్చిన వాటి కన్నా బాబాయి తెచ్చినవి బావున్నాయ్"

"ఆ దెలాగు తెలుసులెండి" మూర్తి నవ్వాడు. మూర్తికి, అనసూయ కిచ్చాడు, ప్యాకెట్లు. ప్రియంవద ముందుకు నెట్టి సంకోచంగా చూచాడు.



"ఇది మీకు "

"నా కెందుకు?"

"యెందుకేమిటి ప్రియా! పండుగకు స్నేహితులకు ఆత్మీయులకు బహూమతులివ్వరా ఏం?" అనసూయ అడిగింది. ప్రియ మనస్తత్వము. హరి మనసెరిగినదాయె యెలాంటి అభ్యంతరం లేకుండా ప్యాకెట్టు తీసుకుని గదిలోకి వెళ్ళిపోయింది. బావగారు తెచ్చిన చీర ఖరీదు బాగా పెట్టినారంగు అంతగా నచ్చలేదు. ఇది పట్టులా పాము కూసములా మెత్తగా ఉన్న క్యాలిసింధ్ చీర. ప్రియకిష్టమైన లేత నీలంలో తెల్లని పువ్వులు యెంతో అందంగా ఉంది. హాల్లో మూర్తి హరి గట్టిగా వాదించుకుంటున్నారు.

"నువ్వు ఇలా ఉండిపోవటం వల్ల మీ అన్నకు. అమ్మకు జరిగే మేలు ఏమిటో నాకు తెలియటంలేదు హరీ."

"మేలు జరుగదని తెలుసుగాని, నా వివాహము వల్ల కీడు మాత్రం జరుగుతుందని తెలుసు."

"అందరి స్త్రీలను ఒకేలా అంచనా వెయ్యకు."

"అంచనా నేను వెయ్యటం ఏమిటి అది నిజము." అన్నాడు విరక్తిగా. ఆ క్షణం ప్రియకు విపరీతమైన కోపం వచ్చింది. స్త్రీలను గూర్చి అతను అంత కచ్చితమైన అభిప్రాయము వెలిబుచ్చటం సహించరాని విషయం. అది తప్పని చెప్పాలనిపించింది. ఏ మూలనుండో అతని పట్ల జాలి కలిగింది. అవకాశం చేపట్టి అతని అభిప్రాయం తప్పని నిరూపిస్తే....! ఛీ ఛీ. తనేం ఆలోచిస్తుంది?

ఆ రోజు దీపావళి. అక్కా, చెల్లెళ్లు దీపాలు అలంకరించారు.

"అనసూయా! శేఖర్ యింట్లో లక్ష్మీపూజ ఉంది మరచిపోయావా?" హడావుడిగా పిల్లలను తయారుచేసింది.

"ప్రియా! నువ్వూ రారాదూ."

"యెందుకక్కా! అందరూ తలొక మాట అంటారు. నా పెళ్ళి కాకపోతే ఈ జనానికేం తొందరో!"

"బావుంది. మనం సంఘ జీవులం." నవ్వింది. "పోనీలే మాకు ఆలస్యం అయితే మూర్తి రాగానే వడ్డించవే."

"ఆ అతను అడిగితే అలాగే వడ్డిస్తాను." అన్నది నిర్లక్ష్యంగా. వారంతా వెళ్ళిపోయారు. పని కుర్రాడు బయట

● విలేఖరి (సినీమాతార రజనితో) : మీరు అతి స్వల్పకాలంలోనే అవలీలగా తారాపథాన్ని ఎలా అందుకో గలిగారు?

రజని : నేను ఒళ్ళు దాచుకోకుండా చేసిన కృషివల్ల.

పిల్లలతో చేరి ఒపాకాయలు కాలుస్తున్నాడు. కాంపౌండు గోడ కానుకుని వినోదం తిలకిస్తూంది ప్రియ. బయట నుండి వచ్చిన హరి ముగ్ధుడై ఆమె వంకే చూడసాగేడు. రవ్వల దిద్దుల కాంతి చెవులపై పడి రంగు, రంగులుగా మారి పోతుంది.

"అందమైన స్త్రీ, అపురూప లావణ్యం" అనుకున్నాడు. గేటుకు రెండోవైపు అలాగే నిల్చున్నాడు. 'అమ్మో' అన్న ఆర్తనాదం విని ఈ లోకంలోకి వచ్చాడు. పవనుని ప్రతాపానికి. కదలాడిన జ్యోతి ముద్దుగా ప్రియ కొంగు ముద్దు పెట్టుకుంది. హరికి తోచిన ఉపాయం వస్త్రాపహరణమే. ప్రాణంపోయిందే అనుకున్న ప్రియ పరికిణాలో తనను పరిరంభించు... ప్రాణం లేనట్టే తూలి పోయింది. అమెను గాఢాలింగనంతో ఆమెను లోపలికి చేర్చి మంచముపై పడుకోబెట్టాడు. నిండుగా బ్లాంకెటు కప్పాడు.

"పెద్ద మీరాక లేదనే అనుకుంటాను. భయపడ్డాను అంటేకదూ!" అవునన్నట్టు తలాడించింది.

"కాఫీ తెస్తాను ఉండండి." అతనే స్వయంగా కాఫీ తెచ్చాడు. త్రాగింది. కృతజ్ఞతాపూర్వంగా చూచింది అతని చూపులతో తపన తన చూపులను దింపించుకున్నది. అతని చెప్పలాక్కుని కూర్చున్నాడు ఒకనిముషం అతని కౌగిలిలోనున్నది ఆ అనుభూతి మరపురానిది. తలెత్తి అతని వంక చూచింది. అతను నిర్వికారంగా పేపరు చూస్తున్నాడు. మరొక్కసారి అతను బాహుల్లో ఒదిగి పోవాలన్న బలమైన కోర్కె కల్గింది.

"ఏమండి పని కుర్రాడిని పిలుస్తారా?"

"యెందుకు?" అతనిటు తిరిగాడు.

ఆమె కళ్ళలో నీళ్లు తిరగటం చూశాడు.

"ఛ. ఛ. మీరేదో గజ్జివారను కున్నాను. యింత జాలి మనసు గల వారా." మృదువుగా ఆమె కన్నీరు ఒత్తాడు. అతని చేతులు అలాగే చెంపల కాన్చుకుని కళ్లు మూసుకుంది.

"లేచి బట్టలు మార్చుకోండి." మృదువుగా తన చేతులను విడిపించుకున్నాడు. అతను బయటికి పోగానే లేచింది. చెదిరిన ముంగురులు సరి చేసుకొని, బొట్టుదిద్దుకుని హరి బహుమతిగా యిచ్చిన చీర కట్టుకుంది. అతని నవ్వులాగే ఆచీర గిలిగింతలు పెట్టసాగింది హాల్లోకి వచ్చింది సోఫాలో వెనక్కువాలి సిగరెట్టు చేత్తోపట్టుకుని ఆలోచిస్తున్న ఆ మూర్తిని దూరం చేసుకోలేననిపించింది. వెళ్ళి అతనికి మొక్కింది.

"ఇదేంపని?" సిగరెట్టు దూరంగా గిరవాటువేసి కాళ్ళు వెనక్కు లాక్కున్నాడు.

"నూతన వస్త్రాలు ధరించినప్పుడు పెద్దలకు నమస్కరించటం అల

వాటు" అతను అనాక్కే. నీలాకాశంలో తెల్లమబ్బుతునకలా మెరిసిపోయె ఆమెనే చూడసాగాడు ఆమెకు లేవాలని లేదు తన ప్రాణాన్ని కొన్ని క్షణాల క్రితమే కాపాడిన పురుషుని ముందు నమస్తము అర్పణ గావించాలని ఉంది

"ఔరా! యెంతటి ఘనుడవు! పురుషద్వేషిని అనబడే మామరదలిని పాదాక్రాంతురాలిగా చేసుకున్నావు." నవ్వుతూ మూర్తి రాగానే యిరువురు ఉలికి పడ్డారు. ప్రియ గదిలోకి పారిపోయింది.

"ఏమండీ...." వెనుకాలే అనసూయ వచ్చింది.

"ఏం లేదు అనూ! మీచెల్లెలు దీపాళిలో దీపంగా వెలుగొందాలని చేరువుగా వెళ్ళి బావగారు బహూకరించిన కొత్తచీర కట్టుకుని కంగారు పడుతూంది." హరి జవాబు చెప్పాడు. ఆమె హడావుడిగా గదిలోకి వెళ్ళిపోయింది.

"కంగ్రాచులేషన్స్‌రా." భుజము చరిచాడు.

"థాంక్స్." చిరునవ్వుతో స్వీకరించాడు. అందరూ ఆనందంగా భోజనాలు చేస్తున్నారు.

"కార్తీక మాసంలో ముహూర్తాలున్నాయేమో చూడమని మీనాన్నగారిక్కి రాయాలా మరదలా!" మూర్తి నవ్వాడు.

"ఏమిటండీ?" అర్థంకాక చూచింది ప్రియ. హరి తలలు వంచుకున్నారు.

* * *

"ప్రియా! ఎవరొచ్చారో చూడు." బయటినుండే కేకవేశాడు హరి. హరి అన్నగారి పక్క దుప్పట్లు మారుస్తున్న ప్రియ త్వరగా బయటికి వచ్చింది. హరి వెనకాలే మోహన్ వస్తున్నాడు. ఆమెముఖం ప్రసన్నంగా మారిపోయింది.

"అంతా కులాసా అన్నయ్యా. వదిన, పాప బావున్నారా" ఆశ్చర్యంగా చెల్లెలిని చూచాడు. గంభీరంగా, పెద్ద తరహాగా ఉన్నది.

"మీ చెల్లెలు మాట్లాడిస్తూంటే అలా గుడ్లు వెళ్ళబెడతావేమయ్యా బావా!" హరి భుజం చరిచాడు.

"అంతా బావున్నారమ్మా" అన్నాడు. భోజనాలు అయ్యాక తనొచ్చిన పని చెప్పాడు మోహన్ పండక్కి హరిని, భార్యను పిలుచుకుపోను వచ్చాడట. ఒక్కసారి గతించిన దీపావళి మదిలో మెదిలింది ప్రియకు. చిన్నగా నవ్వుకుంది.

"అమ్మా ప్రియం వదా!" ప్రక్క గదిలోనుండి గంభీరమైన పిలుపు వినిపించింది. ప్రియ వెళ్ళిపోయింది.

"ప్రియ నిజంగా మాయింట్లో దీపం వెలిగించిందనే చెప్పాలి బావా. అన్నయ్య మామూలుగా ఆఫీసుకు



బందీ గోద్రెజ్
నం.1లో
చేయబడింది

గోద్రెజ్ నం. 1 యొక్క మృదు మధురమైన గులాబీ పరిమళం, స్నానంచేసిన తరువాత, చాలా సేపు మీ వెనువెంట తారాడుతూ ఉంటుంది. మీ గడవంటి దాని పుష్కలమైన నురుగు మీ చర్మాన్ని లాలిస్తుంది: దానిని అధిక సౌందర్యవంతం చేస్తుంది.



గోద్రెజ్ నం.1 విస్తారమైన
మన్నిక గల సౌందర్యపు సబ్బు.

Inter Pub: G. S. No. 1/1A.

వెళ్ళి వస్తున్నా దంటే అది ఆమె చలపే స్త్రీలంతా ఒకేలా ఉండరని పాఠం నేర్పింది."

"పురుషులంతా ఒకేలా ఉండరని మీపల్ల అది నేర్చుకుందేమో!" నవ్వాడు మోహన్.

"ఏమోయ్ కులాసా?" హరి అన్నగారు పరామర్శించారు. ఆయన కంటికి మరదలో దేవత. రాత్రి పడుకుంటుండగా ప్రియ మోహన్ దగ్గరికి వచ్చింది.

"ఈసారికి నువ్వూ, వదినా అమ్మ దగ్గరకెళ్ళి పండుగ చేసుకోండి అన్నయ్యా. బావగార్ని అత్తయ్యను ఆస్థితిలో వదిలి రాలేను."

"బాపుంది, నువ్వు లేనప్పుడు పండుగ గడుపలేదా?"

"అది వేరు. నన్ను అర్థం చేసుకో." ప్రాధేయ పడింది.

"ఫరవాలేదమ్మా. నీవు సంతోషంగా ఉంటే అదే చాలు."

"మీవాళ్ళు బాధపడరా ప్రియా!"

"వెళ్ళితే మీరు బాధపడరా?" నవ్వుతూ అతని వంక చూచింది. ఆరాధనా పూర్వకంగా ఆమెను చూచాడు.

"హరీ.. ఇదిసీకు, ఈ చీర మరదలికి.... ఇది అమ్మకు." సంతోషంగా హరి అన్నగారు ప్రసాద్ ప్యాకెట్లు యెవరివి వారికిచ్చారు. అందరూ నూతన వస్త్రాలు ధరించారు.

ప్రియ అత్తగార్కి నమస్కరించి, బావగారి గదిలోకి వెళ్ళి పాదాభివందనము చేసింది.

"నిన్ను దీవించేందుకు నాదగ్గర పదజాలమే లేదమ్మా. మా యింటిని నీకాంతితో నింపావు. మాహృదయాలను నీ ప్రేమతో పవిత్రం చేశావు" ఆమె తలపై చేయివేశాడు ప్రసాద్.

"అలాఅని తప్పించుకోవద్దు బావగారు. మీదగ్గరో వరం కోరాలని."

"వెర్రితల్లీ అందరికీ అన్నీ యిచ్చే దానివి నీవమ్మా. నాదగ్గరేం ఉంది?"

"ఉన్నదే అడగనా?"

"కాదంటానా అమ్మా."

"మనసు ఎంత పవిత్రంగా ఉన్నా లోకం ఏమోఊహిస్తుంది బావగారూ. నాకు ఈయింట్లో తోడు కావాలి" ప్రసాద్ ముఖం గంభీరంగా మారిపోయింది. గదిలోకి రాబోయిన హరి గుమ్మంలోనే ఆగిపోయాడు. అతని హృదయం వేగంగా కొట్టుకుంది.

"సాహసాన్ని మన్నించండి బావగారూ...."

"సాహసం కాదమ్మా... వద్దు నాకలాంటి ఆశలేదమ్మా"

"నాకోసం...."

"నన్నెప్పుడేం అడగని ప్రియ ఇంత పదా. నా మనసుకు నచ్చచెప్పుకున్నా నాడు, నీకోర్కె మన్నించు..."

జ్యోతి

అతను ఆరాటంగా నుదురు దుద్దుకున్నాడు.

"సంతోషం" మరోసారి నమస్కరించి బయటకు వచ్చింది.

"ప్రియా...." హరి గొంతులో అనురాగం, ప్రేమ, గౌరవము అన్నీ తొణికిసలాడేయి."

"రండి...." అతని చేయిపట్టి బయటికి తీసుకుపోయింది. అతనికి యింటా బయటా అంతా వెలిగిన ప్రమిదలే కనిపించాయి.

"స్త్రీ సమాన హక్కుల పోరాటం, స్వాతంత్ర్య ఉదిలాటం యెక్కడికి పోయాయి ప్రియా?"

"హరిగారి ప్రేమలో కరి పోయాయి. ప్రకృతిలో స్త్రీ పురుషుడికి, పురుషుడివల్ల స్త్రీ కష్టాలు సుఖాలు ఉన్నాయి అది అ చేసుకుంటే బాధే లేదు. ఒకరి క లనే భూతద్దంతో చూస్తేనే సమస అన్నది. అతని భుజముపై తల అ

"నేను ధన్యుణ్ణి ప్రియా." మి మిలలాడే కళ్ళతో భార్య వంక తి చూచాడు.

●●



సీతాచంద్రిక

అత్తిపిల్లి బాలసుబ్రమణ్యం

ఐదేళ్ళ తర్వాత అదే చూడ్డం తమ్ముడ్ని. ఈ ఐదేళ్ళలో బాగా మారిపోయాడు వాడు. ఐదేళ్ళ క్రితం, స్కూల్ ఫైనల్ చదువుతూ కామోసు – సెలవుల్లో కాలం నెట్టడానికని తమ దగ్గరకి వచ్చాడు. అప్పుడు – పసితనం ఛాయలు పూర్తిగాపోయి, యవ్వనం ఛాయలు పూర్తిగా ఆవరించిన – మూర్తీభవించిన అమాయకత్వం వాడు.


ఇప్పుడు- తీర్చిదిద్దిన మీస కట్టుతో, ఉత్సాహం పొంగుతున్న కళ్లతో, ఎర్రని దృఢమైన ఆకృతిని దాల్చిన పెదాలతో, అందంగా ముఖంమీద పడే క్రాపుతో, గంభీరం, స్థిరత్వం, చిలిపితనం- ఉట్టిపడే ముఖంతో, బలంగా రూపుదిద్దుకున్న శరీరంతో- మూర్తీభవించిన నవయవ్వనంవాడు. యవ్వనం.మనుషుల నెంతలో మారుస్తుంది? గ్రాడ్యుయేటయి, అందంగా, యవ్వన ప్రకాశంతో వెలిగిపోతున్న- ఇరవై ఏళ్ళ ఆయువకుణ్ణి చూస్తుంటే- 'వీడు తన రక్తం పంచుకు పుట్టిన తమ్ముడ' నే భావం కలుగుతుంటే- విశ్వనాథం ఆపాదమస్తకమూ ఏదో తెలియని అలౌకికానందంతో చలిస్తూంది; ఏదో గర్వభావంతో మనసు ఉప్పొంగి పోతూంది.

"ఆదేవిఁటన్నయ్యా అలా చిత్తరువులా బిగిసిపోతున్నావ్? నేను, గోపాలాన్ని- నీతమ్ముణ్ణి! అప్పుడే మరిచిపోయావా?" గోపాలమే ముందుగా అతణ్ని పలకరించాడు.

"లేదురా! మరచిపోవడానికి నువ్వు పైవాడివట్రా? నిన్ను చాలా రోజులకి చూసిన ఆనందంలో అలా అయిపోయానంతే, మరేం లేదు-" అంటూ, "ఇదిగోరా, మీవదిన! నువ్వొస్తున్నావని వకటే సంబరపడి పోయిందిందాకటిదాకా!" అంటూ, "సుమా! ఏవిఁటలా బిర్రబిగిసిపోయావు? నీముద్దుల మరిదినప్పుడే మరచిపోయావా? అవునులే ఎంతైనా అయిదేళ్ళయిందికదూ నువ్వూ, నేను- వాణ్ణిచూసి-" అన్నాడు.

తనను తాను మరచిపోయి, తదేకంగా తనవేపు చూస్తున్న సుమతిని, "ఏం వదినా! బాగున్నావా? మరచిపోయినట్టున్నావ్- నన్ను, నీముద్దుల మరిదిని-" నవ్వుతూ పలకరించాడు గోపాలం.

సుమతి ఇంకా ఆశ్చర్యంలోంచి తేరుకోలేక పోతుంది. ఐదేళ్ళ క్రితం అతనిక్కడికి వచ్చినప్పుడు- అతనిలో కేవలం ఒక అమాయక బాలుణ్ణే చూసిందామె- అందుకే, నిస్సంకోచంగా, స్వయంగా, చనువుతో అతని అవసరాలన్నీ చూసేది. తలంటు పోయటం దగ్గర్నుంచి, అతను మితిమీరిన చనువు వలన అన్నం దగ్గర చంటి పిల్లాడిలా మారాం చేస్తే- బుజ్జగించి, స్వయంగా తినిపించటం వరకు- అతని పనులన్నీ స్వయంగా తానే చూసి పెట్టేది. అతనుకూడా, అంతకంటే ఆప్యాయంగా- 'వదినా, 'వదినా,' అంటూ, కన్నతల్లిని చంటి బిడ్డ వెంటనంటి వుండేట్టు- రోజంతా ఆమెతోనే కాలం గడిపేవాడు. అటువంటి చిలిపి, చిన్నారి, ముద్దుల మనిషి- ఈనాడు అందంగా, నిండుగా, మూర్తీభవించిన పురుషత్వంతో- తన ముందు ప్రత్యక్షమయేసరికి- ఏదో అనుకోని తడబాటు, ఆనందం, ఎందుకో లేశమాత్రం సిగ్గూ- ఆమెలో ఒక్కసారిగా ఆపాద మస్తకమూ వ్యాపించాయి.



తనలో కలుగుతున్న మార్పులను బలవంతంగా అణిచివేస్తూ, "బావున్నావా, గోపీ!" అంటూ నవ్వుతూ పలకరించింది. అతను తనడిగిన కుశల ప్రశ్నలకది సరియైన జవాబు కాదనికూడా ఆమెకా సమయంలో తట్టలేదు.

వాళ్ళలో కలుగుతున్న మార్పులను ఓకకంట గమనిస్తూనే, ఏమీ జరగనట్టు. "ప్రయాణం సుఖంగా జరిగిందా, గోపీ! ఉత్తరమేనా రాశావు కావు ముందుగా. స్టేషను కొచ్చేవాళ్ళం కదా!" అన్నాడు విశ్వనాథం.

"రాశానన్నయ్యా! బహుశా అందుండదేమో! రేపో, ఎల్లుండో నేనే స్వయంగా అందుకుంటాన్లే! అయినా, ఫర్వాలేదు. ప్రయాణం సుఖంగానే జరిగింది." బూట్లు విప్పుకుంటూ అన్నాడు గోపాలం.

"త్వరగా స్నానం చేసిరా, గోపీ! ఎప్పుడు తిన్నావో ఏమో, అన్నం వడ్డిస్తాను." ఆప్యాయంగా అన్నది సుమతి, అతని వేపు నిర్నిమేషంగా చూస్తూ.

"నీ ముద్దుల మఱిది వచ్చాడు. ఇక నా మాట నీకు వినటానికేనా టైముండదేమో! ఇంక నా పని." చలోక్తిగా అన్నాడు విశ్వనాథం, భార్య ముఖంలోకి చూస్తూ.

"పోండి మీరూ! రావయ్యా" అంటూ సుమతి వంటింటికేసి దారి తీసింది.

విశ్వనాథం, గోపాలం- ఒకర్నొకరు చూసుకుని నవ్వుకున్నారు

* * *

ఆ మర్నాడు వేకువజామునే గోపాలానికి తెలివొచ్చింది. ఇంకా పడుకుందామన్నా, నిద్ర 'మరి రాను పొమ్మ'ంది. మర్లాభం లేదనుకుని, పక్కమీంచి లేచి, బద్ధకంగా వళ్ళు విరుచుకున్నాడు.

బాత్‌రూమ్‌కేసి నడిచాడు ఏదో ఆలోచిస్తూ, పరధ్యానంగా -తలుపులు ఒక్కసారిగా నెట్టాడు అంతే! లోపలి దృశ్యాన్ని కంటిని వళ్ళు ఒక్కసారిగా 'ఝల్లు'మంది; రోమాలు నిక్కపొడుచుకున్నాయి; శరీరంలోని రక్తమంతా కళ్ళలోకి ఒక్కసారిగా ప్రవహించినట్టయి, కళ్లు ఎర్రగా, భారంగా తయారయ్యాయి; ఏవో అదృశ్య హస్తాలు మూకుమ్మడిగా తన శరీరమంతా కితకితలు పెట్టేస్తున్నట్లు-వళ్ళు జలదరించింది; జ్వరతీవ్రతలో నాసికారంధ్రాలు వేడి గాడ్పులతో కంపించినట్టు- అతని ముక్కురంధ్రాలు విపరీతంగా వేడెక్కి, చలించాయి; కాళ్ళ క్రింద భూమి కూరుకుపోతున్నట్లు, వున్నట్టుండి తన కాళ్ళలోని శక్తంతా క్షీణించిపోయి, నిలద్రొక్కుకోలేక- భూమ్మీద పడిపోతున్నట్టు ఫీలయ్యాడు.

అంతగా అతణ్ని కలవరపరచిన దృశ్యం- లోపల సుమతి అర్ధనగ్నంగా స్నానం చేస్తుండడం! బహుశా- ఇంత వేకువనే ఎవరూ లేవరనే ధైర్యంతో కాబోసు, నిస్సంకోచంగా, తలుపులు గడియన్నా వెయకుండా, కూనిరాగాలు తీస్తూ- 'షాంపు'తో తల రుద్దుకుంటూంది. ఒంటిమీద వున్న చాలీచాలని చీరె- ఆమె శరీరంలోని ముఖ్యావయవాలను దాచడానికి వృథా ప్రయాస పడుతూంది. నిండుగా వూదుతున్న బెలూను ఎప్పటికో ఒకప్పటికి 'ఠప్' మని పేలి తీరుతుంది- ఎంత జాగ్రత్త తీసుకున్నా! యవ్వనమూ అంతే! ఎన్ని అడ్డంకులున్నా, వాటిని తొలగించుకుని మరీ పైకి విజృంభించి తీరుతుంది. కడలి కెరటాల్లా- బుసగలు వస్తూన్న 'షాంపూ' నురుగు- ఆమె నిమ్నోన్నతాలతో పోటీ చెయ్యలేక, కృంగిపోతూంది అతుక్కుపోయినట్టున్న ఆ తడిచీరలో- ఆమె యవ్వనావయవాలు- కట్టలు త్రెంచుకుపోతున్న నదీ ప్రవాహంలా, సాగతీస్తున్న రబ్బరులా- విపరీతంగా విజృంభిస్తున్నాయ్,

ఎదుట అలికిడి విన్న సుమతి- ఒక్కసారిగా తలెత్తిచూసి, స్తంభించిపోయింది, ఒక్క క్షణం నోటమాట పలకలేదామెకు. తన కంగారునుండి తేరుకుని, తేరిపార చూసేసరికి-తప్పు చేసిన వాడిలా నడచిపోతున్న గోపాలం కన్పించాడు. లజ్జతో వడలంతా కంపించినట్టయింది. ఊడిపోతున్న చీరెను బలంగా ఒలకు హత్తుకుంటూ తలుపులకు గడియ వేసింది.

అనుకోకుండా అదే సమయంలో నిద్రలేచి, అటొస్తున్న విశ్వనాథానికేమీ బోధపడలేదు. అతనుచూసింది

గోపాలం తల వంచుకుని, బాత్‌రూమ్ నుంచి వస్తుండటం, తన భార్య జారి పోతున్న చీరెను చుట్టబెట్టుకుంటూ తలుపులు వేస్తుండటం- ఇది! దీన్నెలా అన్వయించుకోవాలో తెలియలేదతనికి!

ఆరోజు జరిగిన సంఘటనను ఆట్టే పట్టించుకోకుండా, దాన్ని మరిచిపోయినట్టు- గోపాలం, సుమతి యథాప్రకారంగా- మునుపటిలానే చనువుగా మెసులుతున్నారు. విశ్వనాథం మాత్రం ఎంత ప్రయత్నించినా ఆసంఘటనను మరచిపోలేక పోతున్నాడు. అతనిమనసు పరిపరివిధాలుగా ఆలోచిస్తూ, రోజురోజుకీ సంకుచితమై పోతూంది. అది అనుకోని సంఘటనని అతను తనను తను నమ్మించుకోలేక పోతున్నాడు. ఇదేఐదేళ్ళ క్రితమైతే, ఇటువంటి సంఘటనలొక డజను చూసినా- అతనేమీ అనుమానించే వాడుకాదు. కానీ, ఇప్పుడుగోపాలం ఇరవై ఏళ్ళ నవయువకుడు. సుమతి అతనికన్నా ఓఐదేళ్ళు పెద్దదైనా- ఆమెకూడా యవ్వనవతే! పెళ్లయి ఐదేళ్ళయినా- తనజాగ్రత్త వల్లనైతేనేమి, ఇప్పటిదాకా పిల్లలుకలగక పోవటం చేతనైతేనేమి- ఆమెశరీరపటుత్వం, యవ్వనం. సౌందర్యం -లేశ మాత్రమైనా తగ్గలేదు సరికదా- రోజురోజుకీ కొత్త కొత్తరూపు రేఖల్నీ, మెరుగుల్నీ, అవయవపు పొంపుల్నీ తీర్చిదిద్దు కుంటుంది. అటువంటి పరిపూర్ణ యవ్వనవతి యైనతనభార్య అర్ధనగ్నంగా స్నానం చేస్తున్న గది లొంచి- తడబడే అడుగులతో వయసులోవున్న తమ్ముడు బయటికి రావటం, జారిపోతున్న చీరను బలంగా గుండెలకు హత్తుకుంటూ సుమతి తలుపు వేసుకోటం- మరచి పోవాలన్నా మరువలేక పోతున్నాడు. ఏమీలేక పోతే, ఎప్పుడూ ఆలస్యంగా నిద్రలేచే గోపాలం ఆరోజంత పెందలకడనే ఎందుకు లేసాడు? సుమతి స్నానం చేస్తున్నసమయములో. అక్కడెందు కుంటాడు? సందేహంలేదు! ఇద్దరుయవ్వన తమకంలో వున్నారు- అందులో గోపాలం మగాళ్ళలో 'స్టన్నింగ్ బ్యూటీ' అన్నెప్పొచ్చు - ఎంత మరదియైనా, సుమతిమీద అతని కెలాంటి ఒప్పీయనూ' లేదంటే నమ్మట మసాధ్యం! సుమతికూడా అతనిమీద మరులుగొనుండొచ్చు - పెళ్ళయినా, తనున్నా- 'పాతొకరోత - కొత్తొకవింత' కదా! అసలారోజు- గోపాలాన్ని చూస్తూనే వళ్ళుమరిచి పోయినప్పుడే- తనకనుమానం వచ్చింది. ఎలాగో సరిపెట్టుకు

● టీచరు: గోపీ, రాజకీయ నాయకుడికి ఉపాధ్యాయుడికి భేదం ఏమిట్రా?

గోపి: అర్థం లేకుండా వాగేవాడు రాజకీయ నాయకుడుసార్, అర్థం కాకుండా వాగేవాడు ఉపాధ్యాయుడండి.

న్నాడు. కానీ, ఇప్పుడు .... అవుని ప్పుడు....తను ఆఫీసులో వున్నాడు.... గోపాలం, సుమతితప్ప వేరెవ్వరూలే రింట్లో .... అంటే .... గోపాలం, సుమతీ .... ఒకరి ఒళ్లో, చేతుల్లో .... వకరు.... అలౌకికానం దాన్ని....

• • •

గోపాలం- ఆసంఘటన జరిగిన తర్వాతనుండీ బయటికి మరచిపోయి నట్టున్నా- లోపల్లోపల మధన పడిపోతున్నాడు, వదిన మామూలావున్నా. అన్నయ్య ఆరోజు తనకేసి చూసిన చూపు జీవితాంతమూ మరచి పోలేడు. తప్పొప్పుల మాటెలావున్నా- అనవసరంగా వాళ్ల సంసారంలో కలతలు రేపడం తనకిష్టంలేదు. విశ్వనాధం చూపులబట్టి- ఆరోజు తమమీద అతనికిబాగా నేఅనుమాన మొచ్చిందని గ్రహించాడతను. అప్పటినుండి తనతో ముభావంగానే వుంటున్నాడు, విశ్వనాధం.

సుమతిమాత్రం అనుకోకుండాజరిగిపోయిన ఆసంఘటనను అట్టేపట్టించుకున్నట్లులేదు. యథాప్రకారంగా- తన తోచనువుగానే మెసలు తూంది. తనూ -మొదట దూరంగా వుందామనుకున్నాడుకానీ- ఆమెదగ్గర తనకున్న అతి చొరవ వలనఅది సాధ్యపడలేదు.

అన్నయ్య ఆఫీసుకు వెళ్ళాడు.ఏంపి తోచనందున ఏదో పుస్తకంతీసి చూస్తున్నాడు గోపాలం.

సుమతి తనపను లుచక్కబెట్టుకొని అతనిముందు కొచ్చింది.

ఆమె వేపొకసారిచూసి, తిరిగి చదువులో మునిగిపోయాడు. గోపాలం.

సుమతికి కోపమొచ్చింది. విసురుగా- అతను చదువుతూన్న పుస్తకం లాగిఅవతల పారేసింది.

"రాకరాక వచ్చావు- ఎప్పుడూ పుస్తకం మొహాం మీదేసు కూర్చుంటావ్! ఏమైనా కబుర్లు చెప్పు గోపీ!" అన్నదామె.

గోపాలం ఆమెకేసి ఆశ్చర్యంగా చూశాడు. "ఏంకబుర్లు చెప్పను వదినా? మాటలాడవలసినవన్నీ అయిపో

యాయి: ఇంకేవున్నాయ్ మాటలాడ్డానికి?"

"భలే వాడివోయ్! మాట్లాడాలంటే కబుర్లే కరవా? అద్సరేగాని- ఇంకా పైచదువులు చదువుతావా? లేక,.మీ అన్నయ్యలా ఏదో ఉద్యోగంలో స్థిర పడిపోతావా?" అనడిగింది.

"లేదొదినా! ఎమ్మే(చదవాలను కుంటున్నాను. ఈరోజుల్లో గ్రాడ్యుయేట్లనెవడు పలకరిస్తున్నాడు? సీట్ దొరికితే తప్పకుండా చదవాలను కుంటున్నాను. అద్సరేగాని, వదినా! ఒక టడుగుతాను, కోపం తెచ్చు కోవుకదా?" గోపాలం సుమతి ముఖంలోకి కుతూహలంగా చూశాడు.

"ఒకటేంటి. పదడుగు! ఎందుకా సందేహాలు, గోపీ:" సుమతి ఆశ్చర్యంగా అతనికేసి చూసింది.

"...లేదు. మీ పెళ్ళయి అయిదేళ్ళయి ఒక బుజ్జి గాడున్నాయినా మాకందించా...-" సిగ్గుపడ్తూ న్నట్టన్నాడు గోపాలం.

సుమ... చి కోపంతో అతనివేపు చూసి... లోనే ల...ంచు కుంది. మెల్ల... లా: "...చిలిపి నం. కొ...తె... ...పోలేవా, గోపీ!నీ ...లా స...థా...ం చెప్పగల న...?"

"ఏ...ం?" అర్థకానట్టు అ...యక... ఆమె ముఖంలోకి చూశాడు.

అ... చూపులు భరించలేక తనరెండు చే...తో ముఖాన్ని కప్పుకున్నది.

"ఏవో(- ఐదేళ్ళ క్రితం ఈప్రశ్నడిగివుంటే - చెప్పగలిగేదాన్నేమో! ఇప్పుడు.... నువ్వు... చాలా పెద్దవాడివయిపోయావ్ ....నాకు సిగ్గేస్తుంది, చెప్పడానికి?"

గోపాలం విలాసంగా నవ్వాడు "భలేదాని వొదినా! ఐదేళ్ళ క్రితం - అంటే మీపెళ్ళయిన కొత్త అన్నమాట అప్పుడీ సంగతెలా అడుగుతాననసలు నువ్వుచెప్పినా, చెప్పకపోయినా? పోన్లే, అంతసిగ్గయితే చెప్పొద్దులే!"

సుమతికి తన పొరపాటు తెలిసి, నాలిక్కొరిచు కుంది.కానీ, ఏంమాట్లాడలేదు.

ఒకఐదు నిముషాలు మౌనంగా దొర్లిపోయాయి.

"గోపీ" సుమతి మాట్లాడింది, "అవున్నువ్వు కాలేజీ స్టూడెంట్ ఒకప్పుడు, బహుశా, సిగరెట్ హేబిట్ వుందనుకుంటా నవునా? మరైతే కాల్చవేమయ్యా?"

గోపాలం నిర్ఘాంతపోయాడు. ఒదినేనా మాట్లాడుతున్నది? "అవును గోపీ! అలవాటున్నప్పుడు కాల్చడానికేం? మాకోసమని నువ్వు బిగపట్టుకొని ఎన్నాళ్ళు కూర్చుంటావ్! నాముందు నువ్వు నిస్సంకోచంగా కాల్చొచ్చు. నాకసలు సిగరెట్ కాల్చేమగాళ్ళంటే చాలాఇష్టం. నోట్లోసిగరెట్ లేని మగాడు- ఒకమగాడిలా నాకనిపించడు. పెదాలమధ్య సిగరెట్ వెలుగుతూంటే, మగాళ్లు చూడ్డానికి చాలా

స్టయిల్ గా, బ్యూటీఫుల్ గా వుంటారు."

గోపాలం ఆశ్చర్యంలోంచి తేరుకో లేక పోతున్నాడు పదినకంత భావ స్వాతంత్ర్యం వుందని తన కిన్నాళ్లుగా తెలియనే తెలయదు

ప్యాంట్ పోకెట్ లోంచి సిగరెట్ కేస్ తీసి, ఒకసిగరెట్ నోట్లోపెట్టు కున్నాడు సుమతి మ్యాచ్ బాక్స్ స్వతం త్రంగా తీసుకొని, స్వయంగా అతని సిగరెట్టు ముట్టించింది-ముట్టిస్తూ, ఏదో ఆలోచిస్తూ అతని ముఖంలోకి చూస్తూండిపోయింది. చెయ్యి 'చురుక్' మనగానే, "అబ్బా" అని వెనక్కు తీసికుంది

గోపాలం ఆమె మీదకు వంగి, కంగా రుగా-"ఏదీ చెయ్యి. చూడనీవొదినా!" అంటూ కొద్దిగా పెగకు కాలిన ఆమె చేతిని, తన చేతిలోకి తీసుకుని మృదు వుగా నిమిరాడు

అదే సమయంలో- విశ్వనాధం లోపలికొచ్చాడు ఆ దృశ్యం చూడనూ చూశాడు వారంతఅన్యోన్యంగావుండ టం అగ్నిమీద అజ్యం పోసినట్టయిం దతనికి

అతణ్ని చూడగానే ఇద్దరూ దూరంగా విడిపోయారు.

"హాం' అని గట్టిగా నిట్టూరుస్తూ వాలు కుర్చీలో వాలిపోయాడు విశ్వనాధం.

"ఇవాళ ఆఫీసు శెలవాండీ?" దగ్గ రగా చేరి, సుమతి ప్రశ్నించింది

"ఏం, కాకపోతే ఇంటికి రాకూ డదా? కొంచెం తలనొప్పిగా వున్న ట్టుంటే, సెలవు పెట్టి వచ్చానిలా!" వ్యంగ్యంగా విశ్వనాధం పలికాడు. సుమతిని కాల్చేస్తున్నట్టు చూపులు చూస్తూ

"అలా అని కాదండీ! సరే, అమృ తాంజనం పట్టుకొస్తాను" సుమతి వెళ్ళి పోయింది

"నాకిప్పుడవేం వొద్దు గాని,నన్నిలా బ్రతకనియ్యి! వేళ కాని వేళలో వచ్చి వదినా మరదుల కాటంకం కల్గించాను, క్షంతవ్యుణ్ణి-" ఈసారి గోపాలం వేపు కోపంగా చూశాడతను

గోపాలం కతని అనుమానం అర్థ మైంది. కాని. ఎలా చెప్పాలో తెలియ లేదు

ఆ రోజు రాత్రి, భోజనాలయ్యాక- గోపాలానికి పక్క అపీ సిద్ధంచేసి,



"గుడ్ నైట్, గోపీ!" అన్నదిసుమతి. అదోలా అతనికేసి చూస్తూ.

"గుడ్ నైట్ దినా!" గోపాలం మామూలుగానే చెప్పాడు, పక్కమీద కొరుగుతూ.

సుమతి తమ గదిలోకి వెళ్ళి పోయింది.

పక్కగదిలోంచి సన్నని స్వరంతో విశ్వనాథం గొంతుక వినబడుతూంది. గోపాలాన్కి" అయిందా, రాజాగార్కి రాణీగారి సేవ? అప్పుడే గుడ్ నైట్ చెప్పుకున్నారే! ఓహో, అడ్డుగోడలా ఇక్కడ నే నొకడ్నున్నానుకదూ! అయినా, అవాళ లేనూ? మీ కడ్డు వచ్చేనా? పాపం, వెర్రివెధవని నిద్రో తున్నాను గదాని నిశ్చింతగా, బాత్ రూమ్‌లోనే. సిగ్గులేకపోతే సరి? వాడ వయసెంత? నీ వయసెంత? వరసా వావీ వుండక్కర్లేదూ."

సుమతి చాలా సేపటిదాకా ఏమీ మాట్లాడలేదు. చివరికంది: "మీరునన్నె లా, అనుకొన్నా నేనుచెప్పే దొకటే! మామధ్య మీరను కుంటున్న సంబంధ మేమీ లేదింతదాకా! అరోజా సంఘ టన ఏక్సిడెంటల్‌గా' జరిగింది. దానిలో మాఇద్దరి తప్పూలేదు. 'ఎవరూ ఇప్పట్లో లేవరుకదా' తలుపులు గడియ వేసుకోకుండా, నేనుసీళ్ళు పోసుకోవ డం. గోపీ అనుకోకుండా లేచొచ్చి, తలుపులు తోసి, లోపల నేనుండటం చూసి, తలవంచుకు వెళ్ళటం, నేను సిగ్గుతో అప్పుడే తలుపులు గడియ వేసుకోవటం అదే సమయములో మీరూ అనుకోకుండా లేచొచ్చి, ఈసం ఘటన చూడటం. ఇవన్నీ అరోజు యథాలాపంగా జరిగిన సంఘటనలు. నమ్మినా, నమ్మకపోయినా. నిజమదే! నన్నన వసరంగా మీఅను మానాలతో విసిగించకండి, ప్లీజ్:" వేడుకోలుగ దీనంగా,ఆర్ద్రంగా వున్నదామె కంఠం.

విశ్వనాథం ఆమెమాటలు అర్థం చేసుకోలేదు. చాలారాత్రి వరకు తన ధోరణిలో ఆమెను సతాయిస్తూనే వున్నాడు....

• • •

"గోపీ! నువ్వీవూరొచ్చి నన్నుద్ధ రించింది చాలిక! మరింత కన్నా ఎక్కువొద్దు. ఇవాళ సాయంత్రం ఏక్స్‌ప్రెస్లోనే ఇంటికి బయల్దేరు." మర్నాడు ఉదయాన్నే విశ్వనాథం ముఖావంగా అన్నాడు.

"సరే, అన్నయ్యా! నీకిష్టం లేక పోయినప్పుడు, నే నెందు కుంటాని క్కడ? కాని, ఈదాగుడు మూతలెందు కన్నయా? నేన్నీ కపకారించిట మేమిటి? చిత్రంగా మాట్లాడు తున్నావ్?"

"ఒరేయ్, స్వయంగా చూశా న్నేను! ఇంకానాదగ్గర ఈ నంగనాచి తనమెందుకురా? పోనీ, నిజంచెప్పు! నీకు, నదినకు ఎటువంటి సంబంధ మేర్పడలేదని ప్రమాణం చెయ్యి చూద్దాం?"

"నకు ప్రమాణాలు ఒట్లుమీద విశ్వాసం లేదన్నయ్యా! నేన్నమ్మని విషయాన్ని నీకెలా చెప్పగలను? నేను చెప్తున్నాను నమ్మన్నయ్యా! మాఇద్దరి మధ్య ఏసంబంధ మూలేదు." నమ్మ కంగాచెప్పాడు గోపాలం.

"ఊహూ" గట్టిగా హుంకరిం చాడు విశ్వనాథం. "పోనీ ఒకటి

చెప్పు ఐ దేశ్య క్రీ తం సంగతులు మరిచిపో! వదినను చూస్తుంటే- ప్రస్తుతం నీలో ఎలాంటి ఫీలింగ్సూ కలగటంలేదా?" -తీక్షణంగా ప్రశ్నించాడు, గోపాలం కళ్ళలోకి చూస్తూ.

గోపాలం ఒకక్షణం మౌనం వహించాడు. "నేను సూటిగా పోయే మనిషి నన్నయ్యా! నాదగ్గిర డొంక తిరుగుడు లేవాల్లేవు. అవున్నిజమే! ఐదేశ్యక్రీతం లేవుగానీ, ఇప్పుడు వదినను చూస్తూ వుంటే నాలో ఫీలింగ్స్ కలుగుతున్న మాటనిజమే! అవి- ఒక అందమైన యవ్వనంలో వున్న స్త్రీని, అలాగే యవ్వనంలో వున్న పురుషుడు చూస్తే కలిగే నాచురల్ ఫీలింగ్స్!"

విశ్వనాథం కోపంగా అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు

• • •

ఆఫీసులో కాళ్ళు నిలవటం లేదతనికి. ఈరోజే తమ్ముడు వెళ్ళిపోతాడు తన భార్యమీద తనకు ఒపీనియనుందని మరీ చెప్పిన తనతమ్ముడు తను ఇంట్లోంచి కదలడంతోనే సుమతిని మీదకు లాక్కుంటాడు. అత దానిమీద కోరికుంది, సంబంధంలేదనే వాడి మాటలనెలా నమ్మడం? . ఇప్పుడు తానువెళ్ళి, శృంగార డోలల్లో మునిగి తేలుతున్న వారిని, 'రెడ్‌హాండెడ్'గా పట్టుకోవాలి. వాళ్ళతప్పులు వాళ్ళచేతే వప్పించాలి తర్వాత .

విశ్వనాథం ఆఫీసు వదిలి, ఆమిట్ట మధ్యాహ్నపు ఎండలో, వడివడిగా నడుస్తూ ఇల్లుచేరుకున్నాడు. జాగ్రత్తగా చప్పుడు చెయ్యకుండా తలుపు సందుల్లోకి తొంగి చూశాడు అతని అనుమానం నిజమయింది. లోపల గోపాలం, సుమతి- ఒకరిగాఢాలింగనంలో మరొకరు పరవశం చెందుతూ, ఒకరిచేతుల్లో వేరొకరు నలిగిపోతూ ఒకరి ముద్దుల్లో ఇంకొకరు కరిగిపోతూ- మూర్తీభవించిన శృంగార మూర్తుల్లా వున్నారు

"ఛీ! పయోముఖ విషకుంభాలు! కృతఘ్నులు!! నమ్మక ద్రోహులు!!! చూస్తే ఇద్దరూ తనకెక్కువ కావలసినవారే! ఒకరు- అర్ధాంగి వేరొకరు- స్వంత తమ్ముడు! కానీ, ఇద్దరూ తన్నెమాయ కుణ్ణిచేసి మోసగించారు. ఏమీ తెలియని నంగనాచుల్లా తమమధ్య ఏమీ లేదన్నారు ధూ!"

చూడకూడదనుకుంటూనే మరోసారి చూశాడు గోపాలం సుమతిని పక్కమీదకు తోసి- తాను మితిమీరిన తమకంతో- మీద వాలిపోతున్నాడు ..


మితిమీరిన అసహ్యంతో ముందు కడుగెయ్యబోయాడు. కానీ, లోపల్నుంచి మెల్లగా ఏవో మాటలు వినిపించగా, ఆగిపోయాడు. అవిగోపాలం పలుకులు "మన దేవారి వదినా! ఈ పరిస్థితుల్లో అన్నయ్య మనమెంత చెప్పినా నమ్మడు నేను వెళ్ళిపోయినా నిన్ను ... రంపాన పెడ్తాడు మనకిద్దరికీ ఒకరికొకరిమీద కోరిక వున్న ... మన మధ్య నిజంగా ఏంలేకపోయినా గానీ అన్నయ్య నమ్మనప్పుడు ఎలాగూ అవమానాలు బాధలు భరించాలి... ఈ ఆలోచనతో సందాన్ని అనుభవించే భరించుదాం!"

విశ్వనాథం శిలాప్రతిమే అయిపోయాడు!

●●●

కానుక

శ్రీమతి జయలక్ష్మి



"ఆఫీసరుగారి భార్యని మీ హోదాకి తగినట్టుగా వుండవద్దూ ?"

అద్దంలో అందాన్ని చూసుకుంటూ గంటన్నరనుండీ అతి కష్టపడి చేసుకున్న అలంకరణకి తుదిమెరుగులు దిద్దుతూ అంది చంద్రిక. ఆ పెదవి విరుపులో నిర్లక్ష్యం కళ్ళలో దాగివున్న అహంకారం గమనిస్తూ ప్రక్కనే నిలబడ్డాడు సారథి.

మరోసారి లైట్‌గా పౌడర్ అద్దుకుని ముడిసరిగ్గా కుదిరిందో లేదోనని వెనుదిరిగి పెద్దఅద్దం ప్రతిబింబాన్ని చిన్నఅద్దంలో చూసుకుంటున్న భార్య ఓపికకి ఆశ్చర్యపోతూ విసుగ్గా చేతి గడియారం చూసుకున్నాడు

"ఆఫీసరుగారి హోదా నేనువ్వు మించిపోయావు చంద్రా నీస్టేటస్ ముందు నేనూ నాఉద్యోగం చాలాచిన్నవిగా కనబడుతున్నాయి నువ్వు అరగంటక్రితం మడతవిప్పి కట్టినకొత్త పట్టుచీర నీమెడలో కొత్తగా వెలసిన మూడువేల రూపాయల నెక్లెస్‌ఇవన్నీ నెలకి ఐదువందలు మాత్రమే సంపాదించకలిగిన నాబోటివాడి భార్యకి అందుబాటులో వుండేవేనా?" టేబుల్ మీదవున్న ప్రెజెంటేషన్ ప్యాకెట్ అటూ ఇటూ కదుపుతూ తెచ్చిపెట్టుకున్న చిరునవ్వుతో భార్య ముఖంలోకి చూశాడు.

తీర్చిదిద్దిన కనుబొమలు అసహనంగా కదిలాయి. కనురెప్పల మీద మాత్రమే దిద్దినకాటుక కన్నులు చిరాకుగా చూశాయి. కనిపించీ కనిపించనంత లేతగావేసిన లిప్‌స్టిక్ పెదవుల మీద చిరునవ్వు కరిగిపోయింది. షాల్ చేతిమీద వేసుకుని వేనిటీబాగ్ ఊపుతుంటూ మౌనంగా కదిలింది.

తమస్నేహ బృందంలో చివరి పెళ్ళయిది. మూడేళ్ళక్రితం విడిపోయిన స్నేహితులంతా వస్తున్నారు. ఢిల్లీనుండి ప్రత్యేకంగా ఈపెళ్లికోసం స్నేహితురాళ్ళందరినీ కలుసుకుని 'ఎంజాయ్'చేయాలనీ లతారావు ఈఉదయమే 'ఫ్లైఎయిర్' వస్తున్నానని లెటర్ వ్రాసింది సుధ వచ్చేనెలలో స్టేట్స్‌కి వెళుతోంది ఒక్కపద్మిని తప్పఅందరూ మంచి పొజీషన్‌లో వున్నవాళ్ళే. పైగా లక్షాధికార్ల యింట్లోపెళ్ళి అందరిలో అడంబరంగా వెళ్ళాలను కోవటంతప్పా? మరీ సత్తెకాలపు మాటలు చెబుతాడు సారధి లోలోపల చిరాకు పడుతూనే టాక్సీలో కూర్చుంది

ప్రక్కింటావిడ పిట్టగోడమీద నుండి తదేకంగా తననే చూస్తూ నిలబడటం ఆవిడకళ్ళ అసూయతో చిన్నవి కావటం గమనించి తృప్తిగా గర్వంగా నవ్వుకుంది.

◆ ◆ ◆

"ఏమండీ" అందరిమెప్పు సంపాదించిన తన అందాన్ని అలంకరణని మరోసారి తృప్తిగా గర్వంగానిండీరా చూసుకుంటున్న చంద్రిక బంగారుగా పిలిచింది.

"ఏమిటండీ" తాపీగా రగ్గుకప్పుకొని పడుకుంటూ చిలిపిగా అడిగాడు సారధి.

"నెక్లెస్...లేదండీ" బోసిగా వున్న మెడ తడుముకుంటూ భయం భయంగా దిగులుగా ఏడుపు గొంతుతో అంది.

"పోయిందా?"కప్పుకున్న రగ్గు తోసిపారేసి హడావుడిగా లేచికూర్చున్నాడు.

యిద్దరూకలిసి బెడ్‌రూంలో వరండాలో అంత వెదికారు. ఎక్కడాలేదు:

"దారిలో ఎక్కడో పడిపోయి వుంటుంది" గబగబా డ్రెస్ చేసుకుంటూ అన్నాడు సారథి. అతని ముఖంలోకి చూడటానికి మరో మాట అనటానికి ధైర్యం చాలలేదు చంద్రికకి.

మరోసారి యిల్లంతా వెదికి కాళ్ళూ చేతులూ ఆడక బెంగగా కుర్చీలో వాలిపోయింది. కొత్త పట్టుచీర గరగర మంటోంది. ముడిలో మల్లెమొగ్గలు పూర్తిగా విచ్చుకొని విరగబడి నవ్వుతున్నాయి. క్రింద పెదవిని పమిటితో అదిమిపట్టి ఏడుపును బిగబట్టి కూర్చుంది.

ఎంత తెలివి తక్కువ పనిచేసింది తను? ఎరవుసొమ్ము బరువుచేటు అని సారథి ఎగతాళి చేస్తూ వాదిస్తున్నా వినిపించుకోలేదు. సారథి పెదనాన్నగారి కూతురు కమల కొత్తగా కొనుక్కున్న నెక్లెస్ ఈ స్నేహితురాలి పెళ్ళి కోసమని బట్టలకొట్టులో ఖాతా వ్రాసి మరీ కొన్న లేటెస్ట్ డిజైను రెండువందల రూపాయల పట్టుచీరకి మేచ్ అవుతుందని మోజుపడి తెచ్చుకుంది.

అసలే వాళ్ళత్తగారు అదో తరహా మనిషి. కమల వదిన ఎంత మంచిదైనా మూడువేల రూపాయల సొమ్ము రేపు వదినకి ముఖం చూపించట ఎలా? కందిరీగల్లాంటి ఆలోచనలు, భయాలు చుట్టుముట్టాయి.

పెళ్ళి పందిరిలో మహారాణీలా హుందాగా గర్వంగా తిరిగింది. ఎందరెందరో తనమీదనుండి చూపులు మరలించుకోలేక పోయారు. ఆ కొద్దిసేపు మురిసిపోయిన భాగ్యానికి మూడువేలు కట్టితీరాలి!

చెంపల మీదుగా ఒక్కొక్క కన్నీటి బిందువు జారి కొత్త పట్టుచీరలో యింకి పోతున్నాయి. యింటి నిండా వెలుగుతున్న ట్యూబులైట్లు తీయాలన్న ధ్యాస అయినా లేకుండా అక్కడే కూర్చుండి పోయింది.

చలిగాలికి వణికిపోతూ బయట నుండి వచ్చి తలుపులు గడియ వేస్తున్న భర్త చేపు అని శల మధ్య నలిగిపోతూ కనురెప్పలెత్తి చూసింది.

● కోర్టులో లాయరు సాక్షిని క్రాస్ పరీక్ష చేస్తున్నాడు.

లాయరు: నీవు ఖూనీ జరిగిన చోటికి ఫర్లాంగు దూరాన ఉన్నానంటున్నావ్, నీవు పగలు ఎంత దూరం స్పష్టంగా చూడగలవు?

సాక్షి: అదేమిటండీ! నేను ప్రొద్దుట లేవగానే సూర్యుణ్ని చూస్తాను. సూర్యుడు మనకు తొమ్మిదికోట్ల మైళ్ళ దూరాన ఉన్నాడని చెపుతారు మరి.


ఎక్కువ
సువాసన
ఎక్కువ
మెత్తదనము
జి-11 గల
సింథాల్ మీకు
వేరే ఏ
పౌడరూ

అతను మౌనంగా బెడ్ రూంలోకి వెళ్ళిపోయాడు. అంతలో పాప నిద్రలో కెవ్వుమంది. ఏమూలో రవ్వంతగా మిగిలిన ఆశ కూడా కరిగి పోవటంతో స్థాణువులా వుండిపోయింది.

అయిదు వందలు వస్తున్నా నెలాఖరికి అయిదు రూపాయలయినా మిగలవు. పాత బాకీ బట్టలకొట్టులో అలావుండగా మళ్ళీ ఈ చీర జాకెట్ కాతా ప్రారంభించింది. ఇన్‌స్టాల్‌మెంట్స్ కడుతూమధ్యలో తెచ్చిన స్టీల్ అల్మైరాకి యింకా నాలుగునెలలు కట్టాలి. పోయినవారం తెచ్చిన సోఫా సెట్‌కి యింకా యివ్వవలసిన సగం ఫస్టుకి యిస్తానంది. స్టీల్ సామాను కొట్లో స్టీల్ బాయిలరు స్టీల్ డబ్బాలు తెచ్చినబాపతు ప్రతి నెలా ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టవలసిందే. జనరల్ స్టోర్స్‌లో ఫస్టుకి ఇవ్వవచ్చులే అన్నధీమాతో చేసినఅప్పు తీర్చాలి. వున్నవి చాలవన్నట్టు కొత్తగా ఎలక్ట్రిక్ కుట్టు మిషన్‌కి ఇన్‌స్టాల్‌మెంట్ మొదలుపెట్టింది. ఏం చేయాలి యివన్నీ? ఎలాకట్టాలి?

యిందులో కొన్ని ఇన్‌స్టాల్‌మెంట్స్ తను కడుతున్నట్టు మాటవరుసకయినా సారథితో చెప్పలేదు. చేతులో డబ్బుంటే కొనుక్కోవచ్చులే యిప్పుడెందుకివన్నీ అనవసరంగా అనిపిసుక్కుంటాడని. తీరాతను కొని వేశాక ఏమీ అనలేదన్న ధైర్యంతో యిష్టంవచ్చినట్టు ఖర్చు పెట్టేసింది యిన్నాళ్ళూ.

ఆదాయానికి మించిన ఖర్చులు చేయవదని, అంతస్తుకి మించిన ఆడంబరాలకి పోవద్దని సారధి ఎప్పుడూ చెబుతూనే వున్నాడు. అయినా శనిగాడు నెత్తినెక్కి కూర్చుంటే ఎలా వింటుంది?

లోపల పడుకున్న పనిపిల్ల నిద్రలో ఏమిటో కలవరిస్తోంది. బెడ్ రూంలో ఏడుస్తున్న పాపని సముదాయించి నిద్రబుచ్చుతున్నాడు సారధి.

హఠాత్తుగా, తను ఒంటరి దాన్నయినట్టు అప్పులాళ్ళందరితోపాటు సారధి కూడాచేరి తనని చూసి నవ్వుతూ హేళన చేస్తున్నట్టు నిందిస్తున్నట్టు అనిపించింది. రెండు చేతులతో ముఖం కప్పేసుకుంది.

బోలెడు కట్నంతో కుదిరిన సంబంధం కాదని పెద్దవాళ్ళ ఎదిరించి కోరి చంద్రికని చేసుకున్నాడు సారథి. దానితో ఆయింటి కాకిఅయినా ఈ ఇంటిమీద వాలదు. చంద్రిక పుట్టింటివారిది అతి సామాన్యమైన మధ్యతరగతి కుటుంబం కన్నవారింటికి వెళ్ళేటప్పుడు చంద్రిక తనే ఏమయినా తీసుకొనివెళ్ళి తమ్ముళ్ళకి చెల్లాయిలకి పెడుతూ వుంటుంది.

ఎవరినీ అడిగే అవకాశంలేదు. బ్యాంక్‌లో పొంచపాటున ఎప్పుడో వేసిన అరవైలో యాభై తీసి స్నేహితురాలికి కానుక కొని యిచ్చింది. ఉన్నపాటున మూడువేల రూపాయలు సర్దగల ఆత్మీయులైన బంధువులు కానీ తాహతుకల స్నేహితులు కానీలేరు.

యిప్పుడెలా—? ప్రశ్నలు, వేడితో సమాధానం దొరకని సమస్యతో తలబ్రద్దలై పోతున్నట్లనిపించింది చంద్రికకి.


చల్లనిస్పర్శకి ఉలిక్కి పడింది. "చంద్రా, లే. పడుకుందాం" సారధి చాలా మామూలుగా పలకరించాడు.


తనని కోప్పడతాడని, సాధిస్తాడని లోలోపల బెదురుతున్న చంద్రిక భర్త మంచితనాన్ని భరించలేనట్టు రెండుచేతులలో ముఖందాచుకొని బావురుమంది. ఓదార్పుగా దగ్గరకి తీసుకొన్న అతని గుండెల్లో ఒదిగిపోతూ తనమనస్సులో గడ్డకట్టుకొని పోయినదుఃఖం కరిగిపోయే వరకూ ఏడుస్తూనే వుంది

* * *

"గుడ్డిలో మెల్ల. వాళ్ళ అత్తగారు రాత్రే కూతురు దగ్గరకి వెళ్ళిందిట నెలవరకూ రాకపోవచ్చు. కనుక వీలైనంత త్వరలో సర్దేయాలి అక్కయ్యకి చివాట్లు పడకుండా. యింకానయం మాఅక్కయ్యకనుక వినిబాధపడి ఊరుకుంది. అదే యింకొకరయితే ఏమయ్యేదో!" అన్నాడు సారధి తేలికగా నిట్టూరుస్తూ.

రాకపోకలు లేకపోయినా అత్తగారికి ఈసంగతి తెలిస్తే ఎంతగా గోలన





చేస్తారు? అమ్మానాన్నకి చెబితే చివాట్లు పెడతారేకానీ ప్రయోజనం ఉండదు. ఎవరువిన్నా తననే కోప్పడతారు. మరెవరికీ తెలియకుండా ఎలాగయినా సరే తంటాలుపడి తామే కూడబెట్టాలి.

నెలరోజులంటే ఎంతలో తిరిగి వస్తాయి? మూడు వేలంటే మాటలా— దిగులుగా తనచేతికున్న జతబంగారు గాజులు మెడలో గొలుసు తీయబోయింది.

"అవి అమ్మితే మాత్రం ఎంత వస్తుంది? మిగిలింది అప్పు ఎవరిస్తారు? ఎలాగో తంటాలుపడదాంలే. వుండనీ. యింట్లో అనవసరం ఖర్చులు తగ్గించు. జాగ్రత్తగా వాడుకుందాం" అన్నాడు సారధి నిదానంగా.

ఆక్షణంలో భగవంతుడే సారధి రూపంలో ప్రత్యక్షమైనట్టు అనిపించింది చంద్రికకి. అలాంటి భర్తదొరికినందుకు మొదటిసారిగా దేవుడికి కృతజ్ఞతలు తెలుపుకుంది: అదేయింకొకరైతే ఎంతగొడవ చేసేవారో! తలచుకుంటేనే వణుకు పుట్టింది. నేను నెక్లెస్ తీసుకొని రావద్దంటే కూడా తెచ్చావు. నాకు తెలియదు కట్టుకుంటావో మానుకుంటావో అంటే తన గతి ఏమయ్యేది? నీ మూలాన నాకు చావు వచ్చి పడిందని విసుక్కుంటే తనెలా వుండేదో! సానుభూతి చూపిస్తూ ఎలాగో చూద్దాంలే అని సారధి అనటంతో కొండంత బలం వచ్చింది చంద్రికకి.

ఎన్ని అవస్థలు పడయినా సరే ఆ మూడువేల రూపాయల ముడుపు నెల లోగా కమలకి యిచ్చుకోగలిగితే ఆ వేడుకొండలవాడిని దర్శించుకుంటానని మొక్కుకుంది.

ఆఫీసులోనయినా యిస్తారేమోనని ఆశపడి అడిగితే పెళ్ళి ఖర్చులకి అన్నీ వాడేసుకున్నాను, యింకా ఆ బాకీయే తీరలేదని సమాధానం రావ టంతో గుండె దిటవు చేసుకుని పొదుపు ఎలా చేయాలా అన్న ఆలోచనలో పడింది చంద్రిక.

మొదట అన్నీ అవసరమైన ఖర్చులుగానే కనిపించాయి అనవసరంగా ఏదీ తోచలేదు. సారధి సలహా సంప్ర దింపులతో మొదట పనిపిల్లని తర్వాత పనిమనిషిని కూడా తొలగించింది. పనిమనిషి చెప్పే తియ్యటి మాటలకి మోసపోయి దాని పొగడలకి పొంగి పోయి ప్రతిరోజూ పెద్దగిన్నెడు అన్నం కూరలూ పనిమనిషికివ్వటం, మూడు పూటలా తినే పనిపిల్ల లేకపోవటంతో యింతకాలం తనెంతగా అనవసరంగా ఖర్చు పెట్టిందో అర్థమవ్వసాగింది.

కూరలమ్మిదగ్గిర ఆఫీసరుగారి భార్య తనుకూడా బేరమాడటం ఏమిట అన హ్యాంగా అనుకునేది యిదివరలో యిప్పుడా పద్ధతి మానేం చీకటిపడే వేళ పాపనెత్తుకుని సరదాగ షికారుకి బయలుదేరి దగ్గర్లోనే వున్న మార్కె ట్టులో స్వయంగా బేరమాడి కూరలు తెచ్చుకోవటం మొదలు పెట్టింది. అన్ని బట్టలూ డ్రైక్లీనింగ్‌కి వేసే సారధిని అనవసరపు ఖర్చు అని వారించి జాగ్రత్తగా తనే యిస్త్రీ చేయటంనేర్చు కుంది. చాకలిని పూర్తిగా మాన్పించి వేసింది.

ఆఫీసు ప్యూన్ మధ్యలోకొట్టేసే కమీషను, కోమటికొట్టువాడు యిష్టం వచ్చినట్టు ధరలు వేసుకోవటం గమ నించి సూపర్ బజారు వెళ్ళి ఒక్క సారే కావలసిన సరుకులన్నీ తెచ్చు కోవటం ప్రారంభించింది. ఒకప్పుడు ఎంతో నామోషి అనుకునే ఈ పను లన్నీ స్వయంగా చేసుకోవటంతో ఎంతో లాభంతో పాటు నాణ్యమైన సరుకు చూసి తెచ్చుకోవచ్చునికూడా అనుభవ పూర్వకంగా తెలుసుకుంది

ఏమీ తోచక ఎక్కడో మారు మూలనున్న స్నేహితులందరినీ పరా మర్శించి వచ్చేది. నగరంలో ఎక్కడ ఎలాంటి ప్రదర్శనలున్నా అన్నిటికీ

● "బుద్ధి లేదటయ్యా వచ్చేపోయే ఆడవాళ్ళను అలా ఎగాదిగా చూస్తావు" అన్నాడు రోడ్డుసైడు రోమియోతో.

"గురువాజ్ఞ! పరాయి స్త్రీలను కన్నెత్తి చూడొద్దన్నాడు. పరాయి స్త్రీ అవునా కాదా అని నిర్ధారణ చేసికొనేందుకే అలా చూస్తున్నాను".

తప్పకుండా హాజరయ్యే చంద్రిక తీరిక ఉత్సాహం లేక మహిళామండలికి కూడా వెళ్ళటం మానివేసింది దానితో టాక్సీ ఖర్చులు రిక్షా ఖర్చులు కూడా ఆదా అయ్యాయి. పాలూ. నెయ్యి నీళ్ళలా వాడేది పూర్వం. ఏ పిండి వంటలు చేసినా పూర్తిగా నెయ్యితోనే చేసేది. అలాంటిది అన్నం లోకి నెయ్యి టానికే సంకోచిస్తూ రెండు బొట్లు వేయటం. ఎక్కువసేపు రేడియో పెట్టినా, రాత్రిపూట ఎక్కువసేపు లైటు వెలిగినా కరెంటుబిల్లు ఎంత వస్తుందో అని భయపడటం మొదలు పెట్టింది.

పనిమనిషి అన్నీ అమర్చి పెడుతున్నా అన్నం కూరా వండుకోవటానికి బద్ధకిస్తూ పాపని ఎత్తుకోవటానికి పనిపిల్ల వున్నా సముదాయించుకోలేక అవస్థపడే చంద్రిక చకచకా అన్ని పనులు చేసుకోవటం ఎంతో పొదుపుగా వాడటం. ఖర్చు పెట్టే ప్రతి పైసకీ అవసరమా అని జాగ్రత్తగా ఆలోచించి చూచి చూచి వాడటం సారథికి ఎంతో ఆశ్చర్యకరంగా కనిపించేది.

ఇంటెడు పనితో సతమతమవుతూ కూడా "ఇంట్లో ఊరికే కూర్చుని ఏం చేయను? యింతా చదువుకుంది గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవటానికా? నేనూ ఉద్యోగం చేస్తాను. మీరు గట్టిగా ప్రయత్నిస్తే దొరకక దా ఏమిటి?" అంటూ గోల పెట్టే భార్యని వింతగా చూసేవాడు ఒకప్పుడు ఉద్యోగం చేసే ఆడవాళ్ళమీద మీద చాలా చులకన భావం వుండేది చంద్రికకి

భార్యలో వచ్చిన ఈ మార్పు అతనికి సంతోషాన్ని కలిగించేది. జాలి వేసేది. కొద్దిగా చిక్కిన భార్యనాజూకుగా చురుకుగా కనిపించినా ఆమెలో వున్న దిగులూ భయంతో కళ్ళక్రింద ఏర్పడిన గీతలు చూసి అతను ఎంతో కదిలిపోయేవాడు.

"నీ కింత పని చేయటం అలవాటు లేదు. చంద్రా. ఒక్కసారి యింత మార్పుని నీ శరీరం తట్టుకోలేదేమో" సానుభూతితో అనేవాడు.

"ఫర్వాలేదండీ. యిన్ని రోజులూ ఊరికే కూర్చోలేదూ? ముందు జాగ్రత్త నాకుంటే యింత బాధపడవలసి వచ్చేది కాదు" భర్త మంచితనానికి పొంగిపోతూ కృతజ్ఞతగా అనేది.

రెండు నెలలు గడిచిపోయాయి మూడు వేలు సమకూరలేదు కానీ ఆఫీసరు గారి భార్యననే అహం పూర్తిగా తగ్గిపోయింది చంద్రికకి. నిర్లక్ష్యంగా ఖర్చుపెట్టే ఆమెకి డబ్బు విలువ బాగా తెలిసి వచ్చింది. తన భర్త ఆఫీసరయినా ఎక్కడా అప్పు పుట్టకపోవటం మాత్రం ఎంతో వింతగా కనిపించింది.

ఒకోసారి భర్త మంచితనానికి కోపం కూడా వచ్చేది చంద్రికకి భార్యని ఎంతగా ప్రేమిస్తే మాత్రం ఆమె లోపాలని కూడా ప్రేమించాలా? వాటిని సరిదిద్దటానికి ప్రయత్నించ కూడదూ

"అప్పు చేసి తెచ్చావా చీర? ఎందుకు చేతిలో డబ్బున్నప్పుడే కొంటే బావుండేదిగా" అనేసి ఊరుకోకపోతే అలా అప్పు చేసికొనవలసినంత కొంపలేం అంటుకునిపోయాయి యింకా ముందు అలా తేవటానికి వీలు లేదని గట్టిగా మందలిస్తే తనంత ధైర్యంగా మరోసారి కొనగలిగేదా?

"యింతసామాను ఉందిగా చంద్రా. యింకా ఎందుకు?" అని మెత్తగా అనక పోతే నాతో మాట మాత్రంగా నయినా చెప్పకుండా యిన్ని యిన్‌స్టాల్‌మెంట్స్ ఎందుకు కట్టావు అనికోప్పడకూడదూ!

బీరువాలో మూడు వంతులు తన చీరలు మరోవంతు పాప రెడీమెడ్ ఫ్రాకులు వున్నాయి. యింటి నిండా ఫర్నిచరు వుంది. అయినా ఏం లాభం? వీటినన్నిటినీ తెగనమ్మినా వీటి అసలు ఖరీదులో ఒక వంతయినా వస్తుందో లేదో!

రచయితలకు మనవి
"జ్యోతి" కి రచనలు పంపే వారు అవి నిరాకరింపబడిన పక్షంలో వాటిని త్రిప్పి పంప గోరితే రచనతోపాటు తగినన్ని స్టాంపులను జతచేసి పంపించాలని మనవి. రచనతోపాటు కాక తరువాత స్టాంపులు పంపవద్దని, అట్టివారికి రచనలు త్రిప్పిపంపడం కష్టసాధ్యమని గుర్తించాలని మా విజ్ఞప్తి

తను యింతకాలం తెలివి తక్కువగానే ప్రవర్తించింది. ఒక్క పైసా అంటే అదెంత కష్టపడితే వస్తుందో దానివిలువ తెల్సుకోకుండా మంచినీళ్లలా ఖర్చు చేసింది. తన తప్పుని తను ఒప్పుకుంటుంది. కానీ సారధి యింటి ఖర్చులకి మాత్రమే తన చేతికిచ్చి మిగతా అతనే ఏ బ్యాంక్‌లోనో వేసి సొమ్ము గట్టితనం చేసివుంటే ఎంత బావుండేది.

అయినా ఒకరి నగలు ఎరువు తెచ్చుకుని వేసుకున్నంత మాత్రాన మన వి అవుతాయా? ఎవరికున్నవి వాళ్ళే వేసుకుంటారు. లేని గొప్పలకి తనెందుకు పోవాలి? కమల వదిన యివ్వకుండా వున్నా బావుండేది.

ఎన్నిరోజులని కమల వదినకి ముఖం చూపించకుండా తప్పించుకుని తిరగటం? ఎందుకనో వాళ్ళత్తగారు యింతవరకూ కూతురింటి నుండి తిరిగి రాలేదు కానీ ఆవిడొస్తే యింకేమయినా వుందా? వదినా అన్నయ్యా మంచివాళ్ళు కనుక యింతకాలం అయినా అడగకుండా వున్నారు.

ఎంతకాలం యిలా పైసాపైసాజమ చేస్తే మూడువేల రూపాయలవుతాయి!

సీలాకాశంలో ఎక్కడో కనపడవి అంచులని చూడాలని ప్రయత్నిస్తూ పరధ్యానంగా నిలబడిపోయిన చంద్రిక ఉలిక్కిపడింది.

వెనుక నుండి రెండు చేతులూ బిగించి తనవెళ్ళు బిగిస్తున్నాడు సారధి అతని కళ్లల్లో తొంగి

చూస్తున్న ఉత్సాహం చిలిపిదనం గమనించి ఆశ్చర్యపోయింది చంద్రిక.

'మీ తమ్ముడి పెళ్ళిట. రాణీగారు ఇప్పటినుండి ప్రయాణ సన్నాహాలు ప్రారంభించవచ్చు" కొంటెగా నవ్వుతూ అన్నాడు.

ఎంతో సంతోషంతో వివరాలన్నీ అడిగి తెలుసుకున్న చంద్రిక అంతలోనే నిరుత్సాహంగా దిగులుగా చూసింది వాడిపెళ్ళికి ఉత్త చేతులతో ఎలా వెళ్ళను? ఏదన్నా కానుక తీసుకుని వెళ్ళాలి, చార్జీలే బోలెడు అవుతాయి. ఈ పరిస్థితులలో ఆ ఖర్చు కూడా ఎక్కడభరిస్తాం? అమ్మా నాన్న ఏమయినా అనుకోనివ్వండి. ఆ నాటికి నా ఆరోగ్యం బావుండలేదు. రాలేక పోతున్నానని ఉత్తరం ముక్క రాస్తే సరి" తల దిప్పుకుని ఎటో చూస్తున్న భార్య ముఖం ఎత్తిపట్టుకుని జాలిగా చూసాడు. సారధి అప్పటికే కన్నీటితో నిండివున్న ఆ కన్నుల మీద మృదువుగా ముద్దుపెట్టుకున్నాడు.

"నువ్వెంతగా మారిపోయావు చంద్రా?" ఆర్ద్రంగా అన్నాడు.

అతనిగుండెల్లో ఒదిగిపోతూ "ఒక చిన్న పొరపాటు, క్షణికమైన వ్యామోహం యింత పెద్ద శిక్షనివేస్తుందనుకోలేదు తమ్ముడెంత బాధపడతాడో నేను రాలేదని అయినాసరే నేను వెళ్ళను" కన్నీటిమధ్య నెమ్మదిగా అంది

నువ్వు నన్ను మన్నించాలి చంద్రా నీతో ఒక అబద్ధం చెప్పాను మృదువుగా అన్నాడు.

విస్మయంగాకనురెప్పలెత్తి చూసింది చంద్రిక.

"నువ్వేలాంటిశిక్షవేసినా సరే నేను మాత్రం నీకో అందమైన కానుక తెచ్చాను." చంద్రికని వదిలి టేబుల్ మీద పెట్టిన చిన్నకేస్ తీసిముచ్చటగా వున్న నెక్లెస్ తీసి శంఖంలా వున్న ఆమె మెడకి పెట్టాడు.

ఏదో ఇంద్రజాలం చూస్తున్నట్టుగా నిలబడిపోయిన చంద్రిక బాధగా

చూసేంది "యిప్పుడు ఏ నంభైరూపాయలో తగలేసి ఈ ఇమిటేషను నెక్లెస్ తెచ్చారు. అవునా? ఆఫీసరుగారి భార్యని మెడలో ఏమీలేకుండా పెళ్ళికి ఏలా వెళ్ళను, అంటానని తీసుకుని వచ్చారు కదూ! యింత మంచి భర్తనిచ్చి భగవంతుడు నన్ను పరీక్ష చేస్తున్నాడు, ఆ మూడువేల నెక్లెస్ పోగొట్టి సిగ్గులేక ఏ ముఖం పెట్టుకుని ఈ నెక్లెస్ పెట్టుకోను? నాకు అక్కర్లేదు యిది తిరిగియిచ్చేయండి లేదు అవతల పారేయండి. నేను మాత్రం పెట్టుకోను" విసురుగా తీసివేయబోతున్న చంద్రికను ఆపి జేబులో నుండి బిల్లుతీసి చూపించాడు.

మతిపోయిన దానిలా నాలుగు అంకెల ప్రక్కనున్న రెండు సున్నాలు చూస్తూ ఖంగుపోయిన భార్యని దగ్గరికి తీసుకుంటూ నిదానంగా చెప్పాడు.

"ఆ నెక్లెస్ పోలేదు చంద్రా. ఆ రాత్రి టాక్సీలో అలసిపోయి వెనక్కి చేరగిలబడి కునుకుపాట్లు పడుతున్నావు నువ్వు. నెక్లెస్ హుక్ జారి నీవొడిలోపడింది. సరదాగా కొద్దిసేపు ఏడిపించాలని గప్‌చిప్‌గా తీసుకుని జేబులో వేసుకున్నాను. ఆ రోజు ఉదయమే 'గైడిముపాసా' వ్రాసిన కథ "దినెక్లెస్" చదివాను. సడన్‌గా ఆక్షణంలో నాకు ఆయిడియా వచ్చింది.

ప్రతినెలా జీతం అందుకోగానే అప్పులు తీర్చవలసి "ఇన్‌స్టాల్‌మెంట్స్"కే మిగిలినది సరిపోతుంది. ఫస్ట్ వెళ్ళిన పదిరోజులకే రూపాయి కోసం వెదుక్కోవలసి వస్తోంది. నీకెంతగా చెప్పినా నువ్వు అర్థం చేసుకోవటం లేదు. తిట్టడం దండించడం నాకు చేతకాదు. అందుకనే చిన్నఅబద్ధం ఆడాను.

"ది నెక్లెస్" అనే కథలో స్నేహితురాలి డైమండ్ నెక్లెస్ ఎరువు తెచ్చుకుని అదికాస్తా పోగొట్టుకుని వున్నకొద్దిపాటి ఆస్తిని అమ్మి దొరికిన చోటల్లా వడ్డీలకి ప్రామిసరీనోట్లువ్రాసి అప్పులు చేసి నానా అవస్థలు పడి అటువంటిదే మరో నెక్లెస్ కొని యిచ్చేస్తారు. ఈ పది సంవత్సరాల తరువాత ఆ స్నేహితురాలు తనని గుర్తుపట్టలేక యింత మార్పుకి కారణం ఏమిటని అడుగుతుంది. ఈ పది సంవత్సరాలుగా ఆమిద్దరూ ఎన్ని కష్టనష్టాలకి ఓర్చి ఆ అప్పులుతీర్చింది. ఎంత బాధపడింది చెబుతూంది కథానాయకి. అది యిమిటేషన్ నెక్లెస్ మాత్రమేనని ఎంతో ఆశ్చర్యపోతూ చెబుతుంది. ఆ స్నేహితురాలు.

"నువ్వు పడుతున్న బాధచూసి చాలా సార్లు నీకు నిజం చెప్పేద్దామనిపించింది. ఎంతో కష్టంమీద నిగ్రహించుకున్నాను యింతకాలం. నీకు

అనుభవపూర్వకంగా చాలా విషయాలు తెలిపేవుంటాయి ఈ పాటికి యిన్ని రోజులు నీవు పడ్డ కష్టానికి ప్రతిఫలంగా నా అబద్ధానికి పరిహారంగా ఈ కానుక"

అంతవరకూ ఏదో కథ వింటున్న దానిలా వుండిపోయిన చంద్రిక కళ్ళు పెద్దవి చేసుకుని నిజమా?" అన్నట్టు చూసింది మరుక్షణమే ఆ కళ్ళల్లో అంతులేని కోపం అలుక దాచాలన్నా దాగని ఆనందం తొంగిచూశాయి

"చంద్రామరినాకానుక?' అల్లరిగా నవ్వుతూ చెంప చూపిస్తున్న సారధిని అలవోకగా చూసిహాయిగా నవ్వుకుంది చంద్రిక.

●●●

బుజ్జిమేక

జయంతి పాపారావు

ఎర్ర ధూళిని రివ్వున రేపుతూ మందల వేళప్పుడు మేకల మందొకటి రాజుగారి దొడ్డిప్రక్కనుంచి వెళుతూ ఉన్నప్పుడు ఒక బుజ్జి మేక నేలమీద ఉన్న ఒక్కగానొక్క వేపకొమ్మ రెమ్మను నోటితో అందుకుని ప్రక్కకు తిరిగిపోయి విలాసంగా నములుతూ కొంచెం పక్కకు మెడ వంచి రాజుగారి దొడ్డిలోకి తొంగి చూస్తూ నిల్చుంది.

అంతట్లో ఆమంద ఆబుజ్జిమేక కోసం ఆగకుండా వెళ్ళిపోయింది. ఆమేక మందబుద్ధిపిల్ల ఆమంద వెళ్ళిపోడం గమనించలేదు. ఆమేకల కాపరి ఎర్ర ధూళివల్ల కళ్లువిప్పలేక ఆమేక వెనక్కి ఉండిపోడం గమనించలేదు. మందకి ముందే నడుస్తున్న మందబేపీ గమనించలేదు.

ఇంతలో ధూళిని దట్టంగా రేపుకుంటూ కారొకటి వచ్చింది. ఆరాజుగారి దొడ్డిద్వారం తెరప బడింది. కారులోపలికి వెళ్ళిపోయింది. అదేసమయములో ఆధూళిలో ఆబుజ్జిమేక రాజుగారి దొడ్లో ప్రవేశించింది. మేకల కాపరి తను వెనక్కి ఉండిపోడం, రాజుగారుకానీ, రాణీగారుకానీ, వారి వారి పరివారంలో ఏఒక్కరు కానీ తనుదొడ్లో ప్రవేశించడం గమనించకపోడం గమనించిన ఆమేక మనుషులకి గుడ్డితనం చాలా ఉందన్నమాట అనిఅనుకుంది.

ఆబుజ్జిమేక ఆ రాజుగారి దొడ్లో బాగా విరబూసిన పూల మొక్కల్ని చూసింది. నాలుగుఆకులు నోట్లోవేసుకుంది. చెంగున నాలుగు గెంతులు గెంతి ముందుకు పోయింది. బాగా పెరిగి పెన వేసుకున్న లతల్ని చూసింది. లతా పత్రాల్ని లలితంగా నోట్లోకిలాగుకుంది. పొట్టితోకను ఉల్లాసంగా కదుపుతూ కొంచెం ముందుకు పోయి ఫల

వృక్షాల్ని చూసింది ఆలతలమధ్య ఆతరులమధ్య, ఓ తరుణీ నగ్న శిల్పాన్ని చూసింది. అది ఎత్తయిన రాతి తిన్నెపై నిలబడి ఉంది. వీలయినంత గంభీరంగా, వీలయినంత రాజరీవిగా గెంతి ఆతిన్నెఎక్కి— ప్రక్కనే మెడను పైకెత్తి చూసింది కనుచూపు మేరలో ఆ మేకల మంద కనిపించలేదు ఆమే



కకు తండ్రిఎవరో తెలీదు. తల్లి పాలు ఇవ్వడం మానేసిచాలా రోజులైంది అందుచేత అబుజ్జిమేక తల్లితండ్రుల కోసం పరితపించలేదు అయినా మందతో కలిసిపోవాలని తీవ్రంగా కోరింది అందుచేత, ఎంతోకంగారు పడింది చాలాసార్లు అరిచింది. కొంత సేపు ఆత్రుతగా అటూ ఇటూ అడుచుకుంటూ తిరిగింది బయటకు పోడానికి మార్గం కనిపించలేదు ఇంతలో మళ్ళీ ఆకులచే ఆకర్షింపబడింది. అందువలన ఆప్రయత్నం మానుకుంది.

చుట్టూ విశాలమైన ఎత్తైన గోడను చూసిన ఆ బుజ్జి మేక "ఇదిఎవరు కట్టేరుచెప్మా" అనిఅనుకుంది. 'శమ

చుట్టూ ఎన్నో గోడలు నిర్మించుకొని బతుకుతారు వెధవ మనుషులు' అని కూడా ఆ మేక మనస్సులో తిట్టుకున్నది. చెంగున ఒక గెంతు గెంతి బావి దగ్గరకు చేరింది. బావిగోడ ఎక్కి లోనికి చూసింది. ఇంతలోతు నుయ్యి తవ్విన వాళ్ళెవరు చెప్మా' అని అనుకుంది. 'నూతులు తవ్వేవాళ్ళు చాలా తక్కువ మందే వున్నా గోతులు తవ్వేవాళ్ళు మనుషుల్లో చాలా చాలామంది ఉన్నారట' అని ఆ మేక లోకం తీరుని ముచ్చటించింది. ఆ విరబూసిన పూలవెల్లని ఆ ఫలభరిత తరుల్నీ చూసి ఈ పూలు ఎవరి శిరస్సును అలంకరిస్తాయో? ఈ పళ్ళు ఎవరు ఆరగిస్తారు? అని ఆ మేక తన పరిమిత జ్ఞానంతో మనస్సులో ప్రశ్నించుకుంది. ఆ లతా తరుల మధ్య ఉన్న దివ్య భవనాన్ని చూసి ఆశ్చర్య చకితురాలై పోయింది.

ఆశ్చర్య చకితురాలైన ఆ మేకను ఆ మేడలోని రాణీగారు చూశారు. చలాకీగా గెంతులు వేస్తున్న ఆ మేక పిల్లను చూసి మురిసిపోయారు. ఆ హంసగమన అందంగా అచ్చంగా హంసలా అడుగులు వేసుకుంటూ వెళ్ళి దాన్ని సమీపించి బంధించడానికి చేతులు సాచింది. "ఓహో! రాణీ! నీ చేతులలో చిక్కడానికి నేను రాజుననుకున్నావా" అన్నట్టు ఆ బుజ్జి మేక తుర్రుమని పారిపోయి గుబురుగా పెరిగిన లతల్లో దూరి దాగింది. అప్పుడు ఆ లతాంగి లతల్లో దూరి మేకపిల్లకోసం పక్కకు తిరిగి తొంగి చూసినప్పుడు గులాబి ముల్లొకటి ఆమె చెక్కిలికి గుచ్చుకొని రక్తం కారింది. అప్పుడు ఆ రాణీగారికి ఆ బుజ్జి మేక మీద కోపం వచ్చింది. వెంటనే ఆమె వెనక్కి తిరిగి వెళ్ళిపోయి ఆ మేకను పట్టి తెమ్మని రాజుగారితో చెప్పింది. ఆమె చెక్కిలి పై రక్తం చూసిన రాజుగారి రక్తం వేడెక్కిపోయింది.

వెంటనే రాజుగారు తన ప్రేయసి కోరిక తీర్చడానికి బయలుదేరారు. ఆ రాజుగారు హుందాగా, రాజఠీవితో ఆ బుజ్జి మేకను సమీపించి చేతులు విసిరేరు. 'ఆహా! రాజా! నీ కౌగిట్లో చిక్కడానికి నేను రాణిననుకున్నావా', అన్నట్టు గబుక్కున గెంతి, పొట్టి తోకను వీలయినన్ని ఎక్కువ సార్లు వీలయినంత వేగంతో ఆడించి, అగసూ పారిపోయి పొదలో నక్కింది.

రాజుగారికి కోపం వచ్చింది. పౌరుషం వచ్చింది, శౌర్యం వచ్చింది. రాజసం పెల్లుబికింది. వెంటనే రాజుగారు మత్తేభంలా హుంకరించి మేక మీదకు ఉరికారు. పాము తూసంలా సన్నగా మెత్తగా ఉండి పాములా అతని మెడచుట్టూ ఉన్న సిల్కు పంచె అప్పుడు జారి రాజుగారి కాళ్ళలో పడి చుట్టుకుంది. రాజుగారు బోర్లా పడిపోయారు. చేతి ముణుకులూ, కాలి ముణుకులూ కొట్టుకుపోయి రక్తం చిమ్మింది. అప్పుడు రాజుగారి అహంకారం ఆకాశాన్నంటింది. శౌర్యం చంద్రుణ్ణి తాకింది. రాజుగారు పిట్టల వేటలో ఆరితేరినవారు. అందువల్ల

ఆ మేకను తుపాకితో పిట్టలా కాల్చి తం పాలని నిశ్చయించుకున్నారు. తుపాకి తీసుకువచ్చారు కానీ రాణీగారు ఆ మేకను పట్టితెమ్మన్నారుకానీ, కొట్టితెమ్మనలేదు అందువలన ఆ రాజుగారు ఆ ఆయుధాన్ని ఉపయోగించలేదు


రాజుగారు మౌనంగా రెండు నిముషాలపాటు ఆలోచించారు ఏదో శంక అతణ్ని చుట్టుముట్టింది ఏదో భయం అతణ్ని ఆవరించింది రాణీగారి రక్తం చిమ్ముతున్న చెక్కిలి కళ్ళ ముందు కదిలి, ఆ శంకా, ఆ భయం మరీ ఎక్కువయాయి ఆ బోర్లా పడిపోడం, ముణుకులు కొట్టుకుపోడం, రక్తం కళ్ళచూడ్డం తలుచుకుని రాజుగారు చలించిపోయారు. ఏ గ్రహచారమో, ఏ దైవ శాపమో ఉన్న వెంటాడుతున్నట్టు అనుకున్న రాజుగారి కళ్ళు చీకట్లు కమ్మడం మొదలెట్టాయి మాయ లేడీ - సీతాదేవి కోరికా - శ్రీరాముని దురవస్థ - తలపులోకి వచ్చి రాజుగారికి కొంచెం మతి తప్పినట్లయి 'మాయ మేక - మాయ మేక' అని గట్టిగా అరిచాడు

భవనంలో మూడో అంతస్తుపై కప్పువేసి నాల్గో అంతస్తు కట్టడానికి మట్టి కలుపుతున్న రాజుగారి పనివాడు ఆ అరుపు విని, 'మాయ మేక, దొంగ మేక, దొడ్లో దూరిందా బాబుగారూ!' అని అంటూ, మేక అరుపులు అరుచుకుంటూ వేపకొమ్మ రెమ్మలు చేత్తో పట్టుకుని మచ్చికతో మేకను సమీపించాడు. అప్పుడు ఆ గుంట మేక, నల్ల మేకలా నల్లగా ఉన్న, మేక గెడ్డంలా గెడ్డం ఉన్న అతణ్ని సమీపించింది సదరు ఆసామీ ఆ మేకను చేతుల్లోకి తీసుకుని చంకన పెట్టుకుని, వేపరెమ్మలు మేపుతూ తీసుకుని వెళుతున్నప్పుడు ఆ బుజ్జి మేక మేకను పట్టుకోడం మొదలు మెడకట్టుదాకా ఈ మేకగాడేనా' అన్నట్టు అతణ్ని నఖశిఖ పర్యంతం చూసింది

ఆ ఆసామీ ఆ మేకను రాజుగారికి అప్పగించి వెళ్ళిపోయాడు ఆ రాజుగారు ఆ మేకను ఆ రాణీగారికి అప్పించారు ఆ రాణీ ఆ మేకతో ఆడుకుంది ఆ కుర్ర మేక చెవులు గిర్రున తిప్పుతూ కిర్రెక్కిపోయింది. అసలే అది నోరులేని మేక దాని మేక బ్రతుకు దాన్ది దీన జీవితం. అది పీడిత ప్రాణి నక్కవాతపడ్డ మేకలా, ఆ గుంటమేక గింజుకుంటూంది అప్పుడు ఆ రాణీగారు అలిసిసొలసిన దాన్ని వంటవాడికిచ్చారు ఆ వంటవాడు దాన్ని మొదట వధించాడు తర్వాత చిత్రవధచేశాడు తర్వాత ఉప్పూ కారంవేసి ఉడకేశాడు సుపక్వం చేసి సురుచిభక్ష్యంగా చేసాడు రాజుగారూ - రాణీగారూ ఋతమలర భక్షించారు.

* * *

శరీరం చచ్చినా ఆత్మ చావదట కదా! అంచేత, ఆ బుజ్జిమేక బుల్లి ఆత్మ 'హే! సర్వజ్ఞా! ఈ దీనశిక్షణ నీకు తెలుసట్రా! ఓ దీనరక్షకా!



నువు రాక్షస రక్షకుడివై పోయావట్రా! ఓహో! సర్వాత్మా! ఓహోహో, సర్వేశా! అరెరే! పరమాత్మా! ఇదేనట్రా నీ సృష్టి!!" అని ఘోషించింది

• • •

ఆ మేకల కాపరి, అతడే యజమాని కూడా ఆ సాయంకాలం మంద ఇంటిముఖం పట్టినప్పుడు, తన మేకల్ని లెక్కచూసి, తన బుజ్జిమేక తప్పిపోడం తెలుసుకుని, మేకలు మేసిన ప్రదేశం అంతా వెదికి వెదికి వేసారిపోయాడు. ఏ నక్కా తన బుజ్జి మేకను, తన్నూ, తన మంద బేపినీ కన్నుకప్పి తన్నుకుపోలేదని నిశ్చయించుకున్నాడు కన్నుకప్పే, కుక్కలయినా పసికట్టలేని ఎవరో మనిషి నక్కే తన బుజ్జి మేకను పొట్టన పెట్టుకున్నాడని కూడా స్థిరం చేసుకున్నాడు. చింతపువ్వుల్లా పొట్టమీద తెల్లని మచ్చలున్న తన గారాలబుజ్జి మేకను తలుచుకుని కంటతడి పెట్టాడు.

□□□

రాక్షసీ, నీ పేరు రాజకీయమా? వర్ధిల్లు!

[గత సంచిక తరువాయి]

9

పరీక్షలు దగ్గరపడ్డాయి!

తిమ్మాపురం ఇళ్ళలో దీపాలు జోరుగా వెలుగుతున్నాయి. టీ దుకాణాలు రద్దీగా వుంటున్నాయి. అంత మాత్రం చేత సినిమాహాళ్ళు మూలపడలేదు.

తిమ్మాపురం విద్యార్థులు చదువు వల్ల తమ భక్తి శ్రద్ధల్ని ఆ కొన్ని రోజులే ప్రదర్శిస్తారు.

సంవత్సరం పొడుగూతా చెప్పిన పాఠాల్ని సరిగ్గా ఆ రోజుల్లోనే చదువుతారు, నోట్సులు పూర్తి చేసుకోడాలు, పాత పరీక్షపేపర్లు తిరగవేయడాలో ఆ కాపివి రోజులు బిజీగా గడిచిపోతాయి.

ఆ రోజుల్లోనే విద్యార్థులకి భక్తి భావం గూడా పెరుగుతూంది పరమ భక్తశిఖామణులై పోయే ప్రమాద అప్పుడే.

తిమ్మాపురం దేవాలయాలు విద్యా సమూహంతో నిండి కళకళలాడ తున్నాయి. తిరుపతి వెంకన్నకి డిమాం డెక్కువై పోతోంది.

దేవుడ్ని అడ్డం పెట్టుకుని మనిషి త విధుల్ని మరచి పోవడంవల్ల ఈమధ్య దేవుడిగ్గూడా వొళ్లుమండి పోతోంద తెలుసుకున్న విద్యార్థులు 'అపచారం, మహాప్రభో! ఈతడవకి ఎలాగో లా గండం గడిచే ఉపాయం ఆలోచించ స్వామీ!' అని మరీ మరీ వేడుకుంటు న్నారు.

కొందరు మాత్రం చదవడం పూర్తిగా మాని చిన్నచిన్న కాగితాల మీద రాసుకోవలసిన విషయమంతా రాసుకుని, దాన్ని పరీక్ష పేపర్ల మీద

సీరియల్

జరిగిన కథ — కమామిషు

తిమ్మాపురం పురపాలక సంఘ ప్రెసిడెంటు రామదాసుకు అస్థి అంతస్థు అన్నీ ఉన్నాయి ఆయన వారసుడు చిరంజీవి కాలేజీ ఎలక్షనులో నిలబడి గెలిచాడు.

ఆ కాలేజీలోనే చదువుతున్న శర ప్రసాదంతో పరిచయం పెంచుకున్న సుమతి అకస్మాత్తుగా ప్లేటు ఫిరాయించి చిరంజీవివైపు మొగ్గుతుంది.

చిరంజీవి పుట్టినరోజు పండుగ. తడి, మడి పార్టీలు. సుమతి వగైరాలంతా హాజరు, రామదాసుగారు మర్యాద కోసం వచ్చిన విద్యార్థు లందరికీ నాలుగు నీతి వాక్యాలు బోధించారు.

సుమతి, చిరంజీవుల ప్రేమ గురించి సీతాపతి సత్యంతో చెప్పగా వారిద్దరికీ మాటామాటా పెరిగింది. ఒక రోజున సీతాపతి ప్రసాదును కారులో బీచ్‌కు తీసుకువెళ్ళి సుమతి, చిరంజీవి ఒకరిలో ఒకరు ఏకమయ్యే దృశ్యాన్ని చూపించాడు. —ఇక చదవండి.

సుమతిమాత్రం కేవలం ప్రేమ పరీక్షకే తయారై. అపరీక్షలో ఫెయిలై పోవడంవల్ల బేజారెత్తి 'రేపు నా బతు కేమిటిబాబో'నని దిగులుపడిపోతోంది.

కాలు జారి ప్రేమబురదలో అడుగు పెట్టి మూడు నెలలైపోయింది సుమతికి. తత్ఫలితంగా ఆరేడు నెలల్లో తను తల్లినవ్వబోతున్నాదానటాని తెలుసు కుని తన తొందరపాటుకి కుళ్ళికుళ్ళి ఏడవటం ప్రారంభించింది

శోద్దించే ఉపాయాల ఏర్పాట్లలో వుంటున్నారు. మరికొందరు, ముక్కు మీదఅతిముఖ్యమైన పాఠాన్ని కంఠతా పట్టలాటికి ఆదేద్దామని నిర్ణయించు కుంటున్నారు.

ఇంత బిజీగా గడిచే సీజనులో ప్రేమలూ- వంకాయలూ చర్చించేం దుకు టైమెక్కడిదీ!

కానీ.

తల్లికి చెప్పాలో చెప్పకూడదో నిర్ణయించుకోలేని స్థితిలో దాచడం తరంగాని పృష్ఠరహస్యం తల్లికంట పడిందనే వేళకి తనతోపాటు ఏడుస్తూ కూచోడానికి తోడు దొరికిందని కొంతలో కొంత ఊరడిల్లింది సుమతి తల్లితో జరిగిందంతా పూసగుచ్చినట్లుచెప్పింది అంతావిని_

"ఎంతన్యాయంజరిగిపోయిందేతల్లీ! కారులో వస్తున్నాడుగదా అని సంబరపడ్డాను. మరింతో కాఫీ పుచ్చుకుంటున్నాడని, ఈ సంబంధం కలుపుకో

ఆదివిష్ణు

వచ్చని ముచ్చటపడ్డాను. గొప్పంటి వియ్యమనీ, మీ నాన్నే వుంటే విని ఎగిరి గంతేసివుండేవాడని ఎంతో యిదైపోయేను. వాళ్ళసిరిని చూచి ఔరా అనుకున్నానేగాని వాళ్ళమనసు తెలుసుకోలేక పోయేనే అమ్మడూ! ఎంతెంత రవుడీవేవాడూ! ఇంతాచేసి విన్నెంత మాటనేశాదే సుమతీ! వాడినోరు పడిపోనూ! నీకెంత అన్యాయం చేసేదే కూతురా," అని ఏడ్చింది తల్లి, తల్లి వివరిస్తున్నదుస్థితిని విని విలవిల్లాడిపోయింది అమ్మడు సుమతి!

అసలు జరిగిందిది ఆరోజు సుమతి చిరంజీవితో అన్నాగదా

శుభవార్త చెప్పనా!

"నీ నోటినుండి శుభవార్త కాకుండా దుర్వార్త వింటానా సుమీ! చెప్పు తొరగా" అన్నాడు చిరంజీవి

సుమతి సిగ్గుపడుతూ అన్నది

"మీరు త్వరలో తండ్రి కాబోతున్నారు."

అది విని పక్కలో బాంబు పడినట్లు ఉలిక్కిపడ్డాడు చిరంజీవి.

చిరంజీవి ఏమీ మాటాడక పోవడం నంచి మళ్ళా సుమతి మాటాడింది పాపం....

"ఏమిటలా అయిపోయారే!"


"ఎలా అయిపోయేనూ! నేను మామూలుగానే వున్నానే!"

"మాములుగా వున్నారా! అంటే! ఆనందంగా లేదా? నే చెప్పింది శుభవార్తకాదా?"

"ఏమిటది"

"అదే, మీరుతండ్రి కాబోతున్నారని_"

"ఎవరు?నేనా? సుమీ!.. ఏమిటో నువ్వివాళ వింతగా మాటాడుతున్నావు"



"నేనా?" అన్నది సుమతి అందోళనగా.

"అవున్నవ్వే! నాకిన్నేళ్ళొచ్చి పెళ్ళి చేసుకోలేదు. నేను తండ్రిని కాబోవడమేమిటి? అది శుభవార్తని నువ్వు డిక్లేర్ చేయడమేమిటి?"

"అంటే"

"ఇంకానయం. ఈ శుభవార్త నాకు చెప్పేవు గనక బతికిపోయేం. ఈ సంగతి మా నాన్నకి తెలిస్తే నా డొక్క చించి డోలు కట్టేయగలడు."

"ఏమండీ—"

"నేనుఅబద్ధం చెప్పను సుమీ, నిజంగానే డోలు కట్టేయగలదు."

"మరి..మరి.."

"ఏమిటా మరి? ఇంక గోల చేయకు. కొంపముంచి శుభవార్తంటావే?"

"కొంప ముంచింది నేనా?"

"మరినేనా?"

"ఏమిటండీ మీరు మాటాడేది? నాకేదో భయంగావుంది."

"ఇవతల నాకూ దిటోగానేవుంది!"

నన్ను-నన్ను అన్యాయం చేస్తారా"

"నన్ను బతకనివ్వవా?"

"ఆ రోజు బీచ్‌లో మీరన్న మాటేమిట?"

"అన్నాను అక్కడేనా? రాజుగారి తోటలోనూ అన్నాను. మొత్తంరెండు సార్లుఅన్నాను. అవునా? రెండుసార్లు అన్నంత మాత్రాన నా మెడకి ఉరి వేస్తావా?"

"అయితే నన్నిప్పుడేం చెయ్యమంటారు?"

"ఆలోచించి చెబుతాను."

"ఆలోచిస్తారా?"

"అవునేం చేయమంటావ్? ఇంత ప్రమాదం నెత్తినెక్కి కూచుంటుందని తెలిస్తే-క్షణంలో నీకుచక్కటి సలహా ఇచ్చి ఉందును. ఇప్పుడీప్రమాదంగురించి తెలీదుకనుక ఇప్పుడుఆలోచించా లంటున్నాను. ఏంతప్పా"

సుమతి చేతుల్లో తనమొహాన్ని దాచుకొని ఘొల్లున ఏడ్వడానికి ప్రయత్నించింది.

వెంటనే ఆపిల్లచేతుల్ని తనచేతుల్లోకి తీసుకొని ఆమె మొహంలోకి చిన్నగా చూస్తో చాలా కరెక్ట్‌గా అన్నాడు చిరంజీవి.

"ఏతవమాకు ఐడియా వచ్చింది నేనుచెప్పేది పూర్తిగా విను. కంగారు పడకు. నేనుపెళ్ళి పెటాకు ల్లేకుండానే తండ్రినై పోయేనంటే నాన్ననన్ను తన్ని కరవరపే గాకుండా పెద్దవాళ్ళందరో మనల్ని అల్లరి పెట్టేస్తారు ఆతర్వాత మనం పెళ్ళి చేసుకున్నా ముందుముందు మనకు సుఖాలుండవ్. అందుచేత మనసుఖం కోసంఒక ఉపాయం చెబుతాను. పాటించు మనూళ్ళో మంత్రసాని రాజమ్మ పుట్టబోయే పిల్లల్ని మాయం చేయడంలో నెంబర్ వన్‌హాండ్. నువ్వాక తడవ అక్కడికి వెళ్ళు నీకంత భయంగా వుంటేకూడా నేనూవస్తాను రాజమ్మచేతిలో వందోవెయ్యో పెడతాను. అనువుగాని వేళలో మనమధ్య కిరికిరిపెట్టిన అడ్డాన్ని రాజమ్మ తొలిగించిపారేస్తుంది. అనకనువ్వు కన్యవే! ఆతర్వాత మనంహాయిగా పెళ్ళిచేసుకుని లీగల్ వారసుడ్ని కందాం. ఓకె? ఈ రహస్యం దాచేస్తే మానాన్న మరిక నోరెత్తడు. పెద్దలు ఛీపొమ్మని మనల్ని గెంటవతల పారేయరు. ఏవంటావ్ సుమీ!"

సుమతి ఏమీ అనకుండానే ఘొల్లున ఏడ్చేసింది. ఏడుస్తూనే అతని పాపజాన్ని తిట్టింది. భ్రూణహత్య మహాపాపమే గాకుండా అది మనిషిలోని దుష్కార్యాన్నీ నీచాన్నీ చాటిచెబుతుందని హెచ్చరించింది.

ఆ తర్వాత అతన్ని తిట్టేందుకు పదాలు దొరక్క ఓపికలేకా తన రెండు కళ్ళనీ రెండుచేతులతో మూసుకుని సొమ్మసిల్లి పడిపోయింది.

లేచి, కళ్లు తెరచి చూచినప్పుడు చిరంజీవిలేడు!

ఆ తర్వాత సుమతెవరో తెలీనట్టు ప్రవర్తించేడు చిరంజీవి. ఈ ప్రేమజ్వాన్ని యింకా దూరం చేసే నిమిత్తం అతను కొన్ని యితర కార్యక్రమాల్లో పూర్తిగా మునిగిపోయేడు.

సైకిల్ షెడ్డులు కట్టించాలి!

[illegible] తగ్గించాలి!

అధ్యాపకులూ! మీకు నోరున్నది పాఠాలు చెప్పేందుకే గాని టూమచ్‌గా మాటాడేందుకు కాదు! వగైరా వగైరా నినాదాల్లో, వాటి తాలూకు సమ్మెల్లో చిరంజీవి తల దూర్చేశాడు.

[నీ మనసుని తినేసే సంఘమనే ఎదురు పడితే - దాన్ని మింగే ఉపాయాన్ని చేబట్టి దేశమ్మీద పడు. నీ కాలికింద నేల కదిలే ప్రమాదమొస్తే - మొత్తం భూమికే ఎసరు పెట్టు! నువ్వు సుఖంగా వుండేనే నీ పక్కవాడు సుఖంగా వుంటాడు. నీకు లేని సుఖం వాడికెందుకు, నువ్వేం చెబితే అది అక్షరాలా పాటించే గంగిరెద్దుల్ని నీ యిష్టానుసారం నడిపించే ప్రజ్ఞ నీకుండాలి. - ఇక్కా? నీతి చంద్రికల్ని చిరంజీవి ప్రేమవ్యాకరణంనుంచే తెలుసుకోడం ప్రారంభించేడు.]

సుమతి తల్లియ్యేందుకు రోజులు దగ్గర పడుతున్నాయి. ఈ క్వాలిఫికేషన్తో ఆ పిల్ల ఇల్లు దాటేందుకు భయపడి, కాలేజీకి రావడం మానుకుంది.

• • •

సీక్కా కోసం సిరిపల్లె వెళ్ళేందుకు ప్రసాదం బస్టాండుకి వచ్చేడు. ఆ బస్టాండులో అతను సుమతిని చూసేడు.

సుమతి గబగబా ప్రసాదం దగ్గరకొచ్చి నిలబడి వేగంగా మాటాడింది.

"మీతో నేను అర్జంటుగా మాటాడాలి. పార్కుకి వస్తారా?"

"నేను అక్కడ దగ్గరికి వెళ్ళాలి."

"వెళ్ళండి. తప్పకుండా వెళ్ళండి. కానీ, నాకోసం - ఒక్క అరగంట... అరగంట చాలు.... ప్లీజ్ కాదనకండి" అన్నదామె కళ్ళనిండా నీళ్ళు నింపుకుని

సుమతి కళ్ళలో నీళ్ళు చూచి ప్రసాదం ఉలిక్కిపడ్డాడు.

"మీ రూమ్‌కి వెళ్ళేను. మీరు బస్టాండుకి వచ్చినట్టు తెలిసి - తిన్నగా యిక్కడికే వచ్చేను. కాదనకండి.

మొన్నటి మొన్నటి వరకూ మీరు నాకు ముఖ్యమైన స్నేహితులు....పోసింది., ఇవాళ.... మీతోనే అవసరం వచ్చింది రండి.... పార్కకెళదాం....ప్లీజ్."

ప్రసాదం పార్కువేపు సుమతితో పాటు నడిచేడు.

పార్కులో వాళ్ళిద్దరూ ఒకమూల కూచున్న తర్వాత సుమతి తన కథ వినిపించింది....

"....అతను నాకింత అన్యాయం చేసినట్టు నేనెవరికీ చెప్పుకోలేదు. మొదటిగా మీకే చెప్పుకుంటున్నాను. ఎందుకో తెలుసా ప్రసాదంగారూ? చెప్పనా? నేను చిరంజీవిని పెళ్ళాడి, తద్వారా నా అదృష్టాన్ని మీకుగొప్పగా చెప్పుకుందామనుకున్నాను. అదొక రకమైన ఆత్మతృప్తి! మీరు నన్ను అవమానించినందుకు, నేను మాడి మసైపోలేదు. పై పెచ్చు వెలిగిపోతున్నానని మీకు తెలియజేయడంతో నా 'కసి' చల్లారుతుందనుకున్నాను.... కాని.... ఇప్పుడు నేనే ఓడిపోయేను. చాలా దారుణంగా, హీనంగా.... ఈ తప్పు చిరంజీవి ఒక్కడిదికాదు.... నాకూ వుంది భాగం. ఇప్పుడు నేనేం చేయను? చిరంజీవిని చంపుదామనుకున్నాను. ఆడదాన్ని గదా.... చాతకాలేదు. ....చిరంజీవిని చంపమని మీకు చెప్పడంలేదు. చెప్పను గూడ. నాకు మగదిక్కుగా సత్యం ఒక్కడే వున్నాడు. వాడుత్త అకతాళవాడు! వాడికి నాసమస్య వినే ఓపికావుండదు! అమ్ముంది. అదదిక్కు. నన్నపోయిం తర్వాత రోడ్డెక్కి ఎరగదు. పైగా నాకు తగిలిన దెబ్బతో అమ్మ మంచం ఎక్కేసింది! ... ఇంక నాకెవరున్నారు ఎవరు! నా దీనావస్థను అర్థం చేసుకుని నన్ను ఓదార్చేదెవరు?.... ఒక్కటే ప్రయత్నం మిగిలుంది. రామదాసు

గారికి నా దుస్థితిని తెలియజేసుకోవాలి, మమ్మల్ని కనికరించి. మాకు పెళ్ళి చేయవలసిందిగా వారిని వేడుకోవాలి. నాకై నేను వెళ్ళాలంటే....భయం.... అయినా వెళ్ళక తప్పదనుకుంటే వెళ్ళ గలను, కాని ఏం లాభం.... మీకు చెప్పినదంతా వారికి చెప్పలేను.... అందుచేత మీరు నాకు తోడు రండి. నాకు అండగా నించోండి ప్రసాదం.,. ఈ సాయం చేయండి ప్లీజ్!"

ప్రసాదానికేం చెప్పాలో తోచ లేదు. అందుచేత అతను మౌనంగా వుండిపోయేడు.

మళ్ళా సుమతే అన్నది—

"రామదాసుగారు సహృదయులని విన్నాను. మా విషయంలోనూ ఆయన సహృదయంతో వ్యవహరిస్తే నాకథ.. ఈసుమతికథ.. సుఖాంతమే అవు తుంది.. అలా కాక నాగీత సరిలేకపోతే ప్రాణత్యాగమొక్కటే నాకురాసిపెట్టి వుంది ప్రసాదంగారూ! అదొక్కటే మార్గం.... నాఅవివేకానికీ, నాతొం దరపాటుకీ అదొక్కటే శిక్షకాసీ!.. కాని.. ప్రసాదంగారూ! అమ్మవుంది చూసేరూ.. పాపం.. నాతర్వాత అమ్మ ఏమైపోతుందంటారు? నన్నుప్రాణ సమానంగా పెంచింది.. నాన్నలేని కొరతనాకు తెలియనివ్వలేదు. మరి.నేను చచ్చిపోతే అమ్మకెంత కష్టమో చెప్పండి?.. కనీసం ఊహించండి.. నేనుబతికి అమ్మనిసుఖపెట్టాలంటే రామదాసుగారు సవ్యంగా వ్యవహ రించాలి. ఇదిరెండు ప్రాణాల సమస్య! ఒక్క ఆడదాన్ని.. నాచాతనవుతుం దంటారా? అంతధైర్యం నాకున్న దంటారా?.. ..వారితో నేనొక్కర్తి ని మాటాడి ఈసమస్యని పరిష్కరించ గలననే నమ్మకం మీకుంటే. మీరు తిన్నగా, మీకేంపట్టనట్టు సిరిపల్లె వెళ్ళిపొండి.. మీఇష్టం.. చెప్పవలసిన దంతా చెప్పేను. తర్వాత మీయిష్టం."

ప్రసాదం లేచి నించున్నాడు.

"వెళ్ళిపోతున్నారా?" అనడిగింది ఆందోళనగా సుమతి.

"సిరిపల్లె వెళ్ళను. తల్లితండ్రులకీ అన్నదమ్ములకీ మాత్రమేచెప్పవలసిన మీకథ. నాకు చెప్పేరు. వినిపూరు కుంటే మీరునాకిచ్చిన గౌరవాన్ని, స్థానాన్నీ దక్కించుకోలేని వాడినవు తాను. అలనాడెప్పుడో మీతొందర పాటుప్రేమని తృణీకరించేను. నిజమే. ఇవాళ్ళ మీరిచ్చిన గౌరవాన్ని మాత్రం కాదనను. అనలేను. నాచాత నైనసాయం నేను తప్పకుండా చేస్తాను." అన్నాడు ప్రసాదం.

సుమతి కళ్ళల్లో నీళ్లు మరీ ఉధృ తంగా పొంగి వచ్చాయి. మోకాళ్లమీద తలవొంచి అన్నది—

"థేంక్సండి. చాలా థేంక్స్."


• • •

రామదాసుగారు మేడమెట్లుదిగి వస్తుండగా హాల్లో సోఫాలోకూచున్న, ప్రసాదం వినయంగా లేచినించున్నాడు చేతులురెండూ జోడించి నిలబడాడు.

మీరు కష్టపడి సంపాదించుకొన్న సొమ్ముకు సరియైన విలువగల సైకిల్ కొనదలచుకున్నారా? హెర్క్యులిస్



ప్రతీపైసాకూడ మీరు కష్టపడి చమటఊడ్చి సంపాదించుకున్నారు. మీరు కూడబెట్టిన అమూల్యమైన సొమ్మును సరియైన విలువగల సైకిల్ మీద పెట్టాలి కద ?
హెర్క్యులిస్‌ను కొనండి. దానికి మీరు ఆశించే అన్ని లక్షణాలువున్నాయి — బలిష్టత, సాఫీగా పోవడము కచ్చితము, వేగము, మన్నిక.
అది సహజమే.
హెర్క్యులిస్ — ఆగ్నేయ ఆశియాలో అన్ని సౌకర్యాలుగల పెద్ద ఫ్యాక్టరీలో నిర్మించబడింది. కలకాలం మీ జీవితమంతా మీకు సేవజేస్తుంది. భారతదేశమందంతటా 3,000,000 మంది హెర్క్యులిస్‌నే విశ్వసించేవారిలాగే మీరు హెర్క్యులిస్‌ను విశ్వసించవచ్చు.
హెర్క్యులిస్ ఒక్క సైకిలేకాదు-మీ జీవిత కాలపు నేస్తము.
భారతదేశములో తయారుచేయువారు: టి. ఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు. మద్రాసు-53.
ప్రొప్రైటర్లు: ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనుమతిని పొందినవారు.
* రిజిష్టర్ ట్రేడ్‌మార్కు -
ది హెర్క్యులిస్ సైకిల్స్ & మోటార్ కో., లిమిటెడ్ యు. కె. వారిది.



TIC-H 5422

రామదాసుగారు తిన్నగా వచ్చి ప్రసాదం ముందున్న సోఫాలో కూచున్నారు. కూచుని అన్నారు.

"నువ్వూ కూచో!"

ప్రసాదం సోఫాలో ఒదిగిఒదిగి కూచున్నాడు. ప్రసాదాన్ని చాలా పరిశీలనగా చూచేరు. రామదాసు. ఇంకా చూస్తూనే, ఉలిక్కిపడి చూపుమార్చుకున్నారు.

ఎవరితను! అనిగూడ అనుకున్నారు

"నీపేరేమిటి?" అని అడిగేరు.

"ప్రసాదం!"

"మా వాడితోపాటు చదువు కుంటున్నావా?"

"అవునండీ!"

"ఆ..ఏమిటి నాతో నీకొచ్చిన అవసరం? అర్జంటా?

"సావకాశంగానే మాటాడవలసిన విషయం. నేనొచ్చింది నాపని మీదకాదు. మీరు చేయబోయే సాయం కూడా నాకుకాదు."

"ప్రొసీడ్!"

"అసహాయ స్థితిలోవున్న ఒకఆడపిల్లతరపున వచ్చేను."

రామదాసు సాలోచనగా ప్రసాదం మొహంలోకి చూశేరు. (అదేరూపు!) ఆమొహాన్నిచూచి మళ్లీభయంతో చూపుమార్చు కున్నారు.

"ఆఆడపిల్ల గూడా మీతోపాటు చదువు కుంటుందా?"

"అవునండి!"

"సే సో! అయితే అడపిల్లలు- అందునా- అసహాయ స్థితిలోవున్న ఆడపిల్లకి నువ్వు లీడరువా?"

"ఆమె నా స్నేహితురాలు!"

"రైట్.. విషయం చెప్పు."

ప్రసాదం సర్దుకూర్చున్నాడు. కథనెమ్మదిగా ప్రారంభించేడు.

"నేనుచెప్పేది పూర్తిగా వినండి. న్యాయాన్యాయాలు విచారించండి. న్యాయమేదో మీరేచెప్పండి. మీరుపుర ప్రభువులు. మీ ఏలుబడిలో మేము వున్నాం. మీరు న్యాయాన్ని, ధర్మాన్ని కాపాడే రక్షకులు. ఈపవిత్రమైన విధి నిర్వహణలో చుట్టరికాలూ, ఆత్మీయతా ఈ మొదలైన వాటికి మీరు లోబడరు. విధి నిర్వహణని నిర్లక్ష్యం చేయరు. చేయకూడదు గూడాను."

"ఉపోద్ఘాతం నా కొదిలేయ్. చెప్పవలసిందేదో తిన్నగా చెప్పు."

"ఆడపిల్లపేరు సుమతి!"

"నీ స్నేహితురా లన్నావుగదూ! కానివ్వు."

"మీ చిరంజీవి సుమతిని ప్రేమించేడు. పెళ్ళికూడ చేసుకుంటానని మాటిచ్చాడు. సుమతితో చిరంజీవి చాలా దగ్గరైపోయి, ఇద్దరూ ఒకటేలా తిరిగారు. బహుశా- చిరంజీవి మీకా విషయం చెప్పివుండడు. ఇప్పుడు గర్భవతి. సుమతిని యిప్పుడు పెళ్ళి చేసుకోనని, గర్భస్రావం చేసుకున్న

మీదట తననిర్ణయం చెబుతానని చిరం జీవి సుమతితో అన్నాడు. పెళ్ళికాక మునుపే అతను తండ్రయినట్టు మీకు తెలిస్తే, మీ రు త న్నే ం చేస్తారోనని అతని భయంట. ఈసమస్య మీచేతుల్లో పెడుతున్నాను. మీరుపెద్దలు. చి ర ం జీవికి తండ్రే గాకుండా- మాఅందరికీ పితృ సమానులు .మీరువాళ్ళ తొందర పాటుని క్ష మి ం చి, వాళ్ళవివాహాన్ని మీచేతుల మీదుగా జరిపిస్తారని ఆశతో వచ్చేను. ఈ మే లు చేయండిసార్!" అన్నాడు ప్రసాదం.

అంతవిన్న రామదాసు నిశ్చేష్టులై పోయారు!

గతంలో ఒకానొక సీసా దెయ్యంలా వచ్చి వారివెన్నుమీద గట్టిగా చరిచి నంత పనైపోయింది! చిరంజీవి చేసిన పాడుపనిని వా ది లి పె ట్టి గతంలో దయ్యాన్ని తలచుకుని వారు నిశ్చేష్టు లయ్యారు.

తండ్రికి తగ్గకొడుకునే కన్నారని వా రు చ ప్పు న గ్రహించి తలొంచు కు న్నా రు. మళ్లాతలెత్తి సమయానికి గుండెల్లో గూడు కట్టుకున్న భయానికి తొర్లొచ్చి పారిపోవడమే గా కు ం డా, ఆకాశీ స్థలంలో వెర్రికోపం ప్రకాశించి తిషవేసింది, ఆయనచాలా నెమ్మదిగా అన్నారు-

"అవునోయ్ ప్రసాదం- ఇదంతా నన్ను నమ్మ మంటావా?"


"మీచిరం జీవినిగూడా అడగండి సా ర్! అవసరమైతే సుమతినిగూడా తీసుకొస్తాను. ఇద్దర్నీ ఏ ం చో బె ట్టి నిజాన్ని తెలుసుకోండి సార్!"

రామదాసు మ రి ం త లౌక్యంగా అన్నారు.

"అడగొచ్చనుకో. తర్వాత ఎల్లాగో అడుగుతాను. తప్పుతుందా మరి? సమస్యంటూ నెత్తినెక్కి కూచున్న తర్వాత, దాన్ని మోస్తూ తిరగడం నా కలవాటులేదు. అదలావుంచు. ముందు నేను నిన్ను కొన్ని ప్రశ్నలు వేస్తాను. జవాబు చెప్పాలి."

"అడగండి"

"ఏ తండ్రీ తనకొడుకుని దోషిగావప్పు కోడు. అట్లాటిది- నేనెంతటి పురప్రభు వు నై నా, జనవాక్యం నమ్మలేనుగా. వాడునిజానికి నాకంటికి రామచంద్రుడే! నేనుగనక, పు ర ప్ర భు వు పదవిలో వున్నాను గనుక, నాబిడ్డని దూషించి నువ్వుక్షేమంగా వున్నావ్. నాకీ పదవి గాని, ఈపెర్సు నాలిటీగాని లేకుండా వుండివుంటే ను వ్వి ం కా నాఎదుట కూచునే అ వ కా శం- చిరంజీవిపేరు వినడంతోటే పొగొట్టుకునే వా డి వి. అఫ్‌కోర్స్- నీకుచిన్న గాయంగూడా ప్రసాదించి వుందును. సరె, మావాడు


నవ్వుల మధురిమ
ఎప్పుడైనా రుచి
చూశారా?
ఫాంటా ఆరంజి
రుచినేమందును?
మరిమరీ దాహం కావాలని
పించును!
ఫాంటా కోకా-కోలా కంపెనీవారి ఉత్పత్తి
CMCF-3-152-TEL

దుర్మార్గుడంటున్నావ్. నీమాటే నమ్ముదాం. సుమిత్రకి చిరంజీవి ఎంతటి ఫ్రెండో, నువ్వూ అంతటి ఫ్రెండువే లేకపోతే. ఆపిల్లసొంత విషయాన్ని- దర్టీలవ్ స్టోరీని నీకెందుకు చెబుతుంది? క్వొశ్చెన్ నెంబర్ టూ- ఆపిల్లకి మావాడెంత దగ్గిరో, నువ్వూ అంత దగ్గిర్లోనే వున్నావు గనుక, నువ్వెందుకు చేసి వుండకూడదు. నువ్వు చేసిన పాపాన్ని మావాడికి అంట గట్టుతున్నావని నే నంటే నువ్వేమంటావ్?

ప్రసాదం అకస్మాత్తుగా లేచినించున్నాడు.

"సార్!" అన్నాడు ఆవేశంగా.

"కూర్చో! నువ్వు వెధవ్వి అనినేను అన్నానో లేదో గావుకేక పెట్టి వించున్నావ్! నా అంతటి వాడివి, ఒక ప్రభుత్వనిపట్టుకుని మీఅబ్బాయి వెధవ య్యేడంటే నేనేమైపోవాలి? వెళ్ళిపో పిచ్చివాడా! అనుభవంలేని పనుల్లో తలదూర్చకు. ఏదైనా మాటాడదలచుకుంటే ఆపిల్లేవచ్చి మాటాడుతుంది. నీకెందుకీ శ్రమ చెప్పు! ఇది ప్రేమగోల తల్లో, తండ్రో- అన్నో తమ్ముడో తప్పించి దీంట్లో మూడోవాడెవ్వడూ చెయ్యి పెట్టడానికి వీల్లేదు. వెళ్ళిపోయింక." అన్నారాయన లేచివెళ్ళిపోతూ- మేడమెట్లెక్కుతూను.

ప్రసాదానికి వెర్రికోపం వచ్చింది. కోపాన్నంతా అతి ప్రయత్నంమ్మీద దిగమింగుకుని, ఒకేఒక్క మాట అన్నాడు-

"ఏమిటో అనుకున్నాను. ఇవ్వుడర్థమైందిసార్- కిరాతకం రాజకీయం కలిపే బతుకుతాయని!"

(సశేషం)



మీ కోసము...అపూర్వమైన సౌందర్యము,
రోజంతా తాజాదనము...
రెండు విధములుగా పనిచేసే సింథాల్ సబ్బుతో
సింథాల్‌లో ప్రపంచములో
కెల్ల ఎంతో బాగుగా పనిచేసే క్రిమినాశిని జి-11
(హెక్సాక్లోరోఫీన్) ఉంది
జి-11 గల సింథాల్ మాత్రమే
మిమ్మల్ని అందముగా
తాజాగా ఉంచగలదు



సింథాల్ నిజంగా దుర్గంధ నివారిణి సబ్బు

Interpub/ GS/20A TL

నేటి సినిమా

వినోదానికీ విజ్ఞానానికీ సాధనం

సినిమా. సామాన్యులు మధ్యతరగతి వారూ, సంపన్నులూ అందరూ ఆబాల గోపాలమూ చూచి ఆనందించే కళ సినిమా. కళ కళకోసమే కాదనేది నిర్వివాదమైన విషయం. కళ ప్రయోజనాత్మకమైనది. మానవుల హృదయాలలో సంస్కార బీజాలను వెదజల్లి అవి చిగిర్చి పుష్పించి ఫలించేలా చేయగల సామర్థ్యం కళకుంది. మానవ హృదయాలను స్పందింపచేసి ప్రేమ కరుణ సహానుభూతి సమవేదన మొదలైన మానవ భావాలను జాగృతం చేయగల ఈ శక్తి కళకుంది. విశేషంగా తెరమీద చూస్తున్న సంఘటనలు ప్రేక్షకులను తన్మయులను చేయటం వారు ఆ పాత్రల సుఖదుఃఖాలలో పాలుపంచుకోవడం జరుగుతుంది. తమ నిజజీవితంలో దుఃఖమూ ఉద్వేగమూ, సంభ్రమాశ్చర్యాలూ, తీవ్రమైన ఉత్సుకత ప్రేక్షకులను ముప్పిరిగొనేలా చేస్తాయి. వారు ఏడుస్తారు. పాత్రలతో కలసి నవ్వుతారు. తామే ఆ పాత్రలమయినంతగా తమకే ఆ సుఖదుఃఖాలు చెందినంతగా.

ఇటీవల నేను విన్న సంఘటన ఒకటి. ఇద్దరు మేధావులు మనుషులు మారాలి సినిమా చూడటానికి వెళ్లారు. ప్రక్కప్రక్కనే కూర్చున్నారు. అపరిచితులుగానే సినిమాలోని సంఘటనలు వారిని కలచివేశాయి, దుఃఖం పొర్లి వచ్చింది. వారి జేబుగుడ్డలు తడిసిపోయాయి. పూర్తిగా వారు తెరమీది సంఘటనలలో లీనమయ్యారు, తరువాత వారికి తెలివి వచ్చింది. తమ గంభీరమైన వ్యక్తిత్వాలు గుర్తుకొచ్చాయి వారికి. ఇరువురూ ఒకరు చూచారేమోనని మరొకరు (ఇలా ఏడుస్తుండగా] సిగ్గుపడ్డారట. ఇలాంటి సంఘటనలు కొల్లలుగా జరిగి ఉంటాయని నా ఉద్దేశం ఆ సినిమాను గురించి.

పెరల్ బక్ వ్రాసిన ఒక నవల చదువుతూ నేను ఒకప్పుడు చాలా ఆశ్చర్యపోయాను. చాలా రోజులు ఆ నవలలోని సంఘటనలు కళ్ళముందు

కట్టినట్లుగా మెదిలేవి. ఇప్పటికీ కూడా మెదులుతున్నాయి. స్త్రీ మన స్తత్వాన్ని ప్రేమనూ మాతృ హృదయాన్ని ఆమె ఎంత అద్భుతంగా చిత్రించారో దేశకాల అంతరాలతో సంబంధం లేకుండా ప్రతి స్త్రీ తనకు చెందిన మనోభావనలనే చిత్రించినదా? అను కునేంత సహజంగా ఉంది ఆ నవల లోని ప్రధాన పాత్ర చిత్రణ.

కొన్ని ప్రపంచ విఖ్యాత నవలలు చదివినవారు నిద్రలో కూడా వాటిని గురించి కలవరించే పరిస్థితులనుగురించి మనలో చాలామందికి తెలియక పోవచ్చు. ఇతివృత్తం జీవితానికి చేరువగా ఉన్నప్పుడు, పాత్రలు సజీవంగా మలచబడినప్పుడు వీటితోపాటు శిల్పనైపుణ్యం కూడా ప్రతిభావంతంగా ఉన్నప్పుడు ఆ రచనకు, ఆ కళకు అమరత్వం సిద్ధిస్తుంది. అలాగే ఒక సినిమా ఇంపుగా ప్రజలను ప్రభావితులను చేయటానికి ముఖ్యమైనది దానికి ఎన్నుకున్న కధావస్తువు. తరువాత దర్శకుని కళాత్మక ప్రతిభ. నటీనటుల సామర్థ్యమూ, మాటల పాటల రచనా పటుత్వమూ ఇవన్నీ కలిసి చిత్ర విజయానికి తోడ్పడతాయని నిర్మాత దృక్పధం సంస్కృతీ విలువలపట్ల కూడా ముఖ్యమైనదే.

బాధ్యతాయుతమైన దృక్పథంగల స్త్రీ పురుష లెవరైనా చూచి మెచ్చుకో దగ్గ సినిమాలు అపురూపంగానే ఉన్నాయి. కొన్ని సంస్థలు మాత్రమే అలాటి కృషి చేస్తున్నాయి. చాలా భాగం సినిమాలు చూచి అందులోని మన సాంస్కృతిక విలువల క్షీణతకు ఆవేదన పడవలసి వస్తోంది వాస్తవికంగా ఆలోచించేవారెవ్వరైనా.

మన సంస్కృతి ఏమైంది? మనం ఏ దిశగా పోతున్నాం? అని ప్రశ్నించుకుంటే నిజంగా మనం బర్బరత్వాన్ని ఆహ్వానిస్తున్నాం. జూదప్పను ఆరాధిస్తున్నాం. సున్నితమైన సుకుమారమైన అభివ్యక్తిని చంపుకుంటున్నాం. కళాతృష్ణను పూడ్చిపెడుతున్నాం. వెకిలితనాన్ని స్వాగతం చేసుకుంటున్నాం. మనిషిలోని సున్నితమైన ఐక్యత భావాలను తట్టి మేల్కొల్పి వాటిని ఖరీదుచేసి లాభాలు ఆర్జించుకుంటున్నాం. ఆత్మ వినాశనకర విధానాన్ని ఎంతో అమూల్యంగా భావిస్తున్నాం.

జీవితంలో ప్రేమఅనే అమూల్యమైన భావనతో నేటిమన సినిమాలలో అర్థం నాయకీ నాయకులు పార్కులలో దొర్లటం. అసహజంగా డ్యూయెట్లు పాడటం. వికృతపెక్కును ఉద్దీపింపచేసే ద్వ్యర్థగీతాలు ఆలాపించటం.



"క్రోటీశ్వరుడు" లో జయలలిత, శివాజీ మొదలగువారు

దీనికంతటికీ ప్రేక్షకులే బాధ్యులు అంటున్నారు నిర్మాతలు. ఇది క్షమించరాని ఆత్మవంచన. వికృత దృశ్యాలు చూచి విపరీతంగా ఈలలువేసి చప్పట్లు చరిచి వికృతంగా అరుపులు అరిచే ప్రేక్షకులుకూడా ఒక దేశభక్తి పూర్ణమైన ఉదాత్త దృశ్యాన్నిగానీ, కరుణ రసపూర్ణమైన ఘట్టాన్నిగానీ చూస్తున్నప్పుడు ఎంతో గంభీరంగా అయిపోతారు. హాలులో ప్రశాంతత అలముకుంటుంది. చీమ చిటుక్కుమన్నా వినిపించేంత నిశ్శబ్దత వాతావరణం వ్యాపిస్తుంది. ఇదిచాలా వాస్తవం. ఈవాస్తవాన్ని మరుగు పరచి మానవ సహజమైన బలహీనతలనూ, అవిద్య అజ్ఞానులతో అబ్బిన మనిషిలోని వికృత తత్వాన్నీ వ్యాపార సాధనంగా వాడుకుంటున్నారు నిర్మాతలు.

"సహనాంతర సీమల కేద్దారికు లైననేమి" అనేఆత్మ విశ్వాసమూ చిత్తశుద్ధికల రచయితలు (కవులు) సంఖ్య క్రొంవడింది. అందుకే పచ్చ రూపాయలనోట్ల కోసరం ఎంతపచ్చి అసభ్య పదజాలన్నియి నా రచిస్తున్నారు సినిమా పాటలలో.

సినిమా అంటే జూదంగా మారింది. నల్లడబ్బులు చేతికివస్తే సినీ నిర్మాత కావాలన్న ఉబలాటం చాలామందిలో వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో డబ్బు ఆర్జించడం సులభమైన ఈకోణంలో ఆడబ్బును వినియోగించడంలో కావలసిన సంస్కారం ఆర్జించటం సులభంకాదు.

అందుకే మనషిలోని మూఢనమ్మకాలు పెచ్చు పెరిగి ఆత్మవంచనా శిల్పం వృద్ధిచెంది బాలాజీభక్తి మితిమీరిపోతోంది. కనకదుర్గా మహాత్మ్యం, సత్యనారాయణ మహాత్మ్యం, వెంకటేశ్వర మహాత్మ్యం, ధనంమహాత్మ్యంతో మిళితమైపోయాయి.

కత్తియుద్ధం సన్నివేశం ప్రేక్షకులను ఉక్కిరి బిక్కిరిచేసే ఒకసెంటిమెంటు అతికినా అతక్కపోయినా ఎక్కడో ఒక్కచోట ఓ దేశభక్తి గేయం. మధ్యయుగాల నాటి పాతివ్రత్యం. ఒకవంక అతి చులకనగా స్త్రీపై ఆమె అవయవాల వంపు సొంపులతో లాభసాటి వ్యాపారం చేస్తూసజీవత లేని నిర్హేతుకముగాని మనమూ, ఎంగిలి రచనా ధోరణులూ (అంటే పదేపదే ఇతివృత్తాలలో సామ్యతఉన్న అనుకరణలు) ఇవీనేటి సినిమాకు కావలసిన హంగులు. స్వాతంత్ర్యోద్యమం ప్రభావం మనసినిమా రంగంపై బడికొన్ని మరుపురాని చిత్రాలు ఒకప్పుడు వచ్చాయి. ఆరోజులు తరువాత చెదరు మదురుగా తప్ప.

సహజమైన వినోదమో, విజ్ఞానమో సాంఘిక ఆదర్శాలనో చిత్రించే చిత్రాలు రావటంలేదు.

మనవారు ఇతివృత్తాల ఎన్నిక కొరకు శ్రమించటంలేదు. ఈనాటి సమాజంలో సమస్యలు కోకొల్లలు. ఒక్కొక్క సమస్యను తీసుకొని ప్రజలను ప్రభావితులయ్యేలా సినిమా తీసి ఆర్థికంగా కూడా ఆ సినిమాను విజయవంతం అయ్యేలా చేయవచ్చునని మరల ఒకమాటు మనుషులు మారాలి సినిమారుజువు చేసింది.

ప్రజల మానసిక విలువలు పడిపోతుంటే తనకేమీ పట్టీపట్టనట్లుగావ్యవహరించే ధోరణిలో ప్రభుత్వంఉంది. పైగా ఇటీవల సినిమాలో ముద్దులు నగ్నదృశ్యాలు ఉండాలావద్దా? అనేనిరర్థకప్రశ్న ఒకటి లేవదీయటం జరిగింది.

వయసు వచ్చినకొద్దీ యువతలో వారిహావ భావనలలో మార్పువస్తుంది సహజంగా. శృంగార మీసాదులు చోటుచేసికుంటాయి.

ఈసహజ పరిణామాన్ని గురించి వారికి వికృతంగా తెరపైన తెలియ చెప్పవలసిన అవసరంలేదు. శారీరక విజ్ఞానాన్నీ, నిండైన ప్రేమానుభూతినీ (శారీరాకర్షణలకే పరిమితంకాని) కళాత్మకమైన మనోభావనలనూ వారిలో పెంపొందించేందుకు మనంకృషి చేయాలి. ఇందుకే సంస్కృతీ రంగాన్ని



ఉత్తమ చిత్రవారి సాంఘిక చిత్రంలో నాగేశ్వరరావు; జమున

వినియోగించుకోవాలి. దేశానికి ఆయువుపట్టు అయిన యువతరం చవకబారు అభిరుచులకు బలి అయిపోతుంటే దేశం ఏమయ్యేట్టు?

దూరదూరపు తదేహాలతోటి ఉచ్చరించరాని అశ్లీలాలతోటి దారిద్ర్యం ప్రసాదించిన అవలక్షణాలన్నింటితోటి. సోమరులుగా నిస్పృహగా గుంపుమనస్తత్వాన్ని అరాచకాన్ని అలవరచుకొనేజనం సినిమా బోర్డులను పేడసుద్దలతో ముంచెత్తే దురభిమాన, దురాగ్రహ పరులైన జనంపట్ల వివేకవంతులైన పెద్దలబాధ ఏమిటి? సినీనిర్మాతల బాధ్యత ఏమిటి?

వీరి అయోమయావస్థనుండి డబ్బులు చేసుకొని జేబులునింపుకోవటమేనా?

విద్యార్థుల యువకుల అధఃపతనావస్థనుచే చేతుల సృష్టించి వారిని నిందించడమా? ఏదిశగావుంది మన ప్రయాణం? — యలమంచి రాయారు

ఆడవాళ్ళు తలచుకుంటే

ఆడపిల్లలంటే అమిత సిగ్గూ, మరెంతో చిరాకూ ప్రేలవుతాడు ఇంజనీరు శేఖరం. అతని ఆఫీస్ ప్రొప్రయిటర్ గారి అందాల పద్మంలాంటి పద్మ. శేఖర్‌ని వలపు చూపుల్లో వెన్నాడుతోంది. చిలిపిచేష్టల్తో చిరాకుకల్గిస్తోంది.

అప్పుడే ఆఫీసుకొచ్చిన శేఖర్ ను.. చిలిపిగా చూస్తూ.. "ఎప్పుడొచ్చారు?" కొంటెగా ప్రశ్నించింది పద్మ.

"కన్పించడంలేదూ" దూరంగా జరిగి గీరగా అన్నాడు శేఖర్..

"పద్మా, ఎవరే పురుష పుంగవులు? మహా ఘాటుగా సమాధానం ఇస్తున్నారు." దొంగచూస్తూ దీర్ఘంగా అంది పద్మ ఫ్రెండ్.. చేపకన్నుల చిన్నది మీనా

"మా తాలూకేలే.." శేఖర్ భుజాన్ని తనభుజంతో షోగ్గా ఢీయిచ్చి చిలిపిగా చూసింది పద్మ.

శేఖర్ చురుక్కుమన్నాడు. "తాలూకా లేదు, జిల్లాలేదు.. నన్నుతాకితే మహా కోపం వస్తుంది. అంతే!" చిరాగ్గా చూస్తూ చిన్నగా నసిగాడు.

అలా,అలా చిలిపిగా శేఖర్ ని ఏడ్పిస్తున పద్మ.. లోపలికెళ్ళి తిరిగి వస్తుండగా గుమ్మంలో చేతిలోని కాఫీకప్పు కిందపడి తునాతునక లయింది.

"అమ్మో.. మీనా.." ఒక్కకేక వేసిపద్మ కాలుపట్టుకుంటూ నేలన కూలబడింది.

"పద్మా.." ఒక్క పరుగున వచ్చింది.

"అబ్బబ్బ! కాలుతెగి పోయింది. రక్తంకారి పోతోంది.. అమ్మో.. బాబోయ్.." రక్తంవంక చూపుతూ పద్మఏడుపు లంకించుకుంది.

అంతవరకు అదిన్నదానిపై చురచురలాడిన శేఖర్ వుండబట్టలేక దగ్గర కొచ్చాడు. "ఏమయింది?"

కళ్ళారా చూస్తూఅలా అడగటానికి మీకు నోరెలా వస్తుందండీ! మీకుకాఫీ తేబోయాను. చెయ్యిజారి కప్పు కాలు మీద పడింది.. అమ్మో.. బాధ.." మరింత జాలి కలిగేలా శేఖర్ వంక చూస్తూ ఏడుపు పెద్దదేసింది.

"అంతా కంగారు.." తనలోని జాలిని దాచేస్తూ చిరుకోపం చేశాడు.

"అవునవును.." కలకంఠి కన్నీరొలికిస్తూనే అందంగా చూసింది శేఖర్ ని.

"జాగ్రత్తగా తెస్తేఏం పోయింది?"

"ఆఁ.. ఏం పోదు.. వేడిచల్లారిపోతుంది. అందుకే కంగారు.." రక్తం వంక చూపుతూ పద్మ గొల్లుమంది.

శేఖర్ జేబులోని కర్చీఫ్ తీసి కాలు ఎత్తి పట్టుకొని కట్టుకడుతున్నాడు. లోపల్నించి హడావిడిగా వస్తున్న మాధవరావుగారు, "పద్మా, ఏమయిందమ్మా?" ఆతృతగా అడిగాడు.

ఏమీ లేదండి.. మీ అమ్మాయి కాలు..." శేఖర్ చెప్ప బోయాడు.

"ఈయన పట్టుకున్నారు నాన్నా.." అంతఏడుపూ టక్కునఆపి, పక్కున నవ్వింది పద్మ.. పందెంలో గెలిచిన దానిలా.

"ఆఁ!"షాక్ తిన్నవాడిలా క్షణం నిశ్చేష్టుడై.. కాలు వదిలాడు శేఖర్



"పసిడి మనసులు" లో శారద

"ఆఁ ఆ రోజు శపథం చేశానుగా.. ఆడది తల్చుకుంటే మగమహారాజు లనే కాళ్లబట్టించు కుంటుందని, ఇప్పుడదే జరిగింది.." పద్మ పెద్దగా నవ్వింది. విజయ గర్వంతో. మీనా, మాధవరావు గొల్లున నవ్వారు. శేఖర్ చేసేదిలేక బయటికొచ్చి. కోపంకొద్దీ స్తంభాన్ని తన్నాడు. కాలు నొప్పెట్టింది. "అమ్మా.." అంటూ కూలబడ్డాడు.

నవ్వుల- పువ్వులు విరజిమ్మి విరగబడేలా నవ్వించే ఈవినోద భరిత దృశ్యం రవీంద్రా ఆర్టు పిక్చర్స్‌వారి. "ధర్మదాత" చిత్రంలోనిది

నాగేశ్వరరావు, జానకి, కాంచన నాగభూషణం, పద్మనాభం, గీతాంజలి, అల్లురామలింగయ్య, అనిత, మొదలగువారు, నటించిన ఈచిత్రంలో రేలంగి, సూర్యకాంతం అతిథి నటులు

నిర్మాత— తమ్మారెడ్డి కృష్ణమూర్తి
దర్శకులు— అక్కినేని సంజీవి.

విడుదల : లక్ష్మీఫిలింస్

□□□

అనురాధా ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి "అనూరాధ"

అనూరాధా ఆర్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌తో నిర్మాత ఎస్ వి. ప్రభాకర రెడ్డి నిర్మిస్తున్న "అనూరాధ" చిత్రం శరవేగంతో తయారవుతోంది. ఇప్పటికి దాదాపు 11 రీళ్ళ చిత్రం తయారయింది. పసందైన పాటల్లో హొయలు తొలికించే కమనీయ కవి ఆచార్య ఆత్రేయ రచించిన-

"కోడె వయసు కుర్రాడా
అహ అహ అహ అహ
గుండెలు తీసిన మొనగాడా
ఓహో ఓహో ఓహో ఓహో
పిల్ల వచ్చి వళ్లో పడితే
బెదురెందుకు పిలగాడా

ఓహో పిలగాడా.' పాటకు-స్వరాగాల శిల్పి కె. వి. మహదేవన్ మనసుల్ని మురిపించేలా రాగాలు కూర్చారు. లవ్ అండ్ రొమాన్స్ పాటలకు పేరొందిన నేపథ్య గాయని ఎల్ ఆర్ ఈశ్వరి - రాగాలాపనలో హొయలు హోరున వర్షిస్తున్నట్లు పాడగా-జెమినీ స్టూడియోలో భరణి కోటేశ్వరరావు రికార్డింగ్ చేశారు.


వాహినీ స్టూడియోలో ఇటీవల జరిగిన షూటింగ్ షెడ్యూలులో అత్యంత రసవత్తరమైన కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. కళా దర్శకులు ఎస్ కృష్ణారావు నిర్మించిన ఆకర్షణీయమైన గొప్ప సెట్ ఈ చిత్రంలో మరో హైలైట్.

ఈ చిత్రంలో నటసార్వభౌమ ఎస్. వి. రంగారావు నటన మరింత శిఖరాగ్రస్థాయి నందుకొందని అంటున్నారు.

దోర వలపులు, వోర చూపులలో ఒయ్యారాలు విరజిమ్మే నాట్యతారలు విజయలలిత, జ్యోతిలక్ష్మిలపై వచ్చే వారంలో రెండు పాటలు చిత్రీకరించుతారు.

చక్కని సెంటిమెంటూ,మనస్సుకు హత్తుకుపోయే నవరసపూరిత సన్నివేశాలూగల మంచి కుటుంబ గాథను దర్శకులు పి.సి. రెడ్డి, బి ఏ. సెల్యూలాయిడ్‌పై ప్రతిభావంతంగా మలుచుతున్నారు.

ఎస్.వి.రంగారావు, కృష్ణ, కృష్ణంరాజు, ప్రభాకరరెడ్డి, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, రాజబాబు, కె. వి. చలం, ఆనందమోహన్, జి వరలక్ష్మి, విజయనిర్మల, రాజశ్రీ విజయలలిత, జ్యోతిలక్ష్మి, రమాప్రభ మొదలగువారు నటించిన ఈ చిత్రానికి నిర్మాత ఎస్. వి. ప్రభాకరరెడ్డి.



"మా మంచి అక్కయ్య" లో కె. ఆర్. విజయ, కృష్ణ

ఉత్తమ చిత్రవారి చిత్రం 5 రీళ్ళు పూర్తి

పార్కులో బెంచీమీద ఓ అబ్బాయి కూర్చున్నాడు. జీవితమే ఒక ప్రశ్నార్థకంగా తయారయింది అతనికి. అతని ముఖంలో నిరాశా, నిస్పృహలు నిండి ఉన్నాయి. రోజు గడవడమే కష్టంగా వున్న అతనికి జీవితంమీద విరక్తి బయలుదేరింది. ఇంతలో ఒక అందమైన అమ్మాయి వసుగు వసుగున అక్కడికివచ్చి అతనిని చూసి ముఖమంతా సంతోషం నింపుకుంది. ఆమె వేష భాషలు ఆగర్భ శ్రీమంతుల బిడ్డ అని చాటి చెబుతున్నాయి. 'మీరు ఇక్కడ వున్నారా' అంటూ అతి చనువుగా అతనిని ప్రశ్నించింది. ఈ ప్రశ్నకు ఆ అబ్బాయి బిత్తరపోయాడు తాను ఎప్పుడూ ఆ అమ్మాయిని చూసినట్టయినా జ్ఞాపకంలేదు. మరి అంత చనువుగా పలకరిస్తున్నదేమిటి?" తనను ఎవరో అనుకుని పొరపాటు పడటంలేదుకదా." ఆమాటే ఆ అమ్మాయితో అన్నాడు. "మీరెప్పుడూ ఇంతే"నని ఆ అమ్మాయి మురిపెంగా కసురుకుంది. అబ్బాయి మరీ బిత్తరపోయాడు. అమ్మాయి తన

నేదో ఊబిలోకి దించుతోందను కున్నాడు. పరుషంగా మాట్లాడి ఆ అమ్మాయినుంచి తప్పించుకని తన గదికి చేరుకున్నాడు. అక్కడ కూడా ఆ అమ్మాయి ప్రత్యక్షమయింది. ఎవరా అమ్మాయి? ఏమిటామె కథ?

హృదయానికి హత్తుకునే చక్కని సెంటిమెంటుతో, సరికొత్త పోకడలతో యాపొందించబడిన ఇతివృత్తం ఆధారంగా ఉత్తమ చిత్రవారు నిర్మిస్తున్న సాంఘిక చిత్రం షూటింగు రెండు షెడ్యూల్సు పూర్తి అయింది. ఈ చిత్రానికి శ్రీ కె. శ్రీనివాసరావు కథను సమకూర్చగా, ఆచార్య ఆత్రేయ సంభాషణలు, పాటలు వ్రాస్తున్నారు. సంగీతం: శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు; ఛాయాగ్రహణం: శ్రీ కె.ఎస్. రామకృష్ణారావు; కళ: శ్రీ జి వి. సుబ్బారావు; కూర్పు: శ్రీపి. శ్రీహరిరావు; మేకప్: శ్రీ చౌదరి; నిర్వహణ: అక్కినేని వెంకటరత్నం; సహాయ దర్శకులు: శ్రీ కె. వాసు, శ్రీ కె. సుబ్బారావు; స్క్రీన్‌ప్లే దర్శకత్వం: శ్రీ కె. ప్రత్యగాత్మ; నిర్మాత శ్రీ కోగంటి కుటుంబరావు.

చిత్రంలోని ముఖ్య పాత్రలలో నాగేశ్వరరావు, జమున, జగ్గయ్య, పద్మనాభం, రమణారెడ్డి, రామకృష్ణ, చంద్రమోహన్, అంజలీదేవి, సూర్యకాంతం, గీతాంజలి, అనిత, యూన్నిస్నేహప్రభ మున్నగువారున్నారు. ఆంధ్ర అంజటా శ్రీ పిలిమ్స్‌ద్వారా యీ చిత్రం విడుదలవుతుంది.

• • •


మే 28 న విడుదల చేయటానికి సర్వసన్నాహాలతో తయారవుతున్న భ.నీ ఫిలిమ్స్ "మానవుని మమత" చిత్రంలో ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి నాగభూషణం, ధూళిపాళ, హేమలత మొదలగువారు నటిస్తున్నారు. దర్శకత్వం కె. కామేశ్వరరావు, నిర్మాత భమిడిపాటి బాపయ్య పంతులు-పూర్ణా విడుదల.

• • •

"కోటీశ్వరుడు"

ఏప్రిల్ 24 న విడుదలయిన ఈ చిత్రంలో శివాజీగణేశన్ శ్రీపాత్రాభినయనము. శివాజీకి కె. జగ్గయ్య తమ మధుర కంఠం అందజేశారు. ఇతర పాత్రల్లో జయలలిత, పండరీబాయి, నగేష్, నాగయ్య నటించారు. ఎ. సి. త్రిలోక్‌చందర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి నిర్మాతలు ఆర్. బి. వెంకటేశ్వర్లు, బి. సుశీలాదేవి-పూర్ణా రిలీజ్

• • •



"మామంచి అక్కయ్య"లో కె.ఆర్.విజయ, శోభన్‌బాబు

రాజవిజేతా ఫిలింప్ బ్యానర్‌తో నిర్మాత కె. ఎ. ప్రభాకర్, కె. బాబూరావ్ దర్శకత్వంతో ఉగాది పర్వదినాన విజయా స్టూడియో 1వ ఫ్లోర్‌లో వారి రెండవ చిత్రం "తల్లిదండ్రులు"కు ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది.

ఈ చిత్ర పంపిణీదారులైన శ్రీ కె. నారాయణరావు [శ్రీ పిక్చర్స్] స్విచ్ ఆన్‌చేయగా ఆంధ్రప్రదేశ్ పోర్ట్స్ ఫిషరిస్ శాఖామాత్యులు శ్రీయస్. ఆర్. ఎ.యస్. అప్పలనాయుడుగారు క్లాప్ కొట్టారు.

ప్రారంభోత్సవాని కొచ్చిన ప్రముఖులు శ్రీ కె. వి. రెడ్డి, యు. విశ్వేశ్వరరావు, రేలంగి, పి. గంగాధరరావు, కంచర్ల మాధవరావు యీ రెండవ చిత్రం కూడా జయప్రదం కావాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ కొబ్బరికాయలు కొట్టి నిర్మాత, దర్శకుని ఆశీర్వదించారు.

సాంకేతిక నిపుణులు ఘంటసాల, పినిశెట్టి, దాశరథిలతోపాటు చిత్ర పరిశ్రమలోని ప్రముఖ దర్శకులు, నిర్మాతలు, పాత్రికేయులు, శ్రేయోభిలాషులు, మిత్రులు వచ్చి నిర్మాతకు.

చిత్రానికి తమ ఆశీస్సుల నందజేశారు.

41 మొదటి షెడ్యూల్ 'యస్. ఐ. ఆనంద్ యింటి సెట్టుమీద జరిగింది. ఇది నాల్గు రోజులపాటు నిర్విరామంగా జరిగింది. ఇందులో హరనాథ్, శోభన్ బాబు, విజయలలిత, పుష్పకుమారి, నూతన నటుడు "లకనం" నూతన నటి విజయ పాల్గొన్నారు.

ఈ చిత్రంలోని నటవర్గం .

జగ్గయ్య, సావిత్రి, వాణిశ్రీ, హరనాథ్, శోభన్‌బాబు, నాగయ్య, రేలంగి, బాలకృష్ణ విజయలలిత, పుష్పకుమారి, అల్లు రామలింగయ్య, సీతారాం. కె. వి. చలం, మరియు నూతన నటుడు "లకనం" నూతన నటి విజయ.

• • •

సినీ పరిశ్రమ గురించి, నిర్మాత, దర్శకుల, నటీనటుల గురించి పూర్తి వివరాలతో శ్రీ బలరామరెడ్డి సంపాదకత్వాన 1970 సినిమా డైరీ అందమైన ముఖచిత్రంతో వెలువడింది. కాపీలకు బి. బలరామరెడ్డి, 47 నార్త్ ఉస్మాన్ రోడ్డు. మద్రాసు-17

• • •

కేరెక్టర్ ఆర్టిస్ట్ నాగభూషణం "పాపమన్నిప్పు" చిత్రం ఆధారంగా "రవి ఆర్ట్ పిక్చర్స్" పేరిట నిర్మించే చిత్రంలో ఎన్. టి. రామారావు, కాంతారావు, నాగభూషణం, శారద లక్ష్మి ప్రముఖ తారలు. దర్శకత్వం భీమ్‌సింగ్.

• • •

నవశక్తి పిక్చర్స్ నిర్మాత పి. గంగాధరరావు సి. ఎస్. రావ్ దర్శకత్వంలో నిర్మించే కొత్త చిత్రంలో ఎన్. టి. రామారావు, జగ్గయ్య, నాగయ్య, రేలంగి, పద్మనాభం, వాణిశ్రీ, శారద ప్రముఖ పాత్రలను ధరిస్తున్నారు. • • •

కౌముదీ ఆర్ట్ పిక్చర్స్ నిర్మాత ఎం.ఎస్. రెడ్డి కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో భారీ ఎత్తున నిర్మిస్తున్న "శ్రీకృష్ణ విజయం" షూటింగ్ శరవేగంతో జరుగుతోంది. ఈ చిత్రంలో పరిశ్రమలోని ప్రముఖ నటీనటులందరూ నటిస్తున్నారు.

• • •

జగపతి నిర్మాత శ్రీ రాజేంద్రప్రసాద్ తొలిసారిగా దర్శకత్వం వహించే తమ "దసరాబుల్లోడు" చిత్రానికి ఆముదాపురంలోని ఓగ్రామంలో షూటింగ్ ప్రారంభించబడింది. ప్రముఖ పాత్రలను ఎ. ఎన్. ఆర్. ఎస్. వి. రంగారావు, గుమ్మడి, నాగభూషణం, అంజలి, వాణిశ్రీ, చంద్రకళ ధరిస్తున్నారు.

పాటలు, క్లయిమాక్సు దృశ్యాలు రంగుల్లో చిత్రీకరిస్తున్నారు.

• • •

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు తమ శ్రీమతి పేరిట చిత్ర పంపిణీ సంస్థను నెలకొల్పారు. దుక్కిపాటి మధుసూదనరావు అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ పేరిట నిర్మించే తొలి చిత్రం, జగపతి వారి 7 వ చిత్రం, జెమ్ మూవీస్‌వారి తొలి చిత్రం ఈ సంస్థద్వారా విడుదలవుతాయి. • • •



“భలేపాప” లో పద్మనాభం

రతీ మన్మథ

పౌరాణిక నాటకము

కవి సత్కారము

23-2-70 సాయంత్రం 7-30 లకు మద్రాసు వాణీమహల్‌లో విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి బి.ఎ గార్కి సత్కారం జరిగింది. నాటక సంస్థ యజమానులు శ్రీ వెంకటసాయి రాజేశ్వరీ నాట్యమండలివారు, శ్రీ లింగమూర్తిద్వారా శ్రీ ఇంటూరి, శ్రీ రాజనాల, శ్రీ నాగయ్య, శ్రీ జగ్గయ్య మున్నగు సుప్రసిద్ధ కళాకారుల సమక్షమున 326 రూపాయలు నూతన వస్త్రములతో శ్రీ కవిగారిని, వారి సతీమణిని సత్కరించారు. నాటకము సుప్రసిద్ధ పౌరాణిక గాథ. ఇతివృత్తం భాగవతాంతర్గతం. నాటకంలో సంభాషణలు ఉదాత్తమైన రచనా సంస్కారంతో కూడి, పద్యాలు రసవత్తరంగా హృదయంగమంగా, మనోరంజకంగా రచించబడి, ధారాశుద్ధితో కూడి, శ్రావ్యమైన సంగీత మిళితంగా ఉన్నాయి. నాటకం. కథకు, పద్యాలకు, పాటలకు, సంభాషణలకు శ్రీ సత్యరంగయ్యశాస్త్రిగారే కర్తృత్వం వహించారు.

శ్రీ శాస్త్రిగారు దాదాపు 20 నాటకాలు పౌరాణిక, సాంఘిక, చారిత్రాత్మకాలు రచించారు. పలు చోట్ల ఆంధ్ర, తమిళనాట ప్రదర్శించారు. చిత్ర రంగంలో కూడ వారికి సముచిత ప్రసిద్ధిగలదు. గ్రామఫోను రికార్డులకు పద్యాలు రచించారు.

• • •

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ 9వ వార్షిక మహాసభ జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరుగుతుంది. విశాఖపట్నంలో యిటువంటి సభలు జరుగుట యిదే మొదటిసారి. విశాఖ ఫిలింఫాన్స్ అసోసియేషన్ వారు ఈ సభలు భారీ యెత్తున జరిపించటానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంలో 1969వ సంవత్సరంలో ఉత్తమంగా ఎన్నుకోబడిన చిత్రానికి, కళాకారులకు బహు

మతి ప్రదానం చేయబడుతుంది. ఈ సభలకు హిందీ చిత్ర రంగంనుంచి కూడా కొందరు ప్రముఖులు రావచ్చునని అనుకొంటున్నారు. ఈ సందర్భంలో అత్యుత్తమ స్థాయిలో ముద్రింపబడబోయే "సోవనీరు"కు, శ్రీ గణపతిరాజు అచ్యుతరామరాజు. శ్రీతుర్లపాటి కుటుంబరావుగార్లు గౌరవ సంపాదకులుగాను శ్రీ డి. వెంకట రెడ్డి సంపాదకుడుగాను ఉంటారు. బహుమతి ప్రధానం అనంతరం, విశాఖ హెచ్ స్కూలువారి సహాయార్థం ప్రముఖ దక్షిణ భారత సినీ నటి నృత్యకళా ప్రదర్శన మొకటి ఏర్పాటు చేయబడుతుంది.

●●●

ఎవరు మారాలి ?

తెలుగు చిత్రాలు ఒకప్పుడు పండితులకు పామరులకు విజ్ఞానాన్ని, వినోదాలను కలిగించేవి వుండేవి. అటు సాంఘిక సంస్కరణలకు, ఇటు దేశ స్వాతంత్ర్య సముపార్జనకు ఎంతో తోడ్పడేవి. ఆనాటి చిత్రాలలో నటించిన నటులుకీర్తి ప్రతిష్ఠలతోపాటు ధనాన్ని కూడా ఆర్జించుకున్నారు। ఆచిత్రాలు తీసిన నిర్మాతలు డబ్బుసంపాదించుకున్నారు. డైరెక్టర్లు గొప్పవారయ్యారు కొన్ని చిత్రాలు సాంఘిక సంస్కరణల ద్వారాసాంఘికమార్పులకై విప్లవం సృష్టించాయి। యీవిషయాలు ప్రేక్షకులకు తెలియనివి కాదుగదా।. ఆనాటి ప్రేక్షకులకు సాధ్యమైనంత వరకు ప్రతిచిత్రం మనోరంజకంగా ఉండేవి. ఎవరికీ ఎట్టి ఎబెట్టును కలిగించేవికావు. అంతేకాక. ఆనాటి శృంగారం మోతాదును మించేదికాదు. హాస్యం పరిమితంగా వుండేది. పాటలు, మాటలు, సున్నితంగా వుండేవి. ఈనాడువస్తున్న చిత్రాలలో బహు కొద్దిమాత్రమే ఉత్తమచిత్రాలు వస్తున్నాయి. తతిమ్మావి పట్టుమని పదివారాలు పట్టణాలలో ప్రదర్శనకు యోగ్యంగా వుండటం లేదన్న విషయం అందరికీ తెలిసినదే. యీనాటి చిత్రాలలో అసహజానికే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడుతూవుంది. శృంగారం మితిమీరింది. హాస్యం అపహాస్యం పాలయింది. పాటలు చవకబారుగాను, మాటలు మోటుగాను వున్నాయి. కొన్ని పాత్రలకు వస్త్రధారణ వెగటు వున్నట్లు కనబడుతూ వుంది. యీ మన చిత్రాలలో సకల దుష్ట లతో ఒకవిలన్, వాడినాశ్రయిం రాక్షసులను మించిన అనుచ వాంప్. వీరిలా ఉండగా లక్షణాలుగల కథానాయ

జో ౬ ●

తెలియని గూఢచారులు, మనం చూడని సైట్ క్లబ్ లు, కోకొల్లలుగా కనబడుతూవున్నాయి. సమాజంలోని యువతీ యువకులను యివితప్పు దారినిపట్టించే అవకాశం వుందన్న సంగతి అందరికీ తెలుసును. ఈనాటికొన్ని చిత్రాలు, ప్రేక్షకులకు మంచికంటే ఎక్కువచెడు బోధిస్తున్నాయని, దర్శకులు, నటీనటులు, ఫిలింఫాన్ అసోసియేషను వారు, ప్రేక్షకులు అంటూనే వున్నారు. మనం హాలీవుడ్ వారిని అనుకరిస్తున్నామా? లేక హిందీ చిత్రరంగం వారినిఅనుకరిస్తున్నామా? అని సభలలో సమావేశాలలో నటీనటులు ఉపన్యాసాలు యిస్తున్నారు కదా! ఈనాటి చిత్రాల తీరు యిక ముందు కూడా ఇలా వుండడమేనా. లేక, సమాజానికి, దేశానికి ఉపయుక్తమైన విధంగా మారేఅవకాశంకలుగుతుందాఅని కొంతమంది ప్రేక్షకులు ప్రశ్నించు కుంటున్నారు, ఇదిఇలాఉండగా, ఇటీవల గుద్దులాటకు దారితీసిన ముద్దులు అపసవ్యనగ్న దృశ్యప్రదర్శనలు కూడా రాబోయే చిత్రాలలో వచ్చిననాడు ప్రేక్షకుల మానసిక పతనానికిఅవి దారితీయవా అని అందరూ అంటున్నారు. యీ పరిస్థితికి కారకులు ఎవరు? నటీనటులా? దర్శకులా? నిర్మాతలా? డిస్ట్రిబ్యూటర్లా? లేకపైపాలు ఖర్చుచేసే ప్రేక్షకులా? డిస్ట్రిబ్యూటర్లు నిర్మాతలను. నిర్మాతలు దర్శకులను. దర్శకులు నటీనటులను, నటీనటులు ప్రేక్షకులను బాధ్యులుగా నిర్ణయిస్తున్నారని అంటున్నారు. కొన్నిసినిమాల వలన సమాజంలో కలుగుతూ వున్న విపరీత విద్రూపపరిస్థితులుమారే అవకాశం లేనేలేదా అని ఒకరినొకరు ప్రశ్నించు కుంటున్నారు. ఈనాడుమన ఉత్తమ చిత్రాలు రావలసినఅవసరం ఎంతోవుంది, ముఖ్యంగా దేశానికి ప్రజలకు అవసరమైన కుటుంబ నియంత్రణ, పొదుపు, మతసామరస్యం, వర్గనిర్మూలన, నవ సమాజ నిర్మాణం, వరకట్న నిషేధం, మద్య నిషేధం, వర్ణాంతర వివాహాలు, అంటరానితనం నిర్మూలన, దేశరక్షణ, ఐకమత్యం.యిం ఎన్నో, ఎన్నోవిప్లవాత్మక విషయాలు వున్నాయి.— అలాంటి ప్రబోధాత్మక చిత్రాలఅవసరం యెంతైనావుంది. వాటికొరకు యీనాటిఅన్ని తరగతుల ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. యీనాటిచిత్రాల స్థాయి పతనానికి కారకులు మీరంటే మీరని, వాదులాడు కోకుండా, మంచికి పునాదివేసే రోజు వస్తుందా? అందుకుగాను మారవలసినది డిస్ట్రిబ్యూటర్లా? దర్శకులా? నిర్మాతలా? నటీనటులా లేకప్రేక్షకులా? ఎవరు మారాలి?

—సలాది కనకారావు

Regd No - H 368

రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్

ధర్మదాత

నిర్మాత: తమ్మారెడ్డి కృ
దర్శకత్వం: ఎ. సంజీవి
సంగీతం: టి.వి. చలపతిరావు
కెమెరా: యస్. వెంకటరత్న

ఆంధ్రప్రదేశ్: లక్ష్మీ ఫిలింస్ మైసూరు: వాణీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ ఒరిస్సా: విఘ్నేశ్వర పిక్చర్స్

